దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747

# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
Circulated Telangana & Andhra Pradesh States

Y. Sreedevi
Proprietor
9397371951
Cell: 9515348320
GST : 36AHXPY3131E1ZX
NANDINI MEMENTOS
Corporate Gifting & Printing Services
Specialists in Medals*Gift Items*Shalls
E.mail- nandinimementos2@gmail.com
Chikkadpally, Hyderabad 500 020.

సంపుటి : 23 | సంచిక : 213 | ది. 27-10-2024 | విజయవాడ | ఆదివారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

## రాజకీయ విశ్వవిద్యాలయం తెలుగు దేశం పార్టీ: ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు



**మంగళగిరి,అక్టోబరు 26 (వార్తాప్రభ) :** అనేక మంది నాయకులను తయారు చేసిన పార్టీ తెదేపా అని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన మంగళగిరిలో ప్రారంభించారు. అనంతరం మాట్లాడారు. "రాజకీయ విశ్వవిద్యాలయం తెలుగు దేశం పార్టీ. నేటి తరం చాలా మంది తెలుగు రాజకీయ నాయకుల మూలాలు తెదేపాలోనే ఉన్నాయి. రాజకీయ కార్యకర్తల కోసం శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. కార్యకర్తలను నాయకులుగా తయారు చేసేందుకు అనునిత్యం పనిచేస్తున్నాం. వారి సంక్షేమం కోసం ముందుకెళ్లాం. రాజకీయ కక్షలకు బలైన సంఘటనలు చాలా చూశాం. అనేక కారణాలతో కార్యకర్తలు చనిపోయారు. వారి కుటుంబాలను ఆదుకుంటున్నాం"

**తెలుగుజాతికి గుర్తింపు తెదేపాతోనే..**"తెదేపా పనైపోయిందన్న వాళ్ల పనైపోయింది. పార్టీయే శాశ్వతం. తెదేపాకు ముందు.. ఆ తర్వాత అన్నట్లు తెలుగుజాతికి గుర్తింపు వచ్చింది. కార్యకర్తల మనోభావాలు గౌరవించే పార్టీ తెదేపా. సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు ప్రమాద బీమా పెట్టిన పార్టీ ఇది. జాతీయ స్థాయిలో తెదేపా పోషించిన కీలకపాత్రలు మరే పార్టీకి సాధ్యం కాలేదు"

**రాజకీయ పరిపాలనే చేస్తా..**"నేను 1995 సీఎంనే కానీ.. 2014 సీఎంను కాదు. ఈ సారి కచ్చితంగా రాజకీయ పరిపాలనే చేస్తా. రాజకీయ ముసుగులో తప్పు చేసిన వారిని ఉపేక్షించేది లేదు. క్యాడర్ నుంచి వస్తున్న విమర్శలను అర్థం చేసుకోగలను. జగన్ చేసిన విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నాం" అని చంద్రబాబు అన్నారు.

**నేను 1995 సీఎంనే.. 2014లా కాదు: ముఖ్యమంత్రి చంద్రబాబు..** తాను 1995 సీఎంనే కానీ 2014 సీఎంను కాదని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈసారి కచ్చితంగా రాజకీయ పరిపాలనే చేస్తానన్నారు. రాజకీయ ముసుగులో తప్పుచేసిన వారిని ఉపేక్షించేది లేదని చెప్పారు. కేడర్ నుంచి వస్తున్న విమర్శలను అర్థం చేసుకోగలనన్నారు. జగన్ విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నట్లు చెప్పారు. రూ.10 లక్షల కోట్లకు పైగా అప్పు భారం మోస్తున్నామనేది గ్రహించాలన్నారు. ఈ విష వలయం నుంచి బయటపడేందుకు కొంత సమయం అవసరమని చెప్పారు.

## 'సరస్వతి పవర్' భూములపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కీలక ఆదేశాలు



**అమరావతి,అక్టోబరు 26 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. పల్నాడు జిల్లా దాచేపల్లి, మాచవరం మండలాల్లో సరస్వతి పవర్ సంస్థకు చెందిన భూముల్లో అటవీ భూములు, వాటి విస్తీర్ణం ఎంత ఉందో నివేదిక ఇవ్వాలని అటవీశాఖ అధికారులు, పల్నాడు జిల్లా యంత్రాంగాన్ని అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశించారు.సరస్వతి పవర్ సంస్థకు 1515.93 ఎకరాల్లో ప్రకృతి సంపద, వాగులు, వంకలు, కొండ భూములు ఉన్నాయనే వార్తలు వెలుగు చూసిన నేపథ్యంలో డిప్యూటీ సీఎం పవన్ అధికార యంత్రాంగంతో చర్చించారు. ఆ సంస్థకు చెందిన భూముల్లో ప్రభుత్వ భూములు, జల వనరులు ఏ మేరకు ఉన్నాయో తెలియజేయడంతోపాటు, అటవీ భూములు ఏ మేరకు ఉన్నాయో సమగ్రంగా పరిశీలించాలని అధికారులకు పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. వాగులు, వంకలు, కొండలు ఉన్నందున ఆ సంస్థకు పర్యావరణ అనుమతులు ఏ విధంగా పొందారో తెలియజేయాలని డిప్యూటీ సీఎం వపన్ కళ్యాణ్ పీసీబీని ఆదేశించారు. ఈ అంశంపై అటవీ, రెవెన్యూ, పీసీబీ ఉన్నతాధికారులతో త్వరలో ఉప ముఖ్యమంత్రి సమీక్షించనున్నట్లు సమాచారం. కాగా, సరస్వతి పవర్ సంస్థకు చెందిన భూములు, ఆస్తుల విషయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఆయన సోదరి, ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మధ్య వివాదం కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. 'సరస్వతి పవర్ అండ్ ఇండస్ట్రీస్'కి చెందిన ఆస్తులన్నీ తనకే చెందుతాయంటూ వైఎస్సార్సీపీ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి కోర్టుకెళ్లిన విషయం తెలిసిందే. అప్పట్లో సరస్వతి పవర్ పేరుతో రైతుల నుంచి జగన్ ఎకరా రూ. 3 లక్షల చొప్పున భూములు కొనుగోలు చేశారు. మొత్తం 1,515.93 ఎకరాల వరకు ఉన్న మొత్తం భూమిలో వాగులు, వంకలు, కొండ పోరంబోకు వంటి ప్రభుత్వ భూములు కూడా కొద్ది మొత్తంలో ఉన్నాయి.

## జమిలి వేళ చంద్రబాబు కీలక నిర్ణయం..!!



**అమరావతి,అక్టోబరు 26 (వార్తాప్రభ) :** ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ నేతలకు కీలక దిశా నిర్దేశం చేసారు. పొత్తుల కొనసాగింపు పైన ఆసక్తి కరంగా స్పందించారు. కేంద్రంలో జమిలి ఎన్నికల దిశగా అడుగులు వేస్తున్న వేళ సీఎం చంద్రబాబు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. త్వరలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ భారీ మెజార్టీ రావాలని సూచిస్తూనే.. వచ్చే ఎన్నికల్లో మూడు పార్టీల పొత్తు కొనసాగాలని సూచించారు. ఇందు కోసం మూడు పార్టీల సమన్వయం కోసం చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు.

**కూటమిగానే ముందుకు..** ఏపీలో మూడు పార్టీల కూటమి గెలుపు శాశ్వతం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ నేతలకు నిర్దేశించారు. 2029 ఎన్నికల్లోనూ ఏపీలో ఎన్డీఏ గెలుపు కోసం ఇప్పటికే పని చేయాలని సూచించారు. త్వరలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల పైన కేడర్ ను అప్రమత్తం చేసారు.ప్రతి పట్టభద్రుడూ ఓటు నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రాభివృద్ధి కోసం కష్టపడి పని చేస్తున్న అంశాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఇప్పటికే రెండు నియోజకవర్గాల్లో అభ్యర్థులను ఖరారు చేయటంతో వారి గెలుపు కోసం మూడు పార్టీలు కలిసి కట్టుగా పని చేయాలని చంద్రబాబు నిర్దేశించారు.

**కీలక ప్రతిపాదన..** ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్న ఉమ్మడి తూర్పు గోదావరి-పశ్చిమ గోదావరి, కృష్ణా-గుంటూరు జిల్లాల నేతలతో చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్డీయే అభ్యర్థుల గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. జనసేన, బీజేపీలతో సమన్వయంతో ముందుకెళ్లాలని సూచించారు. తూర్పుగోదావరి - పశ్చిమ గోదావరి పట్టభద్రుల ఎన్నికల అభ్యర్థిగా పేరాబత్తుల రాజశేఖర్, గుంటూరు - కృష్ణా జిల్లాల అభ్యర్థిగా ఆలపాటి రాజేంద్రప్రసాద ను ఎన్డీయే తరఫున ఇప్పటికే ప్రకటించిన విషయాన్ని గుర్తు చేసారు. ప్రతి నియోజకవర్గంలో మూడు పార్టీల నేతలతో కో ఆర్డినేషన్ మీటింగ్?లు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. మూడు పార్టీలు కలిసి పని చేయడం వల్ల మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో 93 శాతం సీట్లు సాధించామని స్పష్టం చేశారు.

**కలిసి కట్టుగా ఇదే సమయంలో..** మూడు పార్టీల మధ్య సమన్వయం కోసం మండల స్థాయి లో సమన్వయ కమిటీలు ఏర్పాటు చేయాలని చంద్రబాబు నిర్ణయించారు. ఏపీ బ్రాండ్?పునరుద్ధరించేందుకు సర్వశక్తులూ ఒడ్డుతున్నామని చెప్పారు. దేశం, రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వాలు చేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. మంత్రులు, ఎమ్మెల్యేలంతా ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పని చేయాలని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లోనూ మూడు పార్టీల పొత్తు కొనసాగాలని .. తిరిగి విజయం దక్కేలా పార్టీ శ్రేణులు మిత్రపక్షాలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని చంద్రబాబు పార్టీ నేతలకు నిర్దేశించారు.

## కన్నీళ్లు పెట్టుకున్న షర్మిల..

**విజయవాడ,అక్టోబరు 26 (వార్తాప్రభ) :** ఆస్తులు తనవైతే తాను కూడా జైలుకు వెళ్లాలని వైవీ సుబ్బారెడ్డి అన్నారని, మరి ఆస్తులు భారతివైతే ఆమె కూడా జైలుకు వెళ్లాలిగా అని పీసీసీ చీఫ్ షర్మిల ప్రశ్నించారు. జగన్ మోచేతి నీళ్లు తాగే వ్యక్తి వైవీ అని ఆమె ఘాటు వ్యాఖ్యలు చేశారు. 'సుబ్బారెడ్డి చెప్పిన విషయాలన్నీ అబద్ధం. నేను చెబుతున్నది పచ్చి నిజం. నేను చెబుతున్నది నిజమని నా బిడ్డలపై ప్రమాణం చేస్తా.. ఆయన కూడా చేస్తారా?' అని ఆమె ఛాలెంజ్ విసిరారు.

**కన్నీళ్లు పెట్టుకున్న షర్మిల..** తన బాబాయి వైవీ సుబ్బారెడ్డి ఇష్టమొచ్చినట్లు మాట్లాడటం తనను బాధించిందని పీసీసీ చీఫ్ షర్మిల కన్నీళ్లు పెట్టుకున్నారు. ఆయన ఆలోచించి మాట్లాడాల్సిందన్నారు. 'కన్న తల్లి, చెల్లిని కోర్టుకు లాగిన వ్యక్తి ఎవరైనా ఉంటారా? జగన్ కోసం నేను, అమ్మ చాలా కష్టపడ్డాం. 3,200 కి.మీ మేర పాదయాత్ర చేశా. ఆస్తులపై అందరికీ సమాన వాటా ఉండాలని వైఎస్ నిర్ణయించారు. అందుకే వాటాలపై జగన్ను నిలదీస్తున్నా' అని ఆమె పేర్కొన్నారు.

## ఎఐ అవకాశాల వినియోగంతో శరవేగంగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి

- ప్రతి వందరోజులకు లక్ష్యాలను నిర్దేశించుకొని పనిచేస్తున్నాం
- పి-4 విధానాల అమలుతో పేదరిక నిర్మూలనకు కృషి!
- శాన్ ఫ్రాన్సిస్కో పారిశ్రామికవేత్తల సమావేశంలో మంత్రి లోకేష్



**శాన్ ఫ్రాన్సిస్కో,అక్టోబరు 26 (వార్తాప్రభ) :** వై2కె బూమ్ నేపథ్యంలో హైదరాబాద్, బెంగుళూరు నగరాల్లో ఐటి శరవేగంగా అభివృద్ధి చెందిందని, ప్రస్తుతం ట్రెండింగ్ లో ఉన్న ఎఐ అవకాశాలను అందిపుచ్చుకోవడం ద్వారా ఆంధ్రప్రదేశ్ శరవేగంగా అభివృద్ధి సాధించబోతోందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. శాన్ ఫ్రాన్సిస్కోలో పారిశ్రామికవేత్తలతో సమావేశమైన మంత్రి నారా లోకేష్... ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులకు గల అనుకూలతలు, ప్రభుత్వం అమలు చేస్తున్న ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలను వివరించారు. భారత్ లో రాబోయే పాతికేళ్లలో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకోబోతున్నాయి, పరిపాలనలో ఎఐ వినియోగం ద్వారా ప్రజలకు వేగవంతమైన, మెరుగైన సేవలను అందించేందుకు తాము కృషిచేస్తున్నట్లు తెలిపారు. 4వసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబుగారి నేతృత్వంలో తమలాంటి యువనాయకత్వం చురుగ్గా పనిచేస్తోందని, మంత్రివర్గంలో 17మంది కొత్తవారే ఉన్నారని తెలిపారు. విభజిత ఆంధ్రప్రదేశ్ లో మ్యాన్యుఫ్యాక్చరింగ్, రెన్యువబుల్ ఎనర్జీ, బయో ఎనర్జీ, ఆక్వా, పెట్రో కెమికల్ రంగాల్లో పెట్టుబడులకు విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని చెప్పారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి ద్వారా పేదరిక నిర్మూలనకు విజనరీ సిఎం చంద్రబాబునాయుడు సరికొత్త పి-4 విధానానికి శ్రీకారం చుట్టారని అన్నారు. ఎపి సమగ్రాభివృద్ధికి ప్రతి వందరోజులకు లక్ష్యాలను నిర్దేశించుకొని ముందుకు సాగుతున్నామని చెప్పారు.

**పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా విద్యావ్యవస్థలో మార్పులు..** పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా నైపుణ్యతతో కూడిన మానవవనరులను అందించడానికి, తద్వారా యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు విద్యారంగంలో కూడా సంస్కరణలకు శ్రీకారం చుట్టామని చెప్పారు. నవీన ఆవిష్కరణల కోసం విశ్వవిద్యాలయాల్లో పరిశోధనలకు ప్రాధాన్యతనిస్తూ రీసెర్చి సెంట్రిక్ గా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. విద్యాశాఖ మంత్రిగా అవుట్ కమ్ బేస్డ్ ఎడ్యుకేషన్ కు చర్యలు తీసుకుంటున్నామని, ఇందులో భాగంగా కెజి టు పిజి పాఠ్యాంశాల్లో మార్పులు చేయనున్నట్లు మంత్రి లోకేష్ పేర్కొన్నారు. ప్రముఖ పారిశ్రామివేత్త ప్రవీణ్ అక్కిరాజు నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో ఎన్ విడియా వైస్ ప్రెసిడెంట్ రామ అక్కిరాజు, విప్రో ప్రెసిడెంట్ నాగేంద్ర బండారు, న్యూటానిక్స్ ప్రెసిడెంట్ రాజీవ్ రామస్వామి, దేవ్ రేవ్ సిఇఓ ధీరజ్ పాండే, గ్లీన్ సంస్థ సిఇఓ అరవింద్ జైన్, నెక్సస్ వెంచర్స్ ఎండి జిష్ణు భట్టాచార్య, సిస్కో సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రవిచంద్ర, సేల్స్ ఫోర్స్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ రమేష్ రాగినేని, స్పాన్ ఐఓ సిఇఓ ఆర్చ్ రావు, మిహిరా ఎఐ సిఇఓ రాజా కోడూరి, ఇవాంటి చీఫ్ ప్రొడక్షన్ ఆఫీసర్ శ్రీనివాస్ ముక్కామల, హిటాచీ వంటారా సిఓఓ ఆశిష్ భరత్, గూగుల్ క్లౌడ్ జనరల్ మేనేజర్ సుని పొట్టి, వెస్టన్ డిజిటల్ సిఐఓ శేష తిరుమల, ఈక్వెనిక్స్ గ్లోబల్ ఎండి కెజె జోషి, త్రీడి గ్లాస్ సొల్యూషన్ సిఇఓ బాబు మండవ, పారిశ్రామికవేత్తలు వంశీ బొప్పన, రాజీవ్ ప్రతాప్, సతీష్ మంత్రి ప్రగడ, సతీష్ తాళ్లూరి తదితరులు పాల్గొన్నారు.

## సామాన్య ప్రజలకు అందుబాటులో ఇసుక

- జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో వెల్లడించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక,సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు కందుల దుర్గేష్




**రాజమహేంద్రవరం,అక్టోబరు 26 (వార్తాప్రభ) :** ప్రజల సమస్యలకు పరిష్కారం చూపే విధంగా సమగ్రమైన కార్యాచరణతో ముందుకు వెళ్తామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు కందుల దుర్గేష్ గారు స్పష్టం చేశారు. శనివారం మధ్యాహ్నం రాజమహేంద్రవరం కలెక్టరేట్లో అధికారులు, తూర్పుగోదావరి జిల్లా ఎమ్మెల్యేలతో జరిగిన సమీక్ష స్థాయి సమావేశంలో జిల్లా ఇన్చార్జి మంత్రి, జల వనరుల శాఖ మాత్యులు నిమ్మల రామానాయుడుతో కలిసి మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు. సమావేశంలో ప్రధానంగా ఇసుక పై చర్చ జరిగిందని తెలిపిన మంత్రి దుర్గేష్ సామాన్య ప్రజలకు ఇసుకను అందుబాటులో ఉంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఏకాభిప్రాయానికి వచ్చినట్లు స్పష్టం చేశారు. అదేవిధంగా జిల్లా రైతాంగం సమస్యలతో పాటు నీటిపారుదల, పౌరసరఫరాల సమస్యలపై క్షుణ్ణంగా పరిశీలించి చర్చించామని మంత్రి పేర్కొన్నారు. అంతేగాక తూర్పు గోదావరి జిల్లాలోని వివిధ నియోజకవర్గాల్లో ఉన్న ప్రతి సమస్యకు పరిష్కారం చూపించే విధంగా జిల్లా ఇన్చార్జి మంత్రి నిమ్మల రామానాయుడు దిశా నిర్దేశం చేసినట్టు మంత్రి కందుల దుర్గేష్ గారు స్పష్టం చేశారు. సమీక్ష సమావేశంలో తీసుకున్న నిర్ణయాల ద్వారా క్షేత్రస్థాయిలో ఏ విధమైన ఇబ్బందులు తలెత్తకుండా వాటిని అధిగమించేలా కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించామన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందల దుర్గేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశించినట్టుగా ఇసుక ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంచేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. ఇసుకను అందుబాటులోకి తీసుకొచ్చి భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి కల్పించే విధంగా, ఇల్లు కట్టుకోవాలంటే సామాన్యుడికి ఇబ్బంది లేకుండా ఉండేలా నిర్ణయం తీసుకున్నామన్నారు.. రాబోయే రోజుల్లో అధికారులు,రాజకీయ నాయకులు సమన్వయంతో పనిచేసి ప్రజల సమస్యలకు పరిష్కార మార్గం చూపాలని మంత్రి అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా చారిత్రాత్మక నగరం అని పేర్కొంటూ జిల్లా ప్రత్యేకతలను మంత్రి కందుల దుర్గేష్ వివరించారు. జిల్లాలో టిడిపి,బిజెపి, జనసేన పార్టీల ఎమ్మెల్యేలు ఉన్నారని తెలిపారు.. కూటమికి అసలైన నిర్వచనం తమ జిల్లాలోని ఎమ్మెల్యేలని మంత్రి పేర్కొన్నారు.. అభివృద్ధి కూటమి స్ఫూర్తి అని పేదల కంట కన్నీరు రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత తమపై ఉందని సమీక్ష సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను త్వరగా అమలులోకి తీసుకొస్తామని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా శాసనసభ్యులు బుచ్చయ్య చౌదరి,ముప్పిడి వెంకటేశ్వరరావు ,బత్తుల బలరామకృష్ణ ,మద్దిపాటి వెంకట రాజు, రామకృష్ణారెడ్డి , ఆదిరెడ్డి శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ ప్రశాంతి, ఎస్పీ కిషోర్, ఇతర ఉన్నతాధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు....

## సీఎం చంద్రబాబు తో ఎంపి కేశినేని శివనాథ్ భేటీ

- పలు సమస్యలపై వినత పత్రాలు అందజేత
- సీఎం దృష్టికి ఓల్డ్ రాజరాజేశ్వరిపేట నివాసితుల సమస్య
- లాజిస్టిక్ పార్క్ కి అవసరమైన స్థలం అంశం ప్రస్తావన



**విజయవాడ పశ్చిమ,అక్టోబరు 26 (వార్తాప్రభ) :** టిడిపి కేంద్రం కార్యాల యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబా బు నాయుడును ఎంపి కేశినేని శివనాథ్ శనివారం కలిశారు. విజయవాడలోని పలు సమస్యలపై వినతి పత్రాలు అంద జేసి ఆ సమస్యలను వివరించారు. పశ్చి మ నియోజకవర్గంలోని ఓల్డ్ రాజరా జేశ్వరి పేట ప్రాంతంలో రైల్వే శాఖకు చెందిన స్థలంలో నివాసం వుంటున్న నివాసితులు పదిహేను రోజుల్లోగా ఖాళీ చేయాలని రైల్వే అధికారులు చాటింపు వేయించారని...తమ ఇళ్లు కూల్చి వేసి ఖాళీ చేయిస్తారని బాధితులు ఆందోళన పడుతున్నారని తెలిపారు. తక్షణం కూల్చివేత చర్యలు నిలిపివేసే విధంగా చర్యలు తీసుకోవటం తోపాటు...ఆ తర్వాత ఈ సమస్యకు శాశ్వత పరిష్కార దిశగా కూడా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్‌ఏఐ) కొండపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో లాజిస్టిక్ పార్క్ అభివృద్ధి కోసం ఆసక్తి చూపిన ఆ స్థలాన్ని ఎన్‌హెచ్‌ఏఐకి అందజేయడానికి ఏపీసీఆర్‌డీఏకు అవసరమైన భూమిని అప్పగించవలసిందిగా ఏపీజెన్‌కోను ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు. ఈ రెండు అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించారు.

## పట్టభద్రులైన ప్రతి ఉద్యోగి ఓటు హక్కు నమోదు చేసుకోండి

- ఉద్యోగుల పెండింగ్ బకాయిలు త్వరలో చెల్లించేందుకు కృషి.
- పీఆర్సీ కమీషన్ ను నియమించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తాం
- ఎన్జీవో నేత ఎ. విద్యాసాగర్



**విజయవాడ,అక్టోబరు 26 (వార్తాప్రభ) :** శాసనమండలిలో పట్టభద్రుల ప్రతినిధిగా మంచి నాయకుడిని ఎన్నుకునేందుకు పట్టభద్రులైన ప్రతి ఉద్యోగి ఓటు హక్కు నమోదు చేసుకోనేల కృషి చేయాలని, జిల్లాలోని ప్రతి తాలూకా కేంద్రాలను ఎన్జీవో హెూం లలో గ్రాడ్యుయేట్ ఓటర్ నమోదు చేసుకొనుటకు సహాయక కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్లు వారి కుటుంబ సభ్యులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, బ్రాకెట్ ఓటర్గా నమోదు ఎటువంటి ఇబ్బందులు వచ్చిన సహాయక కేంద్రాల ద్వారా పరిష్కారం చేసుకోవాలని ప్రతి ఒక్కరూ బాధ్యతగా నమోదు కావాలని కోరారు. ఉద్యోగుల పెండింగ్ బకాయిలను సాధ్యమైనంత త్వరలో చెల్లించాలని పీఆర్సీ కమీషన్ ని నియమించాలని ఎన్జీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎ. విద్యాసాగర్ తెలిపారు. ఏపీ ఎన్జీవో అసోసియేషన్ పశ్చిమ కృష్ణా జిల్లా కార్యవర్గ సమావేశం శనివారం గాంధీనగర్ లోని ఎన్జీవో హెూమ్ నందు జిల్లా అధ్యక్షుడు ఎ. విద్యాసాగర్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో విద్యాసాగర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం వంటిదని ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలన్నారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ఉద్యోగులు ఓటు హక్కు ద్వారా నియంతృత్వ పోకడలు కలిగిన ప్రభుత్వానికి గుణపాఠం చెప్పి ఉద్యోగుల సమస్యలను చిత్తశుద్ధితో పరిష్కరించే ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం జరిగిందన్నారు. అదే స్ఫూర్తితో ఫిబ్రవరి లో జరగనున్నకృష్ణా -గుంటూరు జిల్లా గ్రాడ్యుయేట్ ఎన్నికలలో మంచి అభ్యర్థిని ఎన్నుకునేందుకు డిగ్రీ ఉత్తీర్ణులైన ప్రతి ఉద్యోగి వారి కుటుంబ సభ్యులు ఓటరుగా నమోదు చేసుకొని ఓటు హక్కును వినియోగించుకునేలా కృషి చేయాలన్నారు. ఐదు సంవత్సరాల పాటు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను గత ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చడంలో అలసత్వం ప్రదర్శించి ఆరు విడతల కరువు భత్యం బకాయిలు, పీఆర్సీ ఎరియర్స్ ను చెల్లించక పోగా ఉద్యోగుల జిపిఫ్, ఎపిజిఎల్ఐ ఖాతాలలో దాచుకున్న సొమ్ము నుండి రుణాలను మంజూరు చేయడం పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు చెల్లించాల్సిన సొమ్మును చెల్లించడంలో తీవ్ర నిర్లక్ష్యాన్ని చూపడంతో ఉద్యోగులు అసహనానికి గురయ్యారన్నారు. 20 వేల కోట్ల రూపాయలకు పైగా ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలను పెండింగ్ లో పెట్టిందన్నారు. పీ ఆర్ సి, డిఏ బకాయిలు, సిపిఎస్ రద్దు పై ఉద్యమం చేస్తున్న ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్ లపై నాలుగు వేల కేసులను బనాయించిందన్నారు. పెన్షనర్లకు అడిషనల్ క్వాంటమ్ పెన్షన్ను 2018 లో ప్రభుత్వం మంజూరు చేస్తే గత ప్రభుత్వం కోత విధించింది అని తెలిపారు. నూతన ప్రభుత్వం ఉద్యోగుల పట్ల స్నేహపూర్వక వాతావరణాన్ని ప్రదర్శిస్తోందన్నారు. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కేసులన్నిటిని రివ్యూ చేసి ఎత్తివేస్తామని అసెంబ్లీలో ప్రకటించారని తెలిపారు. ప్రభుత్వం ఒకటో తారీకునే జీతాలు, పెన్షన్లు చెల్లింపు చేయడం హర్షణీయమన్నారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిల గురించి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని సాధ్యమైనంత త్వరలో ఉద్యోగుల బకాయిలను చెల్లించేలా కృషి చేస్తామన్నారు. పీఆర్సీ కమిటీకి కమిషన్ ను నియమించి నివేదికలు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తామన్నారు. నివేదిక సమర్పించేలోపు ఉద్యోగులకు మధ్యంతర భృతిని చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తామన్నారు. సమావేశంలో ఏపీ ఎన్జీవో అసోసియేషన్ జిల్లా కార్యదర్శి డి. సత్యనారాయణ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు పి. రమేష్, బి. సతీష్ కుమార్, ఎం. రాజుబాబు, జి. రామకృష్ణ, గోపాలకృష్ణ, ఎం. నాగార్జున, విశ్వనాధ్, దిలీప్ కుమార్, నాగేంద్ర వివిధ తాలుక యూనిట్ల కార్యవర్గ సభ్యులు పురుషోత్తమ రాజు, కృష్ణారావు, శివారెడ్డి, రవికుమార్, రఘుపతి, ఫణికుమార్, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, నగర శాఖ కార్యవర్గ సభ్యులు సీవీఆర్ ప్రసాద్, షేక్. నాజీరుద్దీన్, తదితర కార్యవర్గ సభ్యులు ఈసీ మెంబర్లు పాల్గొన్నారు.

**వార్తాప్రభ - పంచాంగం**

**27-10-2024 ఆదివారం**

శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం,
వర్షఋతువు, జ్యేష్ఠమాసం, కృష్ణపక్షం.
ఆషాఢమాసం, శుక్లపక్షం

తిథి : ఏకాదశి పూర్తి
నక్షత్రం : మఖ 12:23 వరకు
వర్జ్యం : 02:54 నుండి 04:20 వరకు
దుర్ముహూర్తం : 3:59 నుండి 04:45 వరకు
రాహుకాలం : 04:20 నుండి 05:47 వరకు
మంచి సమయం : 09:44 నుండి 11:31 వరకు
సూర్యోదయం : 5:57 కి
సూర్యాస్తమయం : 5:39 కి

# పశుగణనకు పాడి రైతులు సహకరించాలి



**నందిగామ,అక్టోబరు 26 (వార్తాప్రభ) :** పాడి రైతులు అంతా పశుగణన అధికారులకు సహకరించాలని నందిగామ డివిజనల్ పశుసంవర్ధక శాఖ డిడి డాక్టర్ మోషేష్ వెస్లీ కోరారు. శనివారం స్థానిక పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో అఖిల భారత జాతీయ పశుగణన కార్యక్రమాన్ని మోసేష్ వెస్లీ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెస్లీ మాట్లాడుతూ ప్రతి ఐదు సంవత్సరాలు ఒకసారి జాతీయ పశుసంవర్ధక శాఖ వారు రాష్ట్ర పశుసంవర్ధక శాఖ వారి తన సంబరం చేసుకొని గ్రామంలోని పశుగణనను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గేదెలు ఆవులు మేకలు, గొర్రెలు ఇలా బజారు రకాల పశువుల జీవాల సంఖ్యను లెక్కించి సంబంధిత యాప్ లో నమోదు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వెటర్నరి ఏడి డాక్టర్ వెంకటరావు,ఏడి డాక్టర్ కృష్ణమూర్తి,వివిఎస్ డాక్టర్ ప్రదీప్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# వేలేరు గ్రామంలో ముమ్మరంగా టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం : వేములపల్లి



**హనుమాన్ జంక్షన్,అక్టోబరు 26 (వార్తాప్రభ) :** 40 వసంతాల తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో శనివారం వేలేరు గ్రామంలో పండుగ వాతావరణంలో ఉత్సాహంగా ఎంతో మంది పెద్దలు, యువకులు మహిళలు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. మామిడి తోరణాలతో, అరటి చెట్లతో, ఉత్సాహంగా పూజలు నిర్వహించి గ్రామ కన్వీనర్ అవిర్నేని భవాని శంకర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామ అధ్యక్ష కార్యదర్శులు కాజా సురేష్, అంగడాల సీతారామస్వాములు ఎన్టీ రామారావు నిలువెత్తు విగ్రహానికి పూల మాలలు వేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ రైతు కార్యదర్శి వేములపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఇంటికి ఆత్మ బంధువైనటువంటి, మెట్ట ప్రాంతానికి దేవుడు లాంటి వ్యక్తి నందమూరి తారక రామారావు. 40 వసంతాల తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని ఈరోజు ఎన్ టి ఆర్ భవన్ లో జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ప్రారంభించారు. పార్టీ కుటుంబ సభ్యులు అవ్వటం అనేది ఒక అదృష్టంగా భావిస్తాం. 40 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ ఎన్నో అద్భుత విజయాలను సాధించింది. గ్రామాల యొక్క రూపు రేఖలను మార్చటంలో కానీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పరుగులు పెట్టించడంలో, ప్రజల వద్దకు పాలన ద్వారా నాడు ఎన్టీఆర్ కృషి చేస్తే, ప్రతి సామాన్యుడి ముంగిట్లోకి అభివృద్ధిని, పరిపాలన్ని సంక్షేమాన్ని ముందుకు తీసుకుని వెళుతున్నటువంటి ఘనత చంద్రబాబు నాయుడుదని అన్నారు. వంద రూపాయలతో సభ్యత్వం పొందడం వలన ప్రమాద బీమా 5 లక్షల రూపాయలు పొందే అవకాశం ఉంది. ప్రమాధవశాత్తు మరణిస్తే అదే రోజున 10,000 రూపాయలు మట్టి ఖర్చుల కింద అందజేస్తారు. గతంలో 70 లక్షల మంది కార్యకర్తల సభ్యత్వం ఉన్నటువంటి తెలుగుదేశం పార్టీ, ఈసారి రెట్టింపు ఉత్సాహంతో కోటి మందికి పైగా సభ్యులుగా చేరతారని పార్టీ భావిస్తుంది. చంద్రబాబు నాయుడుని జైల్లో పెట్టి నిర్బంధం చేసినందుకు, లోకేష్ ని మరియు కార్యకర్తల్నీ కూడా ఇబ్బందులపాలు చేసినందుకు కసితో పని చేసినటువంటి ప్రతి కార్యకర్త కూడా పార్టీ అధికారం అధికారంలోకి రావడానికి జనసేన మరియు బిజెపితో సమన్వయం చేసుకుని 164 సీట్లు పెద్ద విజయాన్ని సాధించినట్లు వేములపల్లి చెప్పారు.

# ఎక్కడ నెగ్గాలో కాదు ఎక్కడ తగ్గాలో తెలిసిన ఎమ్మెల్యే కొలికపూడి



**విస్సన్నపేట,అక్టోబరు 26 (వార్తాప్రభ) :** తిరువూరు నియోజకవర్గ శాసనసభ్యులు కొలికిపూడి శ్రీనివాసరావుకు ఎక్కడ నెగ్గాలో కాదు ఎక్కడ తగ్గాలో కూడా ఆయనకు తెలుసు అని పార్టీని నమ్ము కున్న వారిని గెలిపించేందుకు తాను ఎప్పుడూ తగ్గే ఉంటారని ఆయన అభిమానులు అనుకుంటున్నారు. చిట్యాల గ్రామంలో టిడిపి సీనియర్ నాయకులు తుమ్మలపల్లి శ్రీనివాసరావుకు పట్టు శాలువాతో సన్మానం చేయడంతో ఎమ్మెల్యే గొప్పతనం అర్థమవుతుందని సర్వత్రా వినిపిస్తుంది. గ్రామాలలో సుదీర్ఘకాలంగా తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా గ్రామ పెద్దలైన వారు గ్రామ దేవతల వలె కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తామున్నావని భరోసా ఇస్తూ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో కాపాడుకుంటూ వచ్చిన సంగతి ప్రతి ఒక్కరికి తెలుసని రాబోయే గ్రామపంచాయతీ మండల ప్రజా పరిషత్ జిల్లా పరిషత్ నగరపాలక ఎన్నికలలో సమిష్టి కృషితోనే విజయం సాధించవలసి ఉంటుందని తిరువూరు నియోజకవర్గ శాసనసభ్యులు కొలికిపూడి శ్రీనివాసరావు సారథ్యంలో సమన్వయంతో అందరు పనిచేసేందుకు టిడిపి కొత్త సభ్యతాలతో పాటు మరోవైపు కృష్ణ గుంటూరు ఎన్టీఆర్ జిల్లాల ఉమ్మడి పట్టభద్రుల ఎన్నికలకు సంబంధించి డిగ్రీ హోల్డర్లకు ఓటు నమోదు కార్యక్రమంలో ఉత్సాహంగా అడుగులు వేస్తున్నట్టుగా తెలుస్తోంది.

# పండుగలా తెదేపా సభ్యత్వ నమోదు..



**కాకినాడ,అక్టోబరు 26 (వార్తాప్రభ) :** రాష్ట్ర మంతట పండుగలా తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగుతోందని నారా లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మండపాక సుబ్బు అన్నారు. ఫౌండేషన్ రాష్ట్ర కార్యాలయంలో సభ్యుల కోలాహలం మధ్య సభ్యత్వాలు నమోదు కార్యక్రమం ను చేపట్టారు. సుబ్బు, చెరుకూరి సాయిరాం వర్మ, మండపాక వీర వెంకట సత్యనారాయణ, బత్తుల సూర్యప్రసాద్ స్వర్గీయ ఎన్టీ రామారావు చిత్రపటానికి పూలమాలవేసి ఫౌండేషన్ సభ్యులు కార్యకర్తలు సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టినారు. అనంతరం నారా లోకేష్ యువజన ఫౌండేషన్ ఏర్పర్చిన అన్నా ఎన్టీఆర్ జనార్దన్ క్యారేజ్ 890 రోజు ఫౌండేషన్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ చెరుకురి సాయిరాం వర్మ పేదలకు కార్యకర్తలకు ఫౌండేషన్ సభ్యులకు భారీ ఎత్తున భోజన వసతి కల్పించారు. ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు మండపాక సుబ్బు మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీని తన భుజస్కంధాలపై నడిపిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపుమేరకు నారా లోకేష్ టిడిపి జనార్దన్ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు దాట్ల బుచ్చి బాబు ఆశీస్సులతో సభ్యత్వాలు నమోదు చేపట్టామని, 66 లక్షల నుంచి కోటి సభ్యత్వాల లక్ష్యంగా ఫౌండేషన్ ముందడుగు వేసిందని అన్నారు. కార్యకర్తల సంక్షేమ నిధిని ఏర్పరిచి ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటున్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కర్రి వీరబాబు ఫిరోజ్ కడప జగదీష్ మండపాక నాగబాబు షేక్ రబ్బాని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను అభినందించిన విశ్రాంత సైనికులు



**నందిగామ,అక్టోబరు 26 (వార్తాప్రభ) :** ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికలకు ఓటర్ నమోదు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని స్థానిక శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య పార్టీ క్యాడర్ కు సూచించారు. శనివారం స్థానిక శాసన సభ్యురాలు కార్యాలయంలో మాజీ సైనికుల రాష్ట్ర అధ్యక్షులు మరియు కమిటీ సభ్యులు ఎమ్మెల్యే సౌమ్యను మర్యాదపూర్వకంగా కలుసుకొని ఎమ్మెల్సీ పట్టభద్ర ఎన్నికల పనులు చక్కగా జరుగుతున్నాయని వివరించారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రజానీకం మాపై నమ్మకంతో కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టిందన్నారు అందరూ భాగంగానే ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థిగా మంచి వ్యక్తి విద్యావేత్త ఆల్లపాటి రాజేంద్రప్రసాద్ ను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఎన్డీఏ కూటమి కుటుంబ సభ్యులు ఎమ్మెల్సీ ఓటర్ల ప్రక్రియలో ఉత్సాహం చూపి అలపాటి రాజాను అత్యధిక మెజార్టీతో గెలిచేటందుకు దోహదపడవలసినదిగా సౌమ్య కోరారు. ఈ కార్యక్రమంలో చందర్లపాడు మాజీ జెడ్పిటిసి సభ్యులు, విశ్రాంత సైనికులు వాసిరెడ్డి ప్రసాద్ కూటమి నాయకులు తదితర విశ్రాంత సైనికులు పాల్గొన్నారు.

# అంతర్వేదిలో మందపాటి కేశవ దాస్ యాదవ్ విగ్రహ ప్రతిష్ట ప్రతిష్ట

- టూరిజం చైర్మన్ తో సంప్రదించిన స్థానికులు



**విజయవాడ,అక్టోబరు 26 (వార్తాప్రభ) :** అంతర్వేది పుణ్యక్షేత్రం స్థల పురాణం లో భాగమైన మందపాటి కేశవ దాసు యాదవ్ విగ్రహ ప్రతిష్ట విషయమై ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ నూకసాని బాలాజీ యాదవ్ ను కలిసిన రాజోలు నియోజకవర్గ శ్రీ కృష్ణ యాదవ్ సంఘ సభ్యులు కలిశారు. ఈ కార్యక్రమంలో మందపాటి సత్యనారాయణ, మన్నే కాశీ, మందపాటి వెంకటేశ్వర రావు, గుండెమెను నారాయణ మూర్తి, సూరిబోయినా సుబ్రహ్మణ్యం, సూరిమెను శివ రామ్ ప్రసాద్, సూరిమెను ప్రసాద్, సూరిమెను రాంబాబు,నూనె రామకృష్ణ, పోలేటి రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా, శిశు సంక్షేమ శాఖలో 22 ఖాళీల భర్తీ

- నవంబర్ 5వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలి.
- జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ అధికారి జి.ఉమాదేవి

**విజయవాడ,అక్టోబరు 26 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పరిధిలోని వివిధ విభాగాల్లో కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ విధానంలో 22 ఖాళీల భర్తీకి అర్హులైన అభ్యర్థులు నవంబర్ 5వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ, సాధికారత అధికారి జి.ఉమాదేవి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఐసీపీఎస్ (డీసీపీయూ) యూనిట్‌లో ఒక అకౌంటెంట్, ఒక డేటా అనలిస్ట్‌బీ ఎస్ఏఏ యూనిట్‌లో ఒక మేనేజర్/కోఆర్డినేటర్, ఒక ఏఎన్ఎం (నర్స్), ఒక పార్ట్‌టైం డాక్టర్, ఒక చౌకీదార్ (వాచ్ ఉమెన్), నాలుగు ఆయా పోస్టులను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. చిల్డ్రన్ హోమ్స్‌లో ఒక స్టోర్‌కీపర్ కమ్ అకౌంటెంట్, ఒక ఎడ్యుకేటర్ (పార్ట్‌టైమ్), రెండు ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ మ్యూజిక్ టీచర్ (పార్ట్‌టైమ్), రెండు పీటీ ఇన్‌స్ట్రక్టర్ కమ్ యోగా టీచర్ (పార్ట్‌టైమ్), ఒక కుక్ (అవుట్ సోర్సింగ్), రెండు హెల్పర్ (అవుట్ సోర్సింగ్), రెండు హౌస్ కీపర్, ఒక ఉమెన్ హెల్పర్ కమ్ నైట్ వాచ్‌ఉమెన్ ఖాళీలను కూడా భర్తీ చేయనున్నట్లు వివరించారు. స్థానిక అర్హులైన 18-42 ఏళ్ల మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు అయిదేళ్లు, దివ్యాంగులకు పదేళ్ల గరిష్ట వయోపరిమితిలో సడలింపు ఉంటుందన్నారు. ntr.ap.gov.in వెబ్‌సైట్ నుంచి దరఖాస్తులు డౌన్లోడ్ చేసుకొని, గజిటెడ్ ఆఫీసర్ అటెస్టెడ్ ధ్రువపత్రాల నకళ్లను జతచేసి మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ, సాధికారత అధికారి కార్యాలయం, డోర్ నెం. 6-93, కార్మెల్ చర్చి ఎదురురోడ్, కానూరు, విజయవాడకు స్వయంగా సమర్పించాలని జి.ఉమాదేవి సూచించారు.

# మురికి కూపంలా స్వచ్ఛ చల్లపల్లి

- పారిశుద్ధ్య పనుల నిర్లక్ష్యంతో దుర్గంధం.
- దోమల ఉత్పత్తి కేంద్రాలుగా మురికి తటాకాలు.
- రోగాల పాలవుతున్నా పట్టించుకోని వైనం.



**చల్లపల్లి/అవనిగడ్డ, అక్టోబరు 26 (వార్తాప్రభ) :** స్వచ్ఛ సుందర చల్లపల్లిగా జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన చల్లపల్లి మురికి కూపంలా మారి దుర్గంధం వెదజల్లుతుంది. పేరు గొప్ప ఊరు దిబ్బ అనే చందంగా ప్రధాన రహదారితో పాటు ప్రాముఖ్యత గల కొన్ని ప్రాంతాలకే పారిశుద్ధ్య పనుల నిర్వహణ పరిమితం చేయడంతో పేదల ఆవాసాల మధ్య ఎక్కడికక్కడ రోజుల తరబడి నీరు నిల్వ ఉండి మురికి నీటి తటాకాలుగా మారాయి. ఎటూ కదలకుండా నెలల తరబడి నిశ్చలంగా ఉన్న మురికి నీరు రంగుమారి , ముక్కు పుటలు అదిరేలా దుర్గంధం వెదజల్లుతూ శిరోవేదనను కలిగిస్తోంది. పట్టించుకునే నాథుడు కరువవ్వడంతో జలచరాలైన పాములు, పురుగులు తదితర జలచరాలు మురుగు నీటి తటాకాలలో శాశ్వత ఆవాసాలు ఏర్పాటు చేసుకుని స్థానికులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. మురుగునీటి తటాకాలు దోమల ఉత్పత్తి కేంద్రాలుగా శరవేగంగా అభివృద్ధి చెందుతూ జనం రక్తం పీల్చేస్తూ ఉదారంగా రోగాలను బహుమతిగా ఇచ్చేస్తున్నాయి. అవగాహనారాహిత్యంతో మూసేసిన కచ్చా డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరించి రోగాల బారి నుంచి కాపాడండి మహా ప్రభో అని అనేక మంది అనేక సార్లు సంబంధిత పంచాయతీ అధికారులను, పాలకులను వేడుకున్నా కనీసం కనికరం కూడా చూపడంలేదని బాధిత ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో కొన్ని ప్రాంతాల్లో ఠంచనుగా పారిశుద్ధ్య పనులు నిర్వహించి ప్రముఖులను ప్రసన్నం చేసుకోవడంలో చూపే శ్రద్ధాసక్తులలో కనీసం కొంతలో కొంతయినా పేదల నివాస ప్రాంతాల్లో శానిటేషన్ పనులపై చూపాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. నెలనెలా లక్షలాది రూపాయల ప్రజాధనం శానిటేషన్ పనులకు వెచ్చిస్తూ ఫలితాలను కొంతమంది ప్రముఖుల నివాస ప్రాంతాలకే పరిమితం చేసి పేదల ఆరోగ్య బద్రతను గాలికొదిలేయడం సహేతుకం కాదని పలువురు ఆక్రోశం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ఆరోగ్య బద్రతను దృష్టిలో ఉంచుకుని పేదల ఆవాస ప్రాంతాలలో యుద్ధప్రాతిపదికన పారిశుద్ధ్య పనులు చేపట్టి రోగాల బారి నుండి కాపాడాలని పలువురు కోరుతున్నారు.

# భాదిత మహిళల పై వివక్ష చూపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి






**విజయవాడ,అక్టోబరు 26 (వార్తాప్రభ) :** వివిధ రాజకీయ పార్టీల మహిళా విభాగాల ప్రతినిధులు కలిసి కట్టుగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం ద్వారా విముక్తి రాష్ట్ర స్థాయి మానవ అక్రమ రవాణా మరియు వ్యాపార లైంగిక దోపిడీ భాదితుల సంఘం వారి సమస్యలు మరియు సవాళ్లను పరిష్కరించడంతోపాటు వారికి కమ్యూనిటీ ఆధారిత పునరావాసం, బాధితుల నష్ట పరిహారం మరియు ఇతర ప్రభుత్వ సహాయక సేవల కోసం సంఘీభావాన్ని తెలుపుతూ సామూహిక మద్దతు అందించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. హెల్ప్ మరియు విముక్తి సంయుక్తంగా శనివారం స్థానిక హొటల్ స్వర్ణ ప్యాలెస్‌లో వివిధ రాజకీయ పార్టీల మహిళా విభాగ నాయకులు మరియు వివిధ ప్రజాసంఘాల ప్రతినిధులతో ట్రాఫికింగ్ మరియు వ్యాపార లైంగిక దోపిడీ బాధితుల (సెక్స్ వర్కర్స్) సమస్యలు మరియు సవాళ్లపై రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహించాయి. ఈ సమావేశంలో పీ.ఓ.డబ్ల్యూ, ఐద్వా, ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యూ, ఆంధ్ర ప్రదేశ్ మహిళా సమాఖ్య, దళిత స్త్రీ శక్తి, జనసేన మహిళా విభాగాలు, భూమిక ఉమెన్ కలెక్టివ్, వివిధ రాజకీయ పార్టీల మహిళా విభాగం నాయకులు, ప్రజా సంఘాలు, వివిధ స్వచ్ఛంద సంస్థల నుంచి 60 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. రాష్ట్ర విభజన అనంతరం ప్రభుత్వం పూర్తిగా మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, ఉపాధి కల్పన, పారిశ్రామికీకరణ తదితర అంశాల్లో రాష్ట్ర అభివృద్ధిపైనే దృష్టి పెట్టిందని, కానీ నిస్సహాయ స్థితిలో ఉన్న నేపథ్యాల నుండి వచ్చిన మహిళల సమస్యలు మరియు సవాళ్లపై మరీ ప్రధానంగా మానవ అక్రమ రవాణా మరియు వ్యాపార లైంగిక దోపిడీ బాధితుల (సెక్స్ వర్కర్స్) రక్షణ, పునరావాసం మరియు వారికి నష్ట పరిహారం అందించాల్సిన అంశాలపై తగిన చర్యలు చేపట్టడంలేదని రాజకీయ పార్టీల మహిళా సంఘాల నేతలు తమ ఆందోళనను వెలిబుచ్చారు. ప్రభుత్వ వ్యవస్థలన్నింటిలోనూ ట్రాఫికింగ్ నుండి రక్షించబడిన మరియు వ్యాపార లైంగిక దోపిడీ (సెక్స్ వర్కర్ల) బాధితులపై ప్రబలంగా ఉన్న వివక్ష మరియు చిన్న చూపు తీవ్రమైన ఆందోళన కలిగిస్తుందని పార్టీల ప్రతినిధులు ముక్త కంఠంతో నొక్కిచెప్పారు. భాదిత మహిళల పై వివక్ష చూపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ నాయకురాలు దేవకి, పి.ఓ.డబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి పి పద్మ. ఐద్వా కార్యదర్శి శ్రీదేవి, ఎ.పి. మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి పి. దుర్గా భవాని, దళిత స్త్రీ శక్తి నాయకురాలు ఏం హేమలత, మార్పు సంస్థ డైరెక్టర్ ఆర్.. సూయజ్, న్యాయవాది రాధా కుమారి, భూమిక ఉమెన్ కలెక్టివ్ నుండి డి. బిందు, చైతన్య మహిళా సంఘం నుండి మంజరి మరియు విముక్తి అధ్యక్షురాలు అపూర్వ మరియు సభ్యులు పాల్గొన్నారు.

# బాబా గుడికి వంట పాత్రలు బహూకరణ



**హనుమాన్ జంక్షన్,అక్టోబరు 26 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం వీరవల్లి షిరిడి సాయిబాబా ఆలయానికి భక్తులు ఇచ్చిన విరాళాలతో సుమారు 33,500 విలువ గల వంట పాత్రలను అందజేయడం జరిగిందని ఆలయ కమిటీ సభ్యులు కోడేబోయినబాబి తెలియజేశారు. బాబా గుడిలోజరిగేఅన్న సమారాధనలకు ఉపయోగించుకునే విధంగా వంట పాత్రలను అందజేసిన భక్తులందరికీ బాబి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రావిఈశ్వర్, తవ్వ ఆదిలక్ష్మి, గుత్త నాగమణి, లంక సరోజినీ దేవి తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి సభ్యత్వ నమోదును ప్రారంభించిన ఎమ్మెల్యే



**నందిగామ, అక్టోబరు 26 (వార్తాప్రభ) :** తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కుటుంబాలకు విద్య వైద్యం ఉపాధి తదితర సంక్షేమ పథకాలను అందించేతందుకు పార్టీ సభ్యత్వ కార్డు ఉపయోగపడుతుందని స్థానిక శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆ పార్టీ నాయకులతో కలిసి సౌమ్య ప్రారంభించారు. ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి తన సభ్యత్వాన్ని సౌమ్య రెన్యువల్ చేసుకున్నారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ శాశ్వత సభ్యత్వం మరియు 100 రూపాయలతో వార్షిక సభ్యత్వం ప్రతి కార్యకర్త పొంది ఆయా సౌకర్యాలను పొందాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో చందర్లపాడు మాజీ జెడ్పిటిసి సభ్యులు వాసిరెడ్డి ప్రసాద్ మండల పట్టణ పార్టీ అధ్యక్షులు వీరంకి వీరస్వామిన్,ఏచూరి రాము, పట్టణ పార్టీ కార్యదర్శి కాసర్ల లక్ష్మీనారాయణ మున్సిపాలిటీ కౌన్సిలర్లు,వార్డు ఇన్చార్జులు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అటకెక్కిన ఏసిబి విచారణను చేపట్టాలి - గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం




**పెద్దపల్లి,అక్టోబరు 26 (వార్తాప్రభ) :** స్థానిక పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ నందు పాత్రికేయ సమావేశంలో గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్ మాట్లాడుతూ గత నెల సీఎం రేవంత్ రెడ్డి కి మా గొర్రెల కాపరి వేల్పుల కుమార్ యాదవ్ గారు ఎన్సీడీసీలో జరిగినటువంటి అవినీతిపై విచారణ చేపట్టాలని ప్రజాదర్బార్లో లేఖ ద్వారా వివరిస్తూ సమర్పించడం జరిగింది. దానికి ముఖ్యమంత్రి కార్యాలయం స్పందించి 16వ తారీఖున పశుసంవర్ధక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీకి మీ ఆరోపణలకు సంబంధించిన నివేదికను సమర్పించి ఆధారాలను ఇవ్వాల్సిందిగా వారిని కోరడం జరిగింది, వారికి అండగా నివేదిక సమర్పణలో సహకారంగా ఉంటూ గొర్రెల కాపరులకు, యాదవులకు, కురుమలకు ప్రభుత్వం నుండి ఎలాంటి సంక్షేమ పథకాలు గాని ప్రయోజనాలు గాని అందే క్రమంలో అవినీతికి పాల్పడుతున్న దళారులను ఎండగట్టడం కోసమే గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం నిరంతరం పోరాటం చేస్తుందని అలాంటి వారికి శిక్ష పడేదాకా నీ , నా అనే భేదం లేకుండా వెంటాడి వెంబడిస్తుందని గతంలో ఎన్సీడీసీలో జరిగిన అవకతవకలు అవినీతికి సంబంధించి 2017 సంవత్సరంలో అప్పటి కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి ఏసీబీకి నివేదిస్తూ విచారణ చేపట్టాలని కోరడం జరిగిందని అప్పటి నుండి ఇప్పటి వరకు అట్టి లేఖపై ఎలాంటి విచారణ గాని చర్యలు గాని జరగలేదు కాబట్టి వాటిపై వెంటనే చర్యలను చేపడుతూ అట్టి దోషులకు శిక్ష పడే విధంగా ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, అట్టివారు ఎంతటివారైనా శిక్షించాలని గొర్రెల కాపరులు ఎడల ఎవరు అన్యాయం చేసినా వారికి శిక్ష పడే వరకు గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం వదిలిపెట్టదని నిరంతరం పోరాటం చేస్తుందని గతంలో పదవులను అనుభవించి గొర్రెల కాపరులకు పంగనామాలు పెట్టి మళ్లీ గొర్రెల కాపరులకు ఏమో చేస్తానని ఏదో కావాలని కాంగ్రెస్ ప్రజాప్రతినిధుల చుట్టూ తిరుగుతూ వ్యక్తిగత ప్రయోజనాలు పొందడానికి ప్రయత్నం చేస్తున్న వారి పట్ల నిజ కాంగ్రెస్ నాయకులు జాగ్రత్తగా ఉండాలని అది కూడా వారికి చుట్టుకుంటుందని వారు గ్రహించాలని వారిని కోరుతున్నానని అన్నారు. గొర్రెల కాపరులు ఆర్థికంగా ఎదగడం కోసం పెద్దపల్లి జిల్లాలో ఒక నిర్మాణాత్మకమైనటువంటి ప్రణాళిక బద్ధంగా గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం ప్రయత్నం చేస్తుందని చేసేటువంటి పనులను మళ్లీ చిన్నాభిన్నం, అస్తవ్యస్తం చేయాలనే కుట్ర జరుగుతుందని దీనిని జిల్లాలో ఉన్న గొర్రెల కాపర్లు, యాదవులు, కురుమలు గ్రహించి వారి యెడల అప్రమత్తంగా ఉండాలని అలాంటి వారికి దూరంగా ఉంటూ గొర్రెల కాపరుల కోసం ఎవరు కష్టపడుతున్నారు. వారి ప్రయోజనాలను ఎవరు తీరుస్తున్నారు, సాధిస్తున్నారు, కాపాడుతున్నారు అనేది గ్రహించాలని కోరుతున్నానని త్వరలో పశుసంవర్ధక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కి మేము తయారు చేసిన నివేదికను సీడీ రూపంలో వీడియోలను అందిస్తామని అలాగే కలెక్టర్ గారికి అందిస్తామని, కొందరు పశుసంవర్ధక శాఖ అధికారులు సహకరిస్తున్నట్టుగా మాకు తెలుస్తుందని, వారి అవినీతి బాగోతాన్ని కూడా బట్టబయలు చేసి ప్రజా కోర్టులో త్వరలో పెడతామని మొదటి విడత గొర్రెల పంపిణీ కార్యక్రమంలో కొందరు అధికారులు చేసిన అవినీతి బాగోతాన్ని త్వరలో నివేదిక రూపంలో ముఖ్యమంత్రి కి అందిస్తామని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సలేంద్ర రాముల యాదవ్ ప్రధాన కార్యదర్శి మేకల్ నరసయ్య యాదవ్ జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని లక్ష్మణ్ యాదవ్, పెద్దపల్లి మండల అధ్యక్షులు దాడి చంద్రమౌళి యాదవ్ యువత రాష్ట్ర కార్యదర్శి వేల్పుల కుమార్ యాదవ్, నాయకులు పర్శ సమ్మయ్య యాదవ్ లు పాల్గొన్నారు.



భవానీ పురం, బరం పార్క్ టూరిజం గెస్ట్ హౌస్ లో రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మరియు ఆంధ్ర ప్రదేశ్ విద్యుత్ శక్తి ఎంప్లాయీస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు డా నూకసాని బాలాజీ ను మర్యాదపూర్వకంగా యూనియన్ అధ్యక్షులు నారుబోయిన శ్రీనివాస్, ముఖ్య సలహాదారు ముప్పసాని రామ కృష్ణ, పల్లపాటి వీరబాబు, అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పెద్దిబోయిన శ్రీనివాస్ తదితరులు కలిసిన చిత్రం

–విజయవాడ,అక్టోబరు 26 (వార్తాప్రభ) :

# కార్మిక సమస్యల పరిష్కారం కోసం టీబీజీకేఎస్!!

- చీకటి సూర్యుల వెలుగు భవిష్యత్తు కోసం పిట్ కమిటీలు
- టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు వడ్డేపల్లి శంకర్



**పెద్దపల్లి/ గోదావరిఖని: అక్టోబర్ 26 (వార్తాప్రభ ప్రతినిధి)**కార్మిక సమస్యల పరిష్కారం కోసం టీబీజీకేఎస్ పుట్టినది అని అన్నారు ఆ యూనియన్ ఉపాధ్యక్షులు వడ్డేపల్లి శంకర్. ఈ మేరకు శనివారం టీబీజీకేఎస్ హిట్ కమిటీ సభ్యులను 2, 2ఏ గని మేనేజర్ మహమ్మద్ అలీకి పరిచయం చేస్తూ పత్రాలని అందజేశారు ఉపాధ్యక్షులు శంకర్. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ..... చీకటి సూర్యుల వెలుగు భవిష్యత్తు కోసం పిట్ కమిటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ చెల్పూరి సతీష్, టూ ఇంక్లైన్ పిట్ సెక్రెటరీ ఉప్పులేటి తిరుపతి, 2ఏ పిట్ సెక్రటరీ దిడ్డి లక్ష్మీనారాయణ, సభ్యులు చెవుల ప్రదీప్, అంబరీ ప్రసాద్, నరేష్, భాస్కర్,ప్రవీణ్ కుమార్, ప్రేమ్ కుమార్, శ్రీనివాస్, తెలంగాణ బొగ్గుగని సంఘం ముఖ్య నాయకులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# రామగుండంలో వైద్య సేవలు అప్ గ్రేడ్!!

- ప్రజా ఆరోగ్యం కోసం కోట్లాది రూపాయలు ఖర్చు
- త్వరలోనే నయా హెల్త్ సెంటర్ ప్రజలకు అంకితం చేస్తాం
- రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్



**పెద్దపల్లి/ గోదావరిఖని: అక్టోబర్ 26 (వార్తాప్రభ ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్రంలో, రామగుండం నియోజకవర్గ ప్రాంతంలో వైద్య సేవలు అప్ గ్రేడ్ చేస్తున్నాం అని అన్నారు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్. ఈ మేరకు శనివారం రామగుండం నగర్ పాలక సంస్థ 11వ డివిజన్ పరిధిలో కార్పోరేటర్ పెద్దెల్లి తేజస్వి ప్రకాష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ (యూ.పి.హెచ్.సి.) భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. ప్రజా ఆరోగ్యం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నది అని అన్నారు. అతి త్వరలోనే భవన నిర్మాణం పూర్తి చేసి ఆధునికమైన హెల్త్ సెంటర్ ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చి జాతికి అంకితం చేస్తామని అన్నారు. ప్రజలు సైతం ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ రామగుండం నగరపాలక సంస్థ అధికారులు, కార్పోరేటర్లు, వైద్య అధికారులు, డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# రక్తదానం.. ప్రాణదానంతో సమానం!!

- అత్యవసర సమయంలో బ్లడ్ డొనేట్ చేయండి
- రక్తదాతలకే ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలు
- రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం.శ్రీనివాస్





**పెద్దపల్లి/ గోదావరిఖని: అక్టోబర్ 26 (వార్తాప్రభ ప్రతినిధి)**రక్తదానం.. ప్రాణదానంతో సమానం అని అన్నారు సీపీ శ్రీనివాస్. ఈ మేరకు శనివారంపోలీస్ అమరవీరుల వారోత్సవాల (ఫ్లాగ్ డే) సందర్భంగా గోదావరిఖని ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో రక్తదానం శిభిరాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రక్తదానం ప్రాణదానంతో సమానమని, ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేయవచ్చని అన్నారు. అత్యవసర సమయంలో బ్లడ్ డొనేట్ చేయడం వలన ప్రాణాలు నిలబెట్టిన వారవుతారని తెలిపారు. రక్తదాతలకే ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి అని తెలిపారు. రక్తదాన శిబిరంలో ఏసిపి రమేష్, గోదావరిఖని, ఎన్టీపిసి, మంథని, రామగుండం సిఐలు, ఎస్ఐలు బ్లడ్ డొనేట్ చేయడం శుభపరిణామం అని అన్నారు. సుమారు 150 యూనిట్ల వరకు రక్తాన్ని సేకరిస్తున్నట్లు తెలిపారు. రక్తదాన శిబిరంలో పోలీసు అధికారులు, సిబ్బందితో పాటుగా పలువురు రాజకీయ నాయకులు, స్వచ్ఛంద సేవకులు పాల్గొని బ్లడ్ డొనేట్ చేశారు.

# "గ్రంథాలయం" శక్తివంతమైన అభ్యాస కేంద్రం!!

- ప్రతిరోజు ఒక గంట లైబ్రరీలో పుస్తక పఠనం చేయండి
- ఆధునిక ప్రపంచంలో ఉజ్వల భవిష్యత్తును ఇచ్చేవి లైబ్రరీలే
- గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జై కిషన్ ఓజా



**పెద్దపల్లి/ గోదావరిఖని: అక్టోబర్ 26 (వార్తాప్రభ ప్రతినిధి)** గ్రంథాలయం అంటే కేవలం పుస్తక సేకరణ కేంద్రమే కాదు అని జ్ఞానాన్ని ప్రసాదించే శక్తివంతమైన అభ్యాస కేంద్రం అని విద్యార్థులకు స్పష్టం చేశారు గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జై కిషన్ ఓజా. ఈ మేరకు శనివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో "లైబ్రరీ ఓరియంటేషన్ ప్రోగ్రాం" నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ విద్యార్థిని విద్యార్థులకు పలు సూచనలను చేశారు. ప్రతి విద్యార్థి కూడా ప్రతిరోజు ఒక గంట లైబ్రరీలో పుస్తక పఠనం చేయాలన్నారు. ఆధునిక ప్రపంచంలో ఉజ్వల భవిష్యత్తును ఇచ్చేవి లైబ్రరీలే అని తెలిపారు. విద్యాపరమైన విజయానికి పూర్తి మద్దతు ఇచ్చేవి గ్రంథాలయాలని తెలిపారు. నైపుణ్యాన్ని మెరుగుపరచుకోవడానికి సాంకేతికతను అప్ గ్రేడ్ చేసుకోవడానికి అవసరమైన పుస్తకాలు గ్రంథాలయాలలో లభిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సాంబశివరావు, సీనియర్ లెక్చరర్ డాక్టర్ సుబ్బారావు, కోఆర్డినేటర్ సవిత, రామకృష్ణ, ఉషారాణి, సురేష్, కిరణ్మయి, అజయ్, కుమార్, శ్రీదేవి, అధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# అనురాగ్ ప్రత్యేక అవసరాలు పిల్లల తయారు చేసిన "దీపావళి దియాల" ప్రదర్శన





**కాప్రా, అక్టోబర్ 26 (వార్తాప్రభ ప్రతినిధి)**కాప్రా, యెల్లరెడ్డి గూడ నందు కల అనురాగ్ ప్రత్యేక అవసరాలు పిల్లల పాఠశాల ఆవరణలో దీపావళి దియాల ప్రదర్శన ఈ కార్యక్రమానికి యన్ యమ్ సంజీవ్ కుమార్, కె. పి. జి. రూఫింగ్, గాయత్రి ట్రేడర్స్, ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రదర్శనను ప్రారంభించారు.అనంతరం పాఠశాల విద్యార్థి అయిన మమత పుష్పగుచ్ఛమును ముఖ్య అతిథికి ఇచ్చి ఆహ్వానించారు . ఈ కార్యక్రమము ఉదయం ప్రారంభించి మధ్యాహ్నం 3.00 గంటల వరకు కొనసాగింది . ఈ సందర్భంగా సంజీవ్ కుమార్ మాట్లాడుతూ పిల్లల కృషి మరియు సిబ్బంది మరియు పాఠశాల నిర్వహణ యొక్క అంకితభావాన్ని ప్రశంసించారు. విద్యార్థులు రూపొందించిన అందమైన దీపావళి దియాలను ఆయన ప్రశంసించారు. వారి సృజనాత్మకత మరియు కృషిని ప్రశంసించారు.పాఠశాల లోని ఒకేషనల్ విభాగానికి చెందిన దివ్యాంగులు స్వయంగా రంగులు వేసిన దీపావళి దివ్వెలను, కొవ్వొత్తులను, ఫినాయిల్, పేపర్ బ్యాగులు మరియు వారి క్లాస్ ఆక్టివిటీ లను ప్రదర్శించారు. విద్యార్థుల తల్లిదండ్రులు మరియు స్థానికులు సందర్శించారు. ఈ ప్రదర్శనలో విద్యార్థులు చేసిన ఆక్టివిటీస్ సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ సందర్భముగా డాక్టర్.రామ్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమములు వలన సమాజములో అవగాహన పెరిగి ప్రత్యేక అవసరాలు పిల్లల గురించి తెలుసుకొని దివ్యాంగులు యొక్క సృజనాత్మకతను గుర్తించకల అవకాశము కలుగు తుందని తెలిపారు. ఈ కా ర్యక్రమమునందు శ్రీమతి అంబిలి,శ్రీమతి బిందు, అనురాగ్ డైరెక్టర్ మరియు,టీచర్స్ పాల్గొన్నారు.ఈ ప్రదర్శన ను తల్లిదండ్రులు మరియు స్థానికులు సందర్శించారు.సుమారు185 మంది ఇందులో పాల్గొన్నారని రమా టీచర్ తెలిపారు. ఈ కార్యక్రమం దీపావళి స్ఫూర్తికి నిజమైన ప్రతిబింబం అని అందరికీ కాంతి మరియు ఆనందాన్ని పంచింది అని శ్రీమతి బిందు తెలిపారు .అందరి మద్దతు, విద్యార్థుల అంకితభావం మరియు పాఠశాల టీచర్స్ కృషి లేకుండా ఈ ప్రదర్శన విజయవంతం అయ్యేది కాదని తెలిపారు .

# జర్నలిస్టుల సొంత ఇంటి కల నెరవేరుస్తా

- ముఖ్యమంత్రి సహకారంతో జర్నలిస్టులకు అండగా నిలుస్తా.
- టి.యు.డబ్ల్యూ.జే. సభ్యులకు శాసనసభ్యులు అరికెపూడి గాంధీ హామీ





**శేరిలింగంపల్లి,అక్టోబర్ 26 (వార్తాప్రభ)**:తెలంగాణ పీఏసీ చైర్మన్,శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని శనివారం శేరిలింగంపల్లి మండల జర్నలిస్టులు కలిశారు. శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ (.టి.యు.డబ్ల్యూ.జె) ఆధ్వర్యంలో రాష్ట్ర,జిల్లా స్థాయి జర్నలిస్టు నాయకులతో కలిసి ఎమ్మెల్యేను కలిసిన జర్నలిస్టులు తమ ఇళ్ల నిర్మాణం కోసం ఎమ్మెల్యే గాంధీకి వినతిపత్రం అందజేశారు.ఎమ్మెల్యే గాంధీ సహకారంతో గతంలో చందానగర్ లోని సర్వే నెంబర్ 174లో కేటాయించిన 1 ఎకరం స్థలంలో జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు సహకరించాలని,ఈ స్థలం పక్కనే ఉన్న సర్వే నెంబర్ 152లో మరో 1ఎకరా స్థలాన్ని జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం మంజూరీ చేసే విధంగా ఎమ్మెల్యే గాంధీ చొరవ తీసుకోవాలని కోరారు.టి.యు.డబ్ల్యూ.జె రాష్ట్ర కార్యదర్శి పైళ్ల విఠల్ రెడ్డి,జిల్లా అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్,జిల్లా ఉపాధ్యక్షుడు గంట్ల రాజిరెడ్డి, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ సాగర్ ల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేతో సమావేశమై ఇళ్ల నిర్మాణంపై చర్చించారు.ఈ సందర్భంగా జర్నలిస్టు నాయకులు మాట్లాడుతూ దశాబ్దాలుగా శేరిలింగంపల్లిలో జర్నలిస్టులుగా పనిచేస్తూ సొంత ఇళ్లు లేక ఇబ్బందులు పడుతున్న జర్నలిస్టుల కోసం ఎమ్మెల్యే గాంధీ సహకారంతో చందానగర్ లోని సర్వే నెంబర్ 174లో 1 ఎకరం భూమిని ప్రభుత్వం కేటాయించిందని అన్నారు.జర్నలిస్టులకు కేటాయించిన భూమిలో ఎమ్మెల్యే గాంధీ చేతుల మీదుగా గతంలో పూజా కార్యక్రమాలు నిర్వహించిన విషయాన్ని గుర్తుచేశారు. జర్నలిస్టుల ఇళ్ల కోసం కేటాయించిన భూమిలో ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు సహకరించాలని,భూమి కేటాయింపులో ముందుండి మంజూరు చేయించిన ఎమ్మెల్యే గాంధీ ఇళ్ల నిర్మాణంలో సైతం సహకరించాలని కోరారు. శేరిలింగంపల్లిలో జర్నలిస్టుల సంఖ్య ఎక్కువగా ఉన్న కారణంగా పక్కనే ఉన్న సర్వే నెంబర్ 152లో ఉన్న మరో 1 ఎకరా స్థలాన్ని మంజూరు చేయించే విదంగా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ జర్నలిస్టుల సొంతింటి కలను సాకారం చేసేందుకు చందానగర్ లో కేటాయించిన భూమిలో ఇళ్ల నిర్మాణం కోసం తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుముఖంగా ఉన్నారని తెలిపారు.చందానగర్ సర్వే నెంబర్ 152లో 1 ఎకరా స్థలం మంజూరు కోసం తాను గతంలో హామీ ఇచ్చానని, సదరు స్థలం జర్నలిస్టుల హౌసింగ్ కోసం కేటాయించేందుకు చర్యలు తీసుకుంటానని అన్నారు. శేరిలింగంపల్లి మండల జర్నలిస్టుల సొంతింటి కలను సాకారం చేసేందుకు తాను జర్నలిస్టులకు అండగా ఉంటానని,సమిష్టి కృషితో ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకుందామని అన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో జర్నలిస్టు నాయకులు జగన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, అశోక్,వినయ్ కుమార్,బేగ్, కిషోర్ లతో పాటు శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్,టెంజు కార్యవర్గ సభ్యులు,మండల పరిధిలోని జర్నలిస్టులు పాల్గొన్నారు.

# పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తా

**- కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి**



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 26 (వార్తాప్రభ)**:శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని కేశవనగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి సందర్శించారు.పాఠశాలలోని సమస్యలను ప్రథమ ఉపాధ్యాయురాలు సునీత గంగాధర్ రెడ్డి దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ సమస్యలను పరిశీలించారు.అనంతరం పాఠశాలలో ఉన్న సమస్యలు మరియు మౌలిక సదుపాయాలపై ముఖ్యంగా మంచినీటి సౌకర్యం,ప్రహరీ గోడ,వాలంటీర్ల అవసరం, భోజనశాల డోర్,పాఠశాల గేటు మరమ్మత్తులు,విద్యుత్తు సదుపాయాలు తదితర అంశాలపై కృషి చేయాలని పాఠశాల ప్రథమ ఉపాధ్యాయురాలు కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కోరారు..ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ,పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామనీ,త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.విద్యార్థులు ఆహ్లాదకరమైన వాతావరణంలో చదివేలా పాఠశాలను తీర్చిదిద్దతామనీ తెలిపారు.అనంతరం విద్యార్థులతో మాట్లాడిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి,కష్టపడి చదివితే రానున్న జీవితంలో ఉత్తమ భవిష్యత్తు సొంతమవుతుందని, క్రమశిక్షణతో చదువుల్లో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు.తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు గర్వకారణంగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రథమ ఉపాధ్యాయురాలు సునీత,గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షుడు తిరుపతి, సీనియర్ నాయకులు భిక్షపతి, కిషన్ గౌలీ,ప్రసాద్,సునీల్, సురేష్,మూర్తా,రాజు,శ్రీను, గోవింద,యాదయ్య,తదితర స్థానిక నేతలు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి ఆరోగ్య పెన్నిధి - ఎమ్మెల్యే కెపి.వివేకానంద

**రూ. 3,40,00 విలువగల ఎల్ఓసీ (సిఎంఆర్ఎఫ్) చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే.**



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 26 (వార్తాప్రభ)** : పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 125 - గాజుల రామరం డివిజన్ కి చెందిన రఫత్ ఉన్నిసా బేగం, 126 - జగద్గిరిగుట్ట డివిజన్ రింగ్ బస్తీ కి చెందిన వెంకట దీక్షిత, కొంపల్లి మున్సిపాలిటీ కి చెందిన పి.దేవేందర్ యాదవ్ ల ఆరోగ్య పరిస్థితి బాగాలేదని స్థానిక నాయకుల ద్వారా సమాచారం అందుకున్న ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రఫాత్ ఉన్నిసా బేగం (రూ.1,00,000/-), వెంకట దీక్షిత (రూ.40,000/-) దేవేందర్ యాదవ్ (రూ.2,00,000)లకు ఎల్ఓసీ మంజూరు చేయించి శనివారం లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న నిరుపేదలకు సీఎం సహాయనిధి ఆర్థిక భరోసానిస్తుందన్నారు.

# వార్తా ప్రభ హైదరాబాద్

# నకిలీ వరి వంగడాలు వలన నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

- సంఘం అధ్యక్షులు సండ్ర నరేంద్ర



**భద్రాద్రి కొత్తగూడెం అక్టోబర్ 26 (వార్తాప్రభ ప్రతినిధి)** నకిలీ వరి వంగడాలు వలన నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని విలేకరుల సమావేశంలో సంఘం అధ్యక్షులు సండ్ర నరేంద్ర తెలిపారు ఈ సందర్భంగా రైతుల పొలాలన పరిశీలించారు అనంతరం మాట్లాడుతూసుజాతనగర్ మండల కేంద్రంలో నకిలీ వరి వంగడాలువేసిన రైతులు కన్నీరు మున్నేరు అవుతున్నారని అన్నారు ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని తెలిపారు నకిలీ వంగడాల నమ్మిన డీలర్ల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లాకార్యదర్శి ముత్యాల విశ్వనాథం ఉపాధ్యక్షులు తాళ్లూరి పాపారావు సెక్రటరీ సలిగంటి శ్రీనివాసరావు చినమాల వెంకటేశ్వరరావు సిపిఐ మండల కార్యదర్శి భూక్యాదస్రు సంయుక్త కార్యదర్శి కోమరి హనుమంతరావు జిల్లా సమితి సభ్యులు జక్కుల రాములు సిపిఐ జిల్లా నాయకులు తాలూరు ధర్మ రావు పూర్ణచంద్రరావు సిపిఐ పార్టీ మండల నాయకులు మూడ్ గణేష్ ముక్కెర మురళి బొడ్డు కేశవరావు మదన్ సింగ్ వీర్ల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

# బాధితులకు భరోసానిచ్చిన మనసున్న మనాలి!!

**ట్రాక్టర్ బోల్తా పడి గాయపడిన ఆరుగురు రైతులకు పరామర్శ**

**సొంత ఖర్చులతో వైద్య చికిత్స, ఇతర సహాయం**



**పెద్దపల్లి/ గోదావరిఖని: అక్టోబర్ 26 (వార్తాప్రభ ప్రతినిధి)**బాధితులకు భరోసానిచ్చినారు మనసున్న మనాలి రాజ్ ఠాకూర్. ఇటీవల నియోజకవర్గానికి చెందిన ఆరుగురు రైతులు ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడి గాయాల పాలయ్యారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సతీమణి హుటాహుటిన వారిని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించి తన సొంత ఖర్చులతో వైద్య సదుపాయాలు, చికిత్స అందిస్తున్నారు. అంతేకాకుండా ఇతర సహాయ సహకారాల కోసం తాను తోడుగా నిలుస్తానని విషయాన్ని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వపరమైన సహాయ సహకారాలు లభించేలా కృషి చేస్తానని బాధిత కుటుంబ సభ్యులకు భరోసాను కల్పించారు మనాలి. ఎక్కడ ఎవరికి ఇబ్బంది కలిగిన వెంటనే ప్రత్యక్షమై తనవంతు సహాయ సహకారాలు అందిస్తున్న మనాలి మనసు వెన్నె లాంటిదని పలువురు మహిళలు కళ్ళు చెమ్మగిళ్ళేలా తమ భావనను వ్యక్త పరచడం కొస మెరుపు.

# పన్నులు కట్టించుకుంటున్నారు డ్రైనేజీ పనులు ప్రజలే చేసుకుంటున్నారు

**ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదు**

**మండల కార్యదర్శి వీర్ల రమేష్**



**భద్రాద్రి కొత్తగూడెం అక్టోబర్ 26 (వార్తాప్రభ ప్రతినిధి)**సుజాత నగర్ మండల కేంద్రానికి కూత వేటు దూరం లో రాజా రాజేశ్వరి బిన్నీ రైస్ మిల్లు ఏరియాలో సరైన డ్రైనేజీ లేక గత కొద్ది రోజుల క్రితం కురిసిన భారీ వర్షాల కారణంగా వరద నీరు ఈళ్లలోకి వస్తుంటే పంచాయతీ అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మురుగు నీరు బయటికి పోయేలా కాలువలను తీసుకున్నారని ప్రజల అసౌకర్యాలు గురవుతున్న పట్టించుకోని అధికారులపై శనివారం పార్టీ శ్రేణులు స్థానికులతో ఇళ్ల మధ్య ఉన్న మురికి కాలువలను పరిశీలించిన సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వీళ్ళ రమేష్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలువ తీసిన చోట డ్రైనేజీ నిర్మించాలని గత నెల రోజులుగా ప్రజలు పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించులో లేదని ఆగ్రహించారు పారిశుద్ధ్యం రోడ్లపై పారడం వలన వాహనదారుల రాకపోకలకు ప్రమాదాలు నిలయంగా మారుతుందని అన్నారు.తక్షణమే స్పందించి డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా ఏర్పాటు చేసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని,లేక పోతే ప్రజా ఆగ్రహం గురికాక తప్పదని అధికారులని హెచ్చరించారు

# భవిష్యత్తులో అవసరానికి అనువైన విద్యను అభ్యసించాలి-కలెక్టర్

**జుక్కల్ అక్టోబర్ 26 (వార్తాప్రభ ప్రతినిధి)** పాఠశాల విద్యను పూర్తిచేసిన తరువాత భవిష్యత్తులో అవసరానికి అనువైన విద్యను అభ్యసించాలి కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం మద్నూర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు.

# ఎడిటోరియల్

## ఏపీ రాజకీయాలు ఎటు పోతున్నాయ్..!

మాయమై పోతున్నడమ్మా.. మనిషన్నవాడు అని సినిమా పాట చాలా పాపులర్ అయింది. అలానే ఇప్పు డు ఏపీలోనూ సగటు రాజకీయ నాయకుడు కనిపించడం లేదు. వికృత చేష్టలు, పదాలు, నోటికి వచ్చిన మాటలతో విరుచుకుపడే వారే నాయకులు అనిపించుకుంటారన్న భావన వ్యక్తమవుతోంది. ఒకప్పుడు .. ఉమ్మడి రాష్ట్రంలో పుచల్లపల్లి సుందరయ్య, చండ్ర రాజేశ్వరరావు, ప్రకాశం పంతులు, అయ్యదేవర కాళేశ్వరరావు... వంటి వారు రాజకీయాలు చేశారు.రాజకీయాలకు వన్నె తీసుకువచ్చారు. గల్లీ స్థాయి నుంచి ఢిల్లీ స్థాయికి వెళ్లిన.. భోగరాజు పట్టాభిరామయ్య వంటివారు ఏపీ రాజకీయాలకు గౌరవాన్ని తీసుకువచ్చారు. ఆ గౌరవాన్ని దశ దిశలా వ్యాప్తి కూడా చేశారు. కానీ, ఇప్పుడు రాజకీయాలు మరీ దిగజారాయి. ముఖ్యమంత్రి స్థాయిని సైతం దిగజార్చే పరిస్థితి ఏర్పడిం ది. మంత్రులు కూడా అలానే తయారయ్యారు. కీలక పదవిలో ఉన్న కూటమి మంత్రుల నుంచి వైసీపీ నాయకుల వరకు కూడా.. నోరు చేసుకుంటున్న పరిస్థితి సభ్య సమాజం సిగ్గుపడేలా చేస్తోంది.గతంలోనే సీఎంగా ఉన్నప్పటి నుంచి జగన్‌ను టీడీపీ నాయకులు సైకో అనడం తెలిసిందే. అంతేకాదు.. అనేక వ్యాఖ్యలు కూడా చేశారు. అప్పట్లో కొందరు సంతోషించారు. టీడీపీ నాయకులు చేసిన వ్యాఖ్యలను పదే పదే మీడియాలోనూ ప్రచారం చేసుకున్నారు. కానీ, ఇప్పుడు అది రివర్స్ అయింది. సీఎం చంద్రబా బుకు తాజాగా వైసీపీ %-%శాడిస్ట్ సీఎం- అనే ట్యాగ్ జోడించింది. దీనిపై టీడీపీ నాయకులు నిప్పులు చెరుగు తున్నారు.నిజమే ఆవేదన ఉంటుంది. కానీ, రాజకీయాలు అలా మారాయి. ఎవరూ ఎవరినీ సమర్థించలేరు.. తప్పుబ ట్టనూ లేని పరిస్థితికి పరిస్థితి దిగజారిపోయింది. ఆడు-ఈడు.. అనుకునే స్థాయి మరింత దిగజారిపోతోంది. ఇప్పుడు చంద్రబాబును శాడిస్టు అంటే.. టీడీపీ నాయకులు జగన్ అంతకుమించి అనేందుకు సిద్ధమ వుతున్నారు. జగన్‌ను హంతకుడితో పోల్చేశారు సీమకు చెందిన మంత్రి. చంద్రబాబును ఖూనీకోరుగా అభివర్ణించారు వైసీపీ మాజీ మంత్రి. ఈ పరిణామాలను చూస్తే.. భావితరం రాజకీయ నేతలకు ఏం చెబుతున్నారు? అనేది ప్రశ్న.నరసాపురం నియోజకవర్గంలో ఒకప్పుడు కనుమూరి బాపిరాజు, నటుడు కృష్ణంరాజు హోరా హోరీ తలపడి ఎన్నికల్లో పోటీ చేశారు. కృష్ణం రాజు గెలిచారు. మరుసటి రోజు.. దండ పట్టుకుని కృష్ణం రాజు ఇంటికి బాపిరాజు వెళ్లి అభినందించారు. ఇదీ.. అప్పటి రాజకీయం. కానీ, నేడు మరీ దిగజారిపోతోంది. ఇది ఎవరికీ మంచిది కాదు!!

## రాజధానిలో వ్యాపార రంగం పుంజుకుంటుంది

**ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)**
**డైమండ్ జ్యువెలరీ షో రూమ్ ప్రారంభించిన ఎంపి కేశినేని చిన్ని, ఎమ్మెల్యే గద్దె**



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గత ఐదేళ్లుగా విజయవాడలో వ్యాపారస్తులు వ్యాపారం చేయటానికి ఆసక్తి చూపించలేదు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత రాజధాని ప్రాంతం విజయవాడలో వ్యాపారస్తులు వ్యాపారం చేయటానికి ముందడుగు వేస్తున్నారు.ఇది శు భపరిణామమని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. విజయవాడ బందర్ రోడ్డు లో శేష సాయి కళ్యాణ మండపం లో నూతనంగా ఏర్పాటు చేసిన బృహస్పతి ల్యాబ్ గ్రోన్ డైమండ్ జ్యువలరీ మెగా షోరూమ్ ను శనివారం ఎంపి కేశినేని శివనాథ్ , ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ తో కలిసి ప్రారంభించారు. ఆ తర్వాత జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం షోరూమ్ అధినేతలు శ్రీరాం సీతారామ్మూర్తి, శ్రీరాం జయరాముడు ఎంపి కేశినేని శివనాథ్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్పర్సన్ గద్దె అనురాధ, సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమా సతీమణి సుజాత పాల్గొన్నారు

## వాలీబాల్ టోర్నమెంట్ ను ప్రారంబించిన ఉయ్యూరు వెంకటేశ్వరరెడ్డి.

**రెడ్డిగూడెం అక్టోబర్ 26 (వార్తాప్రభ ప్రతినిధి)**:రెడ్డిగూడెం మండల పరిధిలోని అన్నేరావుపేట గ్రామ పంచాయతీలో అన్నేరావుపేట తండా వారు నిర్వహించు వాలీబాల్ టోర్నమెంట్ ను శనివారం సాయంత్రం తెలుగు యువత మండల మాజీ అధ్యక్షుడు ఉయ్యూరు వెంకటేశ్వరరెడ్డి (పెద్దబాబు) రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరిక దారుణ్యానికి ఉపయోగపడతాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి క్రీడలను విజయవంతంగా నిర్వహించేందుకు కమిటీ సభ్యులకు సహకారం అందించే దాతలు ముందుకు రావడం ఎంతో అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత విజయవాడ పార్లమెంటు నాయకులు పైడిమర్ల కిరణ్ కుమార్ రెడ్డి, టిడిపి నాయకులు చిట్టేటి కృష్ణ, నరెడ్ల బాలకృష్ణారెడ్డి, ఉయ్యూరు సుకుమార్ రెడ్డి, శ్యామల కోటిరెడ్డి, ప్రణయ్, మారగాని స్వామి, భరోతు నాగరాజు, మాన్సన్ తదితరులు పాల్గొన్నారు.



# విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గంలో రికార్డు స్థాయి సభ్యత్వాలే లక్ష్యం

● తెదేపా నాయకులకు చుక్కానిలా విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ ● విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో పేరాబత్తుల రమణకు మొదటి సభ్యత్వాన్ని ఇచ్చిన ఎంపి కేశినేని శివనాథ్



**విజయవాడ పశ్చిమ, అక్టోబర్ 26: (వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గంలో రికార్డ్ స్థాయి తెలుగుదేశం సభ్యత్వాలను నమోదు చేయాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) చెప్పారు. శనివారం విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 48 వ డివిజన్ లో డివిజన్ తెలుగుదేశం అధ్యక్షులు పేరాబత్తుల రమణ ఆధ్వర్యంలో జరిగిన తెలుగుదేశం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఎంపీ కేశినేని చిన్ని పాల్గొని మొదటి సభ్యత్వాన్ని పేరాబత్తుల రమణకు ఇచ్చి సభ్యత్వ కార్డును అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ శివనాథ్ మాట్లాడుతూ టిడిపి సభ్యత్వ నమోదు భారీగా చేసి పశ్చిమ నియోజకవర్గం టిడిపికి కంచుకోట అని నిరూపించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. టిడిపి సభ్యత్వం కలిగి ఉండటం ప్రజలు గౌరవంగా భావిస్తున్నారని ఆయన అన్నారు. తెలుగుదేశం సభ్యత్వం తీసుకునేందుకు స్వచ్ఛందంగా ప్రజలు ముందుకు వస్తున్నారని చెప్పారు. తెలుగుదేశం మాజీ ఎమ్మెల్సీ బుద్ద వెంకన్న మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గంలో భారీ స్థాయిలో సభ్యత్వ నమోదు జరిగేలా చూస్తామని చెప్పారు. 48 వ డివిజన్ తెలుగుదేశం అధ్యక్షులు పేరాబత్తుల రమణ మాట్లాడుతూ తమ డివిజన్లో రికార్డు స్థాయిలో తెలుగుదేశం సభ్యత్వాన్ని నమోదు చేసేందుకు కృషి చేస్తామని చెప్పారు. తమ డివిజన్లో మహిళలు, యువత పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వాన్ని తీసుకునేందుకు ముందుకు రావడం అభినందనీయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎం.ఎస్. బేగ్, యువ నాయకులు గురుమూర్తి, కాంద్రేగుల రవీంద్ర, 48వ డివిజన్ తెలుగుదేశం నాయకులు ఉప్పాడి రాము, పిల్లా వెంకన్న, ఎస్.కె సుభాని, ఎస్. కే. నాగూర్, అడ్డూరి శంకర్, తుపాకుల రామకృష్ణ , నెర్జి పోలయ్య, సగురుపిళ్ల వాసు, కరుణాకర్, ముచ్చిపల్లి శ్రీను, రాళ్లపూడి మాధవ, రాయన రాజా, పేరాబత్తుల వీరకుమార్, లింగిబెవర వాసు, ఎస్.కె నూర్మి ,మహిళా నాయకురాళ్ళు పేరాబత్తుల రాజేశ్వరి, దాసరి నాగమణి, లింగం వాణి, వీర్ల వెంకట రమణమ్మ తదితరులు పాల్గొన్నారు. కాగా తెలుగుదేశం సభ్యత్వ నమోదు ప్రారంభమైన సందర్భంగా పెద్ద సంఖ్యలో మహిళలు పార్టీ సభ్యత్వం తీసుకోవడం విశేషం.

# రికార్డ్ స్థాయిలో టిడిపి సభ్యత్వాలు నమోదు కావటం ఖాయం

**ఎంపి కేశినేని శివనాథ్ సెంట్రల్ లో సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం**
**తన సభ్యత్వాన్ని రెన్యువల్ చేసుకున్న ఎంపి కేశినేని శివనాథ్**





**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్రంలోని సమస్యలను పరిష్కారిస్తూ , రాష్ట్రాన్ని ప్రగతి పదంలో నడిపిస్తున్న టీడీపీ సభ్యత్వం తీసుకోవటానికి ప్రజలు ఎదురు చూస్తున్నారు. ఉమ్మడి కృష్ణ జిల్లాలోని నియోజకవర్గాల్లో రికార్డ్ స్థాయిలో అత్యధిక సభ్యత్వాలు సెంట్రల్ నియోజకవర్గంలో జరుగుతాయని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ ఆకాంక్షించారు. సెంట్రల్ నియోజకవర్గం లోని 58వ డివిజన్ పైపుల రోడ్డు సెంటరు సమీపంలోని వాంబే కాలనీ రోడ్డు నందు శనివారం జరిగిన తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంపి కేశినేని శివనాథ్ , ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వర రావు పాల్గొన్నారు. ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఎంపి కేశినేనిన శివనాథ్ (చిన్ని ), ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ప్రారంభించారు. సెంట్రల్ నియోజకవర్గంలో ఎంపి కేశినేని శివనాథ్ తన సభ్యత్వాన్ని రెన్యూవల్ చేసుకోగా ఎమ్మెల్యే బొండా ఉమా సభ్యత్వ కార్డ్ అందజేశారు. ఈ నియోజకవర్గంలో తొలి రెన్యువల్ సభ్యత్వంగా ఎమ్మెల్యే బొండా ఉమ నమోదు చేసుకోవడం జరిగింది...ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లాలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముందుగా సెంట్రల్ నియోజకవర్గానికే రావటం జరిగిందన్నారు. ఎమ్మెల్యే బొండా ఉమా ఆధ్వర్యంలో ఈ నియోజకవర్గంలో తనకి భారీ మెజార్టీ వచ్చిందన్నారు. . అలాగే ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కూడా కృష్ణ జిల్లాలోనే అత్యధిక సభ్యత్వ నమోదు సెంట్రల్ నుంచే జరగుతుందని భావిస్తున్నట్లు తెలిపారు. సెంట్రల్ నియోజకవర్గంలో తనకి, ఎమ్మెల్యే బొండా ఉమాకి ఎంత మెజార్టీ వచ్చిందో...ఆ స్థాయిలో సభ్యత్వ నమోదు జరగాలని ఆకాంక్షించారు. టీడీపీని మరింత బలోపేతం చేయటమే లక్ష్యంగా తెలుగు తమ్ముళ్లు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఆంధ్రల సంక్షేమం, తెలుగు జాతి ఉన్నతి, దేశ ప్రగతి కోసం పరితపించే నాయకుడు సీఎం చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. అంతకు ముందు ఎమ్మెల్యే బొండా ఉమా మాట్లాడుతూ టిడిపి సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రతి ఒక్కరూ సభ్యత్వ నమోదు చేయించాలన్నారు. సెంట్రల్ నియోజకవర్గంలో 70 వేల కి పైగా సభ్యత్వాలు నమోదు చేయించడమే లక్ష్యంగా కృషి చేయాలని నాయకులు, కార్యకర్తలకు సూచించడం జరిగింది... రాష్ట్ర టిడిపి కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తొలి సభ్యత్వాన్ని తీసుకొని టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించినట్లు వివరించారు, సభ్యత్వ నమోదు కార్యక్రమానికి సంబంధించి ఇప్పటికే డివిజన్ బూతు క్లస్టర్ ఇన్చార్జిలతో సమావేశాన్ని నిర్వహించి సభ్యత్వ నమోదు లక్ష్యంగా పని చేయాలని సూచించినట్లు చెప్పారు, అత్యాధునిక పద్ధతులు ఉపయోగించి నగదు రహితంగా క్యూఆర్ కోడ్ విధానం ద్వారా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టామని, టిడిపి రాష్ట్ర నాయకత్వం చెప్పేవరకు సభ్యత్వ నమోదు కార్యక్రమం కొనసాగుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జ్ పిరియా సోమేశ్వరరావు, మాజీ కార్పొరేటర్ పిరియా జగదాంబ, ఘంటా కృష్ణమోహన్ , సెక్రెటరీ మహమ్మద్ గౌస్, దాసరి ఉదయశ్రీ, అమర్నాథ్ గౌడ్, దాసరి కనకారావు, సుల్తానా, ఎస్.కె భాషా, సత్యనారాయణ, సూరి తదితరులు పాల్గొనడం జరిగింది..

# అమరావతి గ్రౌండ్స్ లో తెలుగుదేశం పార్టీ కనిగిరి నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం

● సభ్యత్వ నమోదు పై అవగాహన సమావేశం
● అనంతరం సభ్యత్వ నమోదు ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి





**కనిగిరి అక్టోబర్ 26 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం కనిగిరి పట్టణంలోని అమరావతి గ్రౌండ్స్ లో శనివారం శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు పై నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కేవలం గుర్తింపు మాత్రమే కాదని, ఒక కుటుంబానికే భరోసా వంటిదని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. సభ్యత్వ నమోదుపై పార్టీ శ్రేణులకు దిశ , నిర్దేశం చేస్తూ, తెలుగుదేశం పార్టీలో 100 రూపాయలతో సభ్యత్వం తీసుకుంటే రెండేళ్ల పాటు 2 లక్షల వరకు ప్రమాద బీమా సౌకర్యం ఉండేదని, ఇప్పుడు దానిని 5 లక్షల వరకు పొడిగించారని, కుటుంబ పెద్ద కు దురదృష్టవశాత్తు ఏదైనా ప్రమాదం జరిగితే వారి పిల్లలు చదువులు, ఉద్యోగాలు ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా అందిస్తుందన్నారు. లక్ష రూపాయలు చెల్లిస్తే శాశ్వత సభ్యత్వం ఉంటుందన్నారు. దేశంలో ఏ పార్టీకి లేని విధంగా కార్యకర్తలకు, పార్టీని నమ్మిన వారికి అండగా ఉండే విధంగా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చొరవ తీసుకున్నారన్నారు. పార్టీలో ఏమైనా పదవులు కావాలన్నా సభ్యత్వ నమోదు తప్పనిసరి అని తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కోరారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో గతంలో రాష్ట్రంలో కనిగిరి నియోజకవర్గం కు మంచి గుర్తింపు తీసుకువచ్చారని, అంతకుమించి ఈ ఏడాది కష్టపడి ఇంకా మంచి గుర్తింపు తీసుకురావాలి అని ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి కార్యకర్తలను ఉద్దేశించి అన్నారు. ఈ కార్యక్రమంలో కనిగిరి మండల పార్టీ అధ్యక్షులు తమ్మినేని శ్రీనివాసులు రెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్, రాష్ట్ర కార్యదర్శి దొడ్డ వెంకటసుబ్బారెడ్డి, రాచమల్ల శ్రీనివాసులు రెడ్డి, పిచ్చాలా శ్రీనివాసులు రెడ్డి, గుడిపాటి ఖాదర్, జంషీర్ , ఆరు మండలాల పార్టీ అధ్యక్షులు, తెలుగు మహిళలు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## జగ్గయ్యపేట సీఐగా పోలాకి వెంకటేశ్వర్లు బాధ్యతలు

**జగ్గయ్యపేట అక్టోబర్ 26 (వార్తప్రభ)**స్థానిక సీఐగా పోలాకి వెంకటేశ్వర్లు శని వారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. వెంకటేశ్వర్లు గతంలో విజయవాడ 2 టౌన్, 1 టౌన్ కమిషనర్ పీఆర్వోగా పనిచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జగ్గయ్యపేటపై అవగాహన ఉందని సమర్థవంతంగా విధులు నిర్వహిస్తానని చెప్పారు. అధికారులు, రాజకీయ నాయకులు, ప్రజలు సహకరించాలని కోరారు. ప్రజలకు ఏ అవసరం వచ్చినా నేరుగా తనని సంప్రదించవచ్చని అన్నారు.

## శ్రీ దుర్గమ్మ నిత్యాన్నదాన ట్రస్ట్ కి రూ 1 లక్ష విరాళం అందజేత



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఇంద్రకీలాద్రిపై శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో నిత్యం జరిగే అన్నదానం కినవభారతీ నగర్, గుంటూరుకు చెందిన టి శారద, శ్రీనివాస్ కుటుంబసభ్యులతో కలిసి శనివారం రూ లక్ష విరాళం అందించారు. శ్రీ అమ్మవారి దేవస్థానం నందు జరుగు అన్నదానం నిమిత్తం ఆలయ అధికారులనుఈవో కె ఎస్ రామరావు ని కలిసి రూ. 1,00,000/- లను విరాళంగా అందజేయగా ఈవో డోనార్ కార్డును అందజేశారు. అనంతరం వీరికి ఆలయ అధికారులు అమ్మవారి దర్శనం కల్పించి, వేదపండితులచే వేదార్వచనం కల్పించి, వీరికి అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదం మరియు చిత్రపటం అందజేశారు.

## మండల స్థాయిలో శిక్షణకు తగిన ఏర్పాట్లు చెయ్యాలి-కలెక్టర్



**మచిలీపట్నం అక్టోబర్ 26 (వార్తాప్రభ ప్రతినిధి)**జిల్లాలో నైపుణ్య గణనకు పటిష్టవంతమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారులు, గ్రామ వార్డు సచివాలయ అధికారులతో శనివారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించి, జిల్లాలోని ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలో నిర్వహించు నైపుణ్య గణనపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో నైపుణ్య గణన తొలుత పైలట్ ప్రాజెక్టుగా మంగళగిరిలో నిర్వహించారని, ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్నారని, అక్కడ నైపుణ్య గణనలో పనిచేసిన వారు మాస్టర్ ట్రైనర్లుగా జిల్లాలో మండల స్థాయిలో సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈనెల 29న మండల స్థాయిలో శిక్షణకు తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రతి ఇంటికి వెళ్లి డేటా సేకరించి, వారికి ఏ ఏ అర్హతలు ఉన్నాయి, ఏ శిక్షణ ఇస్తే వారికి ఉపాధి లభిస్తుందో ఆ విధంగా వారికి శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించడం ఈ కార్యక్రమం ఉద్దేశం అన్నారు. ఇందుకోసం మొబైల్ యాప్ డిజైన్ చేశారని, దీని అనుసరించి డేటా సేకరించవలసి ఉంటుందన్నారు. సేకరించిన డేటా విశ్లేషించి ఉపాధి శిక్షణ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. జాయింట్ కలెక్టర్ ఈ కార్యక్రమం అమలు నోడల్ అధికారిగా ఉంటారని, ఈ కార్యక్రమాన్ని సీరియస్ గా తీసుకోవాలని, పటిష్టవంతంగా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ నరేష్ కుమార్, గ్రామ వార్డు సచివాలయాల జిల్లా కోఆర్డినేటర్ రవికాంత్ పాల్గొన్నారు

## జర్నలిస్టులకు వెంటనే ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

**వైసీపీ రాష్ట్ర కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ డిమాండ్**



**విజయవాడ పశ్చిమ, అక్టోబర్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రతినిత్యం ప్రజలకు- ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ సమాజ హితంకోసం పని చేసే జర్నలిస్టులకు వెంటనే ఇళ్ల స్థలాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వైసిపి రాష్ట్ర కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గతంలో జగనన్న ప్రభుత్వంలో జర్నలిస్టులకు ఒక్కొక్కరికి మూడు సెంట్లు ఇళ్ల స్థలాన్ని కేటాయిస్తూ మంత్రివర్గ సమావేశంలో తీర్మానించడం జరిగిందని పేర్కొన్నారు. అయితే కూటమి ప్రభుత్వంలో ఇంతవరకు జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయించే విషయంలో కదలిక లేకపోవడం బాధాకరమని ఆకుల శ్రీనివాస్ పేర్కొన్నారు. ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడే పత్రికా రంగంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ప్రజా సంక్షేమం కోసం రేయింబగళ్ళు చేస్తున్న కృషికి కనీస గుర్తింపుగా వారికి ఇళ్ల స్థలాలను కేటాయించడం రాష్ట్ర ప్రభుత్వ కనీస బాధ్యత అని ఆకుల శ్రీనివాస్ అభిప్రాయపడ్డారు. ఈ దిశగా వెంటనే రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## రోడ్డు ప్రమాదంలో మృతునికి కుటుంబానికి రూ 25 లక్షలు ఎక్సగ్రేషియా ఇవ్వాలి

**మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బుడ్డే రాజు డిమాండ్**



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విధి నిర్వహణ చేస్తు రోడ్డు ప్రమాదంలో మరణించిన శానిటేషన్ వర్కర్ ధారా ప్రశాంత్ కుటుంబానికి 25 లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని ఏఐటియుసి నాయకులు డిమాండ్ చేశారు.శనివారం ఉదయం చనుమోలు వెంకట్రావు ఫ్లై ఓవర్ మిల్క్ ప్రాజెక్టు ఏరియాలో పారిశుధ్య పనులు నిర్వహిస్తున్న ఆప్కాస్ కాంటాక్ట్ కార్మికుడు దారా ప్రశాంత్ ను వేగంగా వచ్చిన లారీ ఢీకొట్టడంతో మరణించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి బుడ్డె రాజా మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో మున్సిపల్ కార్మికులు వరుసపెట్టి మరణించడం బాధాకరమని ముఖ్యమైన ఫ్లై ఓవర్లు ప్రధానమైన రోడ్లపై విధులు నిర్వహిస్తున్న కార్మికులకి మున్సిపల్ శాఖ అధికారులు సరైన రక్షణ ఏర్పాట్లు చేయకపోవడం బాధాకరమని తెలిపారు. ఈ నెలలోనే ఒక మహిళ మరణించారని ముగ్గురు వర్కర్లు గాయపడ్డారని, వారి కుటుంబానికి 25 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

# ప్రజా వైద్యశాల ఎమ్ డి డాక్టర్ శ్రావణ కుమార్ సేవలు అనితర సాధ్యం

● విజయవాడ నగర మేయర్ శ్రీమతి రాయన భాగ్యలక్ష్మి



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 26 : (వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రజా వైద్యశాల ఎమ్ డి డాక్టర్ శ్రావణ కుమార్ సేవలు అనితర సాధ్యమని, ఆయన సేవలు స్వచ్ఛంద సంస్థలు ఆదర్శనీయంగా తీసుకోవాలని విజయవాడ నగర మేయర్ శ్రీమతి రాయన భాగ్యలక్ష్మి పిలుపునిచ్చారు. వైద్య వృత్తిలో 13 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజా వైద్యశాల ఎమ్ డి డాక్టర్ శ్రావణ కుమార్ శనివారం బుడమేరు వారియర్స్ పేరుతో అన్ని రకాలుగా వరద బాధితులకు సేవలు అందించిన 580 మందికి సత్కారం, ప్రశంసపత్రాలు అందించారు. పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని కలరా ఆసుపత్రి సమీపంలోని ఎస్ వి కన్వెన్షన్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.రాజకీయాలకు అతీతంగా జరిగిన ఈ కార్యక్రమంలో



విశిష్ట అతిథులుగా వార్తా ప్రభ దినపత్రిక సంపాదకులు, ఏ పీ ఎమ్ పీఏ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు,ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్,తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిఎం.ఎస్ బేగ్,నగర సీపీఐ కార్యదర్శిజీ.కోటేశ్వరరావు,వైసీపీ నాయకులుపోతిన మహేష్,జనసేన నాయకులుబాడిత శంకర్, పాల్గొన్న ఈ కార్యక్రమంలో తొలుతవిజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఇంచార్జ్ మెడికల్ , హెల్త్ ఆఫీసర్ సురేష్ బాబు , బాబు శ్రీనివాసన్ ,టూటౌన్ పోలీస్ స్టేషన్ సి.ఐ, కొండలరావు చేతులు మీదుగా జ్యోతి ప్రజ్వలన చేశారు .చిన్నారుల



సంప్రదాయం సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అమరావతి జే.ఎ.సి చైర్మన్ బొప్పరాజు వేంకటేశ్వరరావు, రైల్వే సివిల్ డిఫెన్స్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ బృందం, ప్రముఖ లేడీ యాంకర్ చంద్రిక, పొలిటికల్ యాంకార్ కత్తెర ప్రదీప్ పాల్గొన్న ఈ కార్యక్రమంలో 82 స్వచ్ఛంద సేవా సంస్థలు, 580 మంది సేవా తత్పరులు, 15 మంది హైకోర్టు అడ్వొకేట్స్, ప్రజావైద్యశాల సిబ్బంది, ఆంధ్రనాట్యం రాయన శ్రీనివాస్ బృందం, కూచిపూడి కుమారి అపర్ణ , డీ.టీ.ఎస్ ఆనంద్,కన్స్యూమర్ ప్రొటెక్షన్ టీం ప్రెసిడెంట్ రూప్ నాథ్ మరియు వారి టీం తదితరులు అందరినీ సత్కరించారు. గతంలో కరోనా మహమ్మారి విజృంభించినప్పుడు కూడా ప్రాణాలు ఫణంగా పెట్టిన కరోనా ఫ్రెంట్ వారియర్స్ ని గుర్తించి సత్కరించిన సందర్భం గుర్తు చేసుకొని వక్తలు అందరూ డాక్టర్ శ్రవణం కుమార్ కి ప్రశంసించారు.

## కైకలూరు నియోజకవర్గం లో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం.



**కైకలూరు అక్టోబర్ 26(వార్తా ప్రభ)** జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు ఈరోజు ఏలూరు జిల్లా, కైకలూరు నియోజకవర్గం, కైకలూరు పట్టణంలో నియోజవర్గ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు మరియు మండల పార్టీ అధ్యక్షుడు పి త్రి నాథరాజు ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం,స్థానిక తాలూకా ఆఫీస్ సెంటర్లో ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వడ్డీ సాధికారిక కన్వీనర్ బలే యేసు రాజు,మాజీ మండల ఉపాధ్యక్షుడు ఎం ఏ రహీం, పట్టణ అధ్యక్షుడు మొహమ్మద్ జానీ,జిల్లా కార్యనిర్వ కార్యదర్శి పోలవరపు లక్ష్మీరాణి,మండల పార్టీ ఉపాధ్యక్షుడు మహమ్మద్ ఉస్మాన్,మాజీ ఎంపిటిసి మెడికల్ షాప్ కృష్ణ,మాజీ ఎంపీటీసీ డోకల శ్రీనివాస్,పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు పడమట వాసు, వాసురాజు కృష్ణంరాజు,బూత్ కన్వీనర్ లక్కింశెట్టి మోహన్, భాజాని ఖాన్,అభి భాష తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారత లక్ష్యంగా మెప్మా అర్బన్ మార్కెట్



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మహిళా సాధికారతే లక్ష్యంగా స్వయం సహాయక సంఘాల మహిళలు తయారుచేసిన ఉత్పత్తులను ప్రదర్శన మరియు అమ్మకానికి జింఖానా గ్రౌండ్స్ వద్ద గల అనుగ్రహ దేవి గుడి వద్ద, పటమట రైతు బజార్ వద్ద విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో మెప్మా అర్బన్ మార్కెట్ను యు సి డి విభాగం వారు ఏర్పాటు చేశారు. ఈ మెప్మా అర్బన్ మార్కెట్లో స్వయం సహాయక బృందం మహిళలందరూ తాము తయారుచేసిన ఉత్పత్తులను ప్రదర్శించటమే కాకుండా ఉత్సాహభరితంగా అమ్మకాలు చేశారు. ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు ఏర్పాటు చేస్తున్న మెప్మా అర్బన్ మార్కెట్ ద్వారా మహిళా సాధికారతమే కాకుండా మహిళలకు ఆర్థికంగా స్థిరపడే అవకాశాన్ని కల్పిస్తున్నట్లుగా విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. శనివారం నిర్వహించిన మెప్మా అర్బన్ మార్కెట్లో ఇంచార్జ్ పి వో యు సి డి మరియు జాయింట్ డైరెక్టర్ అమృత్ డాక్టర్లత, యు సి డి సిబ్బంది తదితరులు సందర్శించారు.

## కొత్తపేటలో నిత్యం ట్రాఫిక్‌కి అంతరాయం

● యేళ్ళు త్వరపడిన కొత్తపేట ట్రాఫిక్ రాద్ధాంతాన్ని ఓ కొలిక్కి తీసుకురాలేకపోతున్న ట్రాఫిక్ పోలీసులు....

● పొద్దెక్కే సమయాన ట్రాఫిక్ విధులను మందకోడిగా నిర్వహిస్తున్న ఈస్ట్ ట్రాఫిక్ పోలీసులు.....

**గుంటూరు అక్టోబర్ 26 ( వార్తాప్రభ ప్రతినిధి ):–** గుంటూరు ఈస్ట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల పాత బస్టాండ్ ఏరియా నుంచి కొత్తపేట వైపు వెళ్ళే మెయిన్ రోడ్డులో అత్యాధునిక వైద్య సదుపాయాలు మిక్కిలిగా ఉండుట చేత విధి ధిక్కరించి ఆయా రోగాలు పాలైన వారు ఆరోగ్య సంరక్షణ కోసం కొత్తపేటలో ఉన్న ఆయా వైద్య శాలలకు వెళ్ళే నిమిత్తమై రోడ్డు పక్కన తోపుడు బండ్లు పై ఆయా పండ్లను విక్రయించే వర్తకులు మీతి మీరి రోడ్డు పైకి చొచ్చుకు రావడంతో పాటుగా ఆటోవాలాలు మరియు ద్విచక్ర వాహనదారులు నడి రోడ్డుపైనే ఎక్కడబడితే అక్కడ ఇష్టానుసారంగా నిలుపుదల చేయటం... అలాగే అన్నా శ్రీనివాసరావు కళ్యాణ మంటపం రోడ్డు అనగా అరవై అడుగుల రోడ్డు నందు ఘుమఘుమలాడే మసాలా హొటల్స్ హద్దు మీరి నిర్వాహణ మూలంగా వెరసి కొత్తపేట సముదాయంలోకి రాకపోకలు మెండుగా ఉండుటచేత నిత్యకళ్యాణం పచ్చ తోరణం తలపించే ధోరణిలో కొత్తపేటలో నడిపొద్దు వేళయందు ఎల్లకాలం నుండి తిరునాళ్ళు తలపించే విధంగా రద్దీ మిక్కిలిగా ఉండుట చేత ట్రాఫిక్ కి తరచుగా అంతయం ఏర్పడి బారులు తీరి స్తంభిస్తుండడంతో ట్రాఫిక్ లో ఇరుక్కుపోయిన రోగులు ఎటు వెళ్ళాలో అర్థంగాక కాలుష్యం బారినపడి కళ్ళు మంటలు పుట్టడంతో పాటు శ్వాసాడక ఉక్కిరిబిక్కిరి అవుతూ భగవంతుడా ఇదేం కర్మరా నాయనా... అసలే ఆరోగ్యం సహకరించడంలేదు యాలపొట్టున డాక్టర్ దగ్గరకు వెళ్ళి వైద్యం చెయ్యించు కొందామంటే దారంతయి మూసుకుపోయి ఎటూ కదలటానికి వీల్లేకుండా అణుఅనువునా ట్రాఫిక్ అంతరాయ అగచాట్లు వెంటాడుతుండటంతో ఇదెక్కడి పెడంటూ నీరు కారిన బిక్క మొఖాలతో ఉసూరు మంటూ కొనవూపిరి ప్రాణాలు గాలిలో కలిసి పోతాయోనన్న భయాందోళనతో కన్నీరు మున్నీరౌతూ దేవుడా నీవే శరణమైయా అని నెత్తి నోరు కొట్టుకొంటూ చెమ్మగల్లిన కళ్ళతో గగ్గోలు పెడుతూ ఆపసోపాలు పెడుతున్న దుస్థితి వర్ణనాతీతం. కొత్తపేట పరిధిలో నెలకొని ఉన్న ట్రాఫిక్ సమస్య పట్ల సంబంధిత ట్రాఫిక్ పోలీస్ స్టేషన్



అయిన ఈస్ట్ ట్రాఫిక్ పోలీసులు మానవీయ కోణంలో స్పందించి ప్రజా సుఖశాంతి రవాణాయే ట్రాఫిక్ పోలీస్ కర్తవ్యమట్లుగా కొత్తపేట సముదాయం పై దృష్టి చాలించి ట్రాఫిక్ పోలీసులు ఏ విధులు నిర్వర్తించిన మూన్నాళ్ళ ముచ్చటే అన్న విధానాన్ని ఆమడ దూరంలో పెట్టి నిరంతరం ప్రజా రాకపోకలకు ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా ప్రజలు మెప్పుపొందే విధంగా ట్రాఫిక్ పోలీసులకు అవకాశం ఉన్న మేరకు ఒత్తిళ్ళకు తల వంచకుండా ట్రాఫిక్ సులువుగా సాగేందుకు నిర్మొహమాటంగా కట్టుదిట్టమైన శాశ్వత పరిష్కార మార్గమే దిశగా రోగులకు విముక్తి కలిగించే రీతిలో విశేష కృషి చేసి ఇకనుంచి కొత్తపేట ఏరియాలో రాకపోకలకు ఎలాంటి ఢోకా లేదన్నట్లుగా భరోసానిచ్చే ట్రాఫిక్ క్రమబద్దీకరణ విధులను ఛాయశక్తులా నిర్వర్తించి రోగులు ప్రాణాలకు ఊతం ఇచ్చినవారౌతారని రుగ్మతలు అభ్యసిస్తున్నారు.

## అధికారుల సంయుక్త పరిశీలన తో ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం

● విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలు



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఇంజనీరింగ్, ప్రజారోగ్యం, పట్టణ ప్రణాళిక అధికారులు సమన్వయంతో సంయుక్త పరిశీలన చేస్తేనే ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కారం అవుతాయని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. శనివారం ఉదయం శాఖాధిపతులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి కమిషనర్ ఆదేశాలు ఇచ్చారు. శాఖధిపతుల సమన్వయంతో ప్రతిరోజు సంయుక్త పరిశీలన చేయడం వల్ల వ్యర్థాలు, సి అండ్ డి వేస్ట్, తొలగించుట, త్రాగునీటి పైప్లైన్ల మరమ్మతులు మరియు ప్రజలు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలు సత్వరమే పరిష్కరించవచ్చని అన్నారు.అలాగే ప్రతి సచివాలయం పరిధిలో కూడా పట్టణ ప్రణాళిక సానిటరీ మరియు ఎమినిటీస్ సెక్రటరీలు ప్రతిరోజు సంయుక్త పరిశీలన చేసి ప్రజల సమస్యలను నిరంతరం పర్యవేక్షిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.

## మెప్మా అర్బన్ మార్కెట్ కు ప్రజల్లో ఆదరణ



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 26 (వార్తా ప్రభ ప్రతినిధి):–** పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల సభ్యులు స్వయంగా తయారు చేసిన ఉత్పత్తులను ఇబ్రహీంపట్నంలో శుక్ర, శనివారాల్లో ప్రదర్శించారు. ఈ అర్బన్ మార్కెట్ లో కళంకారి, రోల్డ్ గోల్డ్, పిండి పదార్థాలు, కొండపల్లి బొమ్మలు మొదలైనవి ప్రదర్శించి విక్రయాలు జరిపారు. ఈ అర్బన్ మార్కెట్ కు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. శనివారం మార్కెట్ ను కమిషనర్ పి.శ్రీనివాసరావు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య, కౌన్సిలర్ లు చెన్నుబోయిన చిట్టిబాబు, చనమోలు నారాయణ తదితరులు సందర్శించారు. కార్యక్రమంలో మెప్మా సీఎంఎం పి.వి.శ్రీధర్, సీవో వెంకయ్య, వెంకట నరసమ్మ, ఆర్పీలు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## పి ఎస్ ఆర్ కళాశాల సి.ఏ.ఐ విభాగం వారు నూతనంగా ఏఐఐఎం క్లబ్ 2024 ప్రారంభం

**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జున రావు కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (అటానమస్)లోనికొత్తపేటలోని పొట్టి శ్రీరాములు ఇంజనీరింగ్ కళాశాల విభాగం ఆధ్వర్యంలో ( ఆర్టిఫిషియల్ ఇంటలిజన్స్ ఇన్నో మైన్డ్స్ )ఏఐఐఎం క్లబ్ 2024,కళాశాల సి.ఏ.ఐ విభాగం వారు ఏ.ఐ.ఐ.ఎం క్లబ్ 2024ను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డాక్టర్ బి.వి.సుబ్బారావు , ఐ టి ప్రొఫెసర్ మరియు హెడ్, మిస్టర్. బి. రాజేష్,సీనియర్ సాఫ్ట్వేర్ ఇంజనీర్ మకోనిస్ సాఫ్ట్వేర్ ప్రైవేట్ లిమిటెడ్, బెంగుళూరులో లీడ్ అండ్ సొల్యూషన్ఆర్కిటెక్ట్, మాట్లాడుతూ ఏఐ (ఏ 1) ప్రాముఖ్యత, (ఏ 1) వలన భవిష్యత్తులో జరిగే మార్పులు మరియు వాటిని అనుసరించడానికిచేపట్టాల్సిన చర్యలు గురించి మాట్లాడడం జరిగింది. ఎక్కడెక్కడ ఏఐ (ఏ 1) అడ్వాన్స్ టూల్స్ను ఉపయోగిస్తారో వాటినివిద్యార్థులకు తెలియజేశారు. ఏఐ మీద ప్రాజెక్ట్ ఎలా చేయాలో విద్యార్థులకు అవగాహన తెచ్చారు.ఈ సందర్భంగా కళాశాల సెక్రెటరీ మరియు కరస్పాండెంట్ చిట్టా అమర్ సుధీర్ , ట్రెజరర్



కాజారాఘవయ్య , ప్రిన్సిపల్ డాక్టర్ పతాంజలి శాస్త్రి మాట్లాడుతూ విద్యార్థుల సామాజిక సంబంధిత నైపుణ్యాలనుఅవగాహన కల్పించడం కోసం ఈ ప్రదర్శన నిర్వహించినట్లు తెలిపారు.సి.ఏ.ఐ. విభాగాధిపతి డాక్టర్ వి. షణ్ముఖరావు మాట్లాడుతూ విద్యార్థులకు ఏఐఐఎం క్లబ్ ద్వారా ఎటువంటిప్రాజెక్టులను అభివృద్ధి చేయగలరని మరియు దాని యొక్క ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలోసి.ఏ.ఐ. అధ్యాపకులు మరియు విధ్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు నైపుణ్యాలకు మెరుగు పెడితేనే విజయావకాశాలు

● హిందూ హైస్కూల్స్ కమిటీ విద్యా సంస్థలు ఏ ఓ డాక్టర్ వీ నారాయణరావు



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విద్యార్థులు తమలోని నైపుణ్యాలకు మెరుగు పెడితేనే అద్భుతమైన విజయావకాశాలు లభిస్తాయని హిందూహైస్కూల్స్ కమిటీ విద్యాసంస్థల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వీ నారాయణరావు అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల ప్లేస్మెంట్ అండ్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో హెచ్ఆర్ కాంక్లేవ్ పేరుతో అవగాహనా సదస్సును శనివారం ఆ కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సదస్సును ప్రారంభించిన డాక్టర్ నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థులు చదువులు పూర్తవ్వకుండానే ఉపాధి అవకాశాలు పొందుతున్నారన్నారు. అయితే మంచి అవకాశాలను పొందటానికి ఇంటర్వ్యూల్లో మరింత రాణించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులకు విద్యార్హతలే కాకుండా తమలో ఉన్న నైపుణ్యాలకు పదును పెట్టాలన్నారు. అలాగే కంపెనీలు తమ ఉద్యోగులు నుంచి ఏమి ఆశిస్తాయో తెలుసుకొని ఆ విధమైన ప్రతిభాపాటవాలను పెంపొందించుకోవాలన్నారు. ఆ విధమైన అంశాలను తెలుసుకోవటానికి, అందులో రాణించేందుకు ఈ విధమైన కార్యక్రమాలు దోహద పడతాయని చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీ కృష్ణవేణి మాట్లాడుతూ విద్యార్థులను నిరంతరం వారివారి రంగాల్లో రాణించేందుకు వీలుగా కళాశాల పలు కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వివిధ కంపెనీలకు చెందిన హెచ్ఆర్లు భరత్కుమార్, సంతోష్, మనసదర్శన్ ఛటర్జీ, అబ్దుల్ హకీమ్మొహ్మద్, సింధుచంద్ర తదితరులు మాట్లాడుతూ మారుతున్న కాలానుగుణంగా విద్యార్థులు తమతమ రంగాల్లో చోటు చేసుకుంటున్న మార్పులను, ఆవిష్కరణలను తెలుసుకొని వాటిపై పట్టు సాధించాలన్నారు. సృజనాత్మకత ఉన్న ప్రతి ఒక్కరూ ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకుంటారని వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, పీఎల్ రమేష్, పీజీ డైరెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేష్, ప్లేస్మెంట్ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అంతే కదూ!!



సూర్యోదయమైతేనేజి
పారిపోవును చీకట్లు
గుండె ధైర్యముంటేనే
తలవంచును ఇక్కట్లు
క్రమశిక్షణ ఉంటేనే
బాగుపడును జీవితాలు
పుస్తకాలు పఠిస్తేనే
ఉల్లసించును హృదయాలు
సాహసం చేస్తేనే
సాధ్యమగును విజయాలు
కష్టాన్ని నమ్మితేనే
వరించును సత్ఫలితాలు
శత్రుత్వం జయిస్తేనే
చెలిమి పూలు పూసేది
క్షమాగుణం చాటితేనే
ఏక కుటుంబమయ్యేది

**-గద్వాల సోమన్న,**
9966414580

## టిడిపి శాశ్వత సభ్యత్వాన్ని తీసుకున్న వసంత

● వైసీపీ సభ్యత్వ ప్రక్రియే లేదని విమర్శ

● తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదును ప్రారంభించిన శాసనసభ్యులు కృష్ణ ప్రసాద్



**విజయవాడ రూరల్ అక్టోబర్ 26 (వార్తా ప్రభ ప్రతినిధి):–** విజయవాడ రూరల్ మండలంలోని గొల్లపూడిలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ శనివారం ప్రారంభించారు. అనంతరం స్వయంగా టీడీపీ సభ్యత్వ నమోదుకు ఆన్ లైన్ ప్రక్రియ ద్వారా రూ.1 లక్ష రూపాయలు చెల్లించి తెలుగుదేశం పార్టీలో శాశ్వత సభ్యత్వాన్ని తీసుకున్నారు.తొలుత గొల్లపూడి వన్ సెంటర్లో అన్న ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. అనంతరం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు.మైలవరం నియోజకవర్గంలో పలువురు ముఖ్య నాయకుల సభ్యత్వాలను ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ స్వయంగా నమోదు చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వీడియోకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా సభ్యత్వ నమోదు ప్రారంభం సందర్భంగా శాశ్వత సభ్యత్వం తీసుకోవడం సంతోషంగా ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ ఈ రాష్ట్రానికి, రాష్ట్ర ప్రజలకు ఎప్పటికీ అవసరం అని.దార్శనికులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఏపీ పురోగమిస్తుందన్నారు. మైలవరం



నియోజకవర్గ ప్రజలంతా తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇచ్చి సభ్యత్వం తీసుకోవాలని కోరారు. వంద రూపాయలు చెల్లించి తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకుంటే 5 లక్షల రూపాయల ప్రమాద బీమా సౌకర్యం, విద్య, వైద్య, ఉపాధి కోసం సాయం అందించనుంది తెలుగుదేశం పార్టీ. మైలవరం నియోజకవర్గంలో గతంలో ఉన్న సభ్యత్వాలు కంటే రికార్డు స్థాయిలో ఈసారి టీడీపీ సభ్యత్వాలు నమోదు చేయిస్తామని తెలిపారు.తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు అంతా ఉద్యమస్ఫూర్తితో సభ్యత్వాలు నమోదు చేసుకోవాలి. అందరితో నమోదు చేయించాలి." అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎంపీ

**శింగనమల: అక్టోబర్ 26 (వార్తాప్రభ ప్రతినిధి)**శింగనమల మండలం నాయనపల్లి క్రాస్ వద్ద కారు లారీ ఢీకొన్న సంఘటనలో ఇస్కాన్ కు చెందిన ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందడం చాలా బాధకరమని హిందూపురం పార్లమెంటు సభ్యులు బి.కే పార్థసారథి తెలిపారు. దైవ బోధనకు వెళ్ళి తిరిగి వస్తుండగా ఈ రోడ్డు ప్రమాదం జరగడం చాలా బాధకరమని తెలిపారు. వారి మృతిపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి పవిత్రమైన ఆత్మలకు శాంతి చేకూర్చాలని ఆ శ్రీకృష్ణ పరమాత్ముడిని వేడుకుంటున్నట్లు తెలిపారు.

# పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ఏ.ఆర్. గ్రౌండ్స్ లోరెండు రోజుల పాటు ఓపెన్ హౌస్ కార్యక్రమం.








**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**దేశ రక్షణ, అంతర్గత పరిరక్షణ, శాంతి భద్రతల పరిరక్షణ మరియు ప్రజా శాంతి భద్రతల పరిరక్షణ కోసం అరాచక శక్తుల అణచివేసే క్రమంలో విధి నిర్వహణలో అశువులు బాసిన అమర పోలీసు వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా వారి త్యాగనిరతికి చిహ్నంగా వారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ విధి నిర్వహణలో పోలీసు వారు చేసిన త్యాగాలను గుర్తు చేసుకుంటూ సమాజ సేవలో ధైర్యసాహసాలు ప్రదర్శించి వారి ప్రాణాలను త్యాగం చేసిన పోలీసు అమర వీరుల అత్యున్నత త్యాగనిరతికి శ్రద్ధాంజలి ఘటిస్తూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21వ తేదీన “పోలీసు అమర వీరుల సంస్మరణ దినం” జరుపుకోవడం జరుగుతోంది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డి.జి.పి. సి.హెచ్.ద్వారకాతిరుమల రావు, ఆదేశాల మేరకు ఈ నెల 21వ తేదీ నుండి 31వ తేదీ వరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ దినోత్సవాలను వివిధ అంశాలపై రూపొందించిన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.పోలీస్ అమరవీరుల సంస్కరణ దినం వారోత్సవాలలో భాగంగాఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమీషనరేట్ పరిధిలోని సిటీ ఆర్మ్ డ్ రిజర్వ్ గ్రౌండ్ నందు 26వ తేదీ నుండి 27వ తేదీ వరకు రెండు రోజులు పాటు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది.శనివారం ఎన్.టి.ఆర్.జిల్లా నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ముఖ్యఅతిదిగా విచ్చేసి పావురాలను, బెలూన్లను ఎగరవేసి ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ..... అక్టోబర్ 21వ తేదీకి ఒక ప్రత్యేక ప్రాధాన్యత ఉందని, విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమర వీరులను గుర్తు చేసుకుంటూ ప్రతి సంవత్సరం పోలీస్ అమరవీరుల వారోత్స వాలను నిర్వహించడం జరుగుతుందని, ఈ రోజు రాష్ట్ర పోలీస్ శాఖ తరుపున, సిటీ పోలీశాఖ తరుపు న ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని ఆర్మ్డ్ రిజర్వ్ గ్రౌండ్ నందు నిర్వహించడం జరిగిందని, ఈ ఓపెన్ హౌస్ యొక్క ముఖ్యఉద్దేశ్యం ఏమిటంటే పోలీస్ శాఖలో అధునిక పద్ధతిలో ఉపయోగిస్తున్న ఆయుధాలు, సైబర్ క్రైమ్ నేరాలను ఏవిధంగా చేదిస్తున్నాము. తీవ్రవాదులు, మావోయిస్ట్ లను ఎదుర్కొనుటలో ఏవిధమైన సాధనాలు, అయుధాలను పోలీసు వారు ఉపయోగించి ముందుకు వెళ్ళుతున్నాము అనేది సమాజంలోని ప్రజలకు, యువతకు, విద్యార్థులకు తెలియజేసి అవగాహన కలిగించడం జరుగుతుందని, ఓపెన్ హౌస్ కింద పోలీసు ఆయుధాలు, వాహనాలను ప్రదర్శించడం జరుగుతుందని, ఆక్టోపస్ దేశంలోనే ప్రధాన కమాండో టీం గా మనకు ఉందని, ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్ ఆయుధాలను కూడా నేడు ప్రదర్శనలో ఉంచడం జరిగిందని, సిటీ సెక్యూరిటీ వింగ్ కు సంబంధించిన పరికరాలు, ఫింగర్ ప్రింట్ బ్యూరో విధానాన్ని వివరించడం జరుగుతుందని, పోలీసుల పని తీరు, ఆయుధాల గురించి విద్యార్దులకు అవగాహన కలిగిస్తున్నాం ,నేరం జరిగిన చోట ఫింగర్ ప్రింట్ , ఇతర సాక్ష్యాలు ఎంతో కీలకం.. పోలీసులు ఎలా సేకరిస్తారో, క్రైం సీన్ లో పోలీసింగ్ ఎలా ఉంటుందో వివరించడం జరుగుతుంది. సైబర్ నేరాలపై ప్రత్యేకంగా చైతన్యం తీసుకువచ్చే విధంగా పలు అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగు తుంది. వాటర్ కెనాన్, వజ్రా, ఫైర్ వాహనాల పని తీరుని ప్రదర్శించడం, మొబైల్ కమాండ్ కంట్రోల్ రూం పని తీరు కూడా అందరికీ వివరించడం, ఈ ఓపెన్ హౌస్ ద్వారా పోలీసు విభాగాల్లో సిబ్బంది పని తీరును అందరికీ తెలియపరిచడం వలన పోలీసు శాఖ ఏవిధంగా పని చేస్తుందీ, పని తీరు ఎలా ఉంటుందో భావితరాలకు వివరించడం జరుగుతుందని, ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమం రెండు రోజులు నిర్వహించడం జరుగుతుందని కావు నా అందురు వీక్షించవచ్చు అని పత్రికా ముఖంగా తెలిపారు. సిటీ ఆర్మ్ రిజర్వ్ గ్రౌండ్లో ఏర్పాటుచేసిన ఓపెన్ హౌస్ లో ఆక్టోపస్ బృందాలు ఉపయోగించు సాధనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి, బి.డి. (బాంబ్ నిర్వీర్యం) బృందాలు, డాగ్ స్క్వాడ్, డ్రోన్ కెమెరాలు, బాడీ వాన్ కెమెరాలు, వివిధ రకాల ఆయుధాల పనితీరు, ఎన్.డి. ఆర్.ఎఫ్.,, ఏ.పి.ఎస్.డి.ఆర్.ఎఫ్., సిటీ సెక్యూరిటీ వింగ్, కమ్యునికేషన్, సైబర్ క్రైమ్, క్రైమ్ స్పాట్, ట్రాఫిక్ గురించి మరియు వాటర్ కెనాన్, వజ్ర, ఫలకాన్ తదితర వాహనాల పాత్ర మరియు పని తీరు గురించి పాఠశాల మరియు కళాశాలల విద్యార్ధులకు సిబ్బందితో సమగ్రంగా వివరించి, అవగాహన కలిగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాగ్ షో ప్రత్యేక ఆకర్షణగా నిలిచి విద్యార్థులను అలరిం చింది.ఈ కార్యక్రమానికి నగర పోలీస్ కమీషనర్ గరితోపాటు డి.సి.పి.లు గౌతమి షాలి, తిరుమలేశ్వర రెడ్డి , కృష్ణమూర్తి నాయుడు , సి. ఎస్.డబ్ల్యూ. డి.సి.పి.లు ఏ.బి.టి.ఎస్. ఉదయ రాణి , ఎస్.వి.డి.ప్రసాద్ , ఏ.డి.సి.పి.లు ఏ.సి.పి. లు, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఎస్.ఐ.లు, ఆర్.ఎస్.ఐలు, సిబ్బంది మరియు వివిధ పాఠశాలల మరియు కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపీ వైద్యం వికటించి బాలిక మృతి

● ప్రజల ప్రాణాల ఖరీదు ధనమేనా? ● వరుస ఘటనలకు కారకుడు అవుతున్న ఆర్ఎంపి వైద్యుడు ● పట్టించుకోని ప్రభుత్వం అధికార యంత్రాంగం



**తొర్రూరు అక్టోబర్ 26(వార్తా ప్రభ)** మండలంలోని హరిపిరాల గ్రామంలో ఆర్ఎంపి వైద్యుని వైద్యం వికటించి బాలిక మృతి చెందినఘటన చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే సూర్యపేట జిల్లా తుంగతుర్తి మండలం ఏనుగంటి తండా బానోత్ ఐశ్వర్య (16) తండ్రి రమేష్ అను బాలిక తొర్రూరు డివిజన్ పరిధిలోని చౌళ్ల తండలోనీ తన అమ్మమ్మ ఇంటి దగ్గర ఉంటూ పక్కనే ఉన్న రావులపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తుంది. గత పది రోజుల క్రితం ఆమెకు జ్వరం రావడం వలన ఆమెను వెలిశాల గ్రామంలోని ప్రధమ చికిత్స వైద్యం చేపించారు. అయినా జ్వరం నయం కాకపోవడంతో శనివారం రోజున కడుపునొప్పి రావడంతో పక్కనే ఉన్న హరిపిరాల గ్రామంలోని సారయ్య అనే ఆర్ఎంపి వైద్యుని వద్ద చూపించారు. అతడు సెలైన్ ఎక్కించి ఇంజక్షన్లు వేశాడు. వెంటనే ఆమె కు కడుపునొప్పి ఎక్కువ అయి వాంతులు సంభవించి అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయింది. ఇది గమనించిన స్థానికులు ఆమెను మెరుగైన చికిత్స కోసం పక్కనే ఉన్న తొర్రూర్ పట్టణానికి తీసుకెళుతున్న క్రమంలో మార్గమధ్యలో మృతి చెందింది. ఈ ఘటన ఈ ప్రాంతంలో ప్రజలను కంటతడి పెట్టించింది.ఇంత జరిగినా ఆర్ఎంపి వైద్యుల పైన ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరం. ప్రభుత్వం,ప్రజా ప్రతినిధులు,అధికారులు పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్టుగా ఉండడం ఈ ప్రాంత ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడమే కాకుండా మా ప్రాణాలకు రక్షణ లేదని మనోవేదనకు గురవుతున్నారు. ఇప్పటికైన ప్రభుత్వం, అధికారులు ప్రజా ప్రతినిధులు, తక్షణమే స్పందించి బాలిక మృతి పట్ల న్యాయ విచారణ చేపట్టి ఆర్ఎంపి వైద్యుడు పై చర్యలు చేపట్టి బాధితురాలికి న్యాయం చేయవలసిందిగా ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# కారు దిగి కాంగ్రెస్ గూటికి



**తొర్రూరు అక్టోబర్ 26(వార్తా ప్రభ)**పట్టణంలోని ఎంమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తొర్రూరు మండలంలోని ఖానాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు భూపతి ఎల్ల గౌడ్, మాచర్ల రమేష్, బచ్చలి ఏలయ్య, వారితో పాటు 25 మంది ఈరోజు ఎంమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఎమ్మెల్యే వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ.. ఏ ఎన్నికలు వచ్చినా గెలిచేది నిలిచేది కాంగ్రెస్ పార్టీనేనని, అన్నారు రాబోయే ఎన్నికలలో ఐక్యతతో కలిసి పనిచేసే కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన అవసరం ప్రతి కార్యకర్తపై ఉందని అన్నారు, నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాత కొత్త లేకుండా కలిసి పార్టీ బలోపేతం కోసం పని చెయ్యాలని పిలుపు నిచ్చారు.. రాబోయే రోజుల్లో పాలకుర్తిలో బిఆర్ఎస్ పార్టీకి డిపాజిట్లు దక్కకుండా కాంగ్రెస్ కార్యకర్తలు పని చేయాలన్నారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, జిల్లా, మండల, సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, సోషల్ మీడియా నాయకులు, గ్రామ పార్టీ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

# చిలక మధుసూదన్ రెడ్డిని కలిసిన మున్సిపల్ కమిషనర్



**ధర్మవరం:అక్టోబర్ 26(వార్తా ప్రభ)** ధర్మవరం మున్సిపల్ కమిషనర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ప్రమోద్ కుమార్ జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డిని శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. మున్సిపల్ అభివృద్ధికి తమ సహాయ సహకారాలను అందించాలని వారు కోరారు. స్పందించిన చిలక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ అభివృద్ధికి తాము పూర్తి దశలో సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

# మీడియా అకాడమీ ఛైర్మన్ ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం సరికాదు

## జర్నలిస్టుల అక్రెడిటేషన్ల జీవో 1395 ను సవరించాలని -మంత్రి పొంగులేటికి టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి







**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 26 (వార్తాప్రభ) :** జర్నలిస్టుల అక్రెడిటేషన్ కార్డులకు సంబంధించి నియమ నిబంధనల మార్పు కోసం ప్రభుత్వం జారీ చేసిన జీవో 1395 లోపభూయిష్టంగా,ఏకపక్షంగా ఉందని, ఈ జీవోను వెంటనే సవరించి ప్రభుత్వం వేసిన అన్ని జర్నలిస్టు సంఘాలకు, చిన్న పత్రికలకు, మహిళా జర్నలిస్టులకు అవకాశం కల్పించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) డిమాండ్ చేసింది. ఈ మేరకు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, బండి విజయ్ కుమార్, ఎల్గోయి ప్రభాకర్, తదితరులు శనివారం రాష్ట్ర సమాచార,పౌరసంబంధాలు, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఇటు ప్రభుత్వానికి,అటు ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ గురుతర బాధ్యతలను నిర్వర్తిస్తున్న జర్నలిస్టులు సమాజం బాగోగులే లక్ష్యంగా పనిచేస్తూ సర్కారుకు సహకరిస్తున్నారని, అలాంటి జర్నలిస్టులకు గుర్తింపు కోసం ప్రభుత్వం సమాచార శాఖ నుంచి అక్రెడిటేషన్ కార్డులను ఇస్తున్నదని అన్నారు. తెలంగాణలో 2015 లో అక్రెడిటేషన్ రూల్స్ తో పాటు జర్నలిస్టు సంఘాలకు ప్రాతినిధ్యం కల్పిస్తూ జీవో 239 ను అప్పటి ప్రభుత్వం విడుదల చేసిందని, రూల్స్ ఫ్రేమ్ చేయడానికి మాజీ సంపాదకులు రామచంద్ర మూర్తి నేతృత్వంలో అల్లం నారాయణ, కే. శ్రీనివాస్ రెడ్డి, క్రాంతికిరణ్, కే శ్రీనివాస్ ఇతర సీనియర్ ఎడిటర్లతో కలిపి కమిటీ వేసి అక్రెడిటేషన్ ల మార్గదర్శకాలు రూపొందించారని తెలిపారు. వాటిని జీవో 239 ద్వారా ఆమోదించి గత పదేండ్లుగా అమలు చేస్తున్నారని, అయితే తాజాగా అక్రెడిటేషన్ రూల్స్ మార్చేందుకు ప్రభుత్వం జీవో 1395 ను జారీ చేసిందని, అయితే ఈ జీవో అసంబద్ధంగా ఉందని పేర్కొన్నారు. ఈ జీవో కు సవరణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ జీవో లో సీనియర్ ఎడిటర్లు కాకుండా మీడియా అకాడమీ ముసుగులో ఉన్న ఒక జర్నలిస్టు యూనియన్ చెందిన వారికే ప్రాతినిధ్యం కల్పించారని ఆరోపించారు. గతంలో ఇచ్చిన జీవో 239 ప్రకారం మూడు జర్నలిస్టు సంఘాలకు అవకాశం ఇవ్వాలని, కానీ ఇవ్వలేదని, అలాగే చిన్న పత్రికలను, మహిళా జర్నలిస్టులను పట్టించుకోలేదని వారు మంత్రితో అన్నారు. మీడియా అకాడమీ కనుసన్నల్లో ప్రభుత్వం ఏకపక్షంగా జారీ చేసిన ఈ కొత్త జీవోను ఖచ్చితంగా సవరించిన తరువాతే అక్రెడిటేషన్ కార్డుల నిబంధనలపై నిర్ణయం తీసుకోవాలని కోరారు. గతంలో నిబంధనలు రూపొందించిన పెద్దమనుషులే మళ్లీ ఇప్పుడు కొత్త నిబంధనల జపం చేస్తున్నారని, మీడియా అకాడమీ ముసుగులో ఉన్న ఒక యూనియన్ గానీ, మీడియా అకాడమీ గానీ జర్నలిస్టుల అక్రెడిటేషన్ల విషయంలో వాస్తవాలు చెప్పడం లేదని విమర్శించారు. తన ప్రాబల్యాన్ని పెంచుకునేందుకు ఆ యూనియన్ తప్పుడు చర్యలకు పాల్పడుతుందని, దానికి మీడియా అకాడమీ ఛైర్మన్ మద్దతు ఇస్తూ ప్రభుత్వాన్ని జర్నలిస్టుల్లో పలుచన చేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఏకపక్ష ధోరణి, తప్పుడు నిర్ణయాల వల్ల ప్రభుత్వం విమర్శలకు గురయ్యే అవకాశం ఉందని, ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పునరాలోచించి తాజా జీవో 1395 ను సవరించాలని వారు కోరారు. జర్నలిస్టు సంఘాలతో పాటు చిన్నపత్రికలకు, మహిళా జర్నలిస్టులకు కమిటీలో అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం వారు సమాచార పౌరసంబంధాల శాఖ కమీషనర్ హనుమంతరావుకు ఇచ్చే వినతి పత్రాన్ని జాయింట్ డైరెక్టర్ జగన్ కు సమర్పించారు. మంత్రిని కలిసిన వారిలో ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శులు ఎస్ కే సలీమా, చంద్రశేఖర్,రాజశేఖర్,నేషనల్ కౌన్సిల్ మెంబర్ రమాదేవి, హెచ్ యూజే కార్యనిర్వాహక కార్యదర్శి నాగవాణి, పి.విజయ తదితరులు ఉన్నారు.

# బీసీ ఉద్యోగస్తులను గెలిపించుకుందాం



## - వెంకట రామచంద్ర

**తిరుపతి : అక్టోబర్ 26 (వార్తాప్రభ ప్రతినిధి)**పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం లో పనిచేస్తున్న ఉద్యోగస్తుల కోసం నిర్వహిస్తున్న టీటీడీ ఎంప్లాయిస్ బ్యాంక్ ఎన్నికలలో బీసీ ఉద్యోగస్తులైన కిషోర్, గంగరాజ్ కుమార్, యువరాజ్ లను ఆదరించి అఖండ మెజారిటీతో గెలిపించుకుం దామని టీటీడీ ఎంప్లాయిస్ మాజీ కార్యనిర్వహ కార్యదర్శి వెంకట రామచంద్ర ఉద్యోగస్తులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వెంకట రామచంద్ర మాట్లాడుతూ టిటిడిలో బీసీ ఉద్యోగస్తుల సమస్యలపై పోరాడుతూ నిరంతరం పోరాడుతున్న కిషోర్, గంగరాజ్ కుమార్, యువరాజ్ లను సోమవారం జరగబోయే తిరుమల తిరుపతి దేవస్థానం ఎంప్లాయిస్ కోపరేటివ్ బ్యాంక్ ఎన్నికలలో డైరెక్టర్ గా పోటీ చేస్తున్నారని అన్నారు .బ్యాంకును అభివృద్ధి పథంలో తీసుకుపోవడమే కాకుండా ఉద్యోగస్తులకు అండగా ఉంటానని ఆయన తెలిపారు. ఉద్యోగస్తుల కోసం నిరంతరం అంకితభావంతో సేవ చేస్తున్న కిషోర్, గంగరాజ్ కుమార్, యువరాజుల సీరియల్ నెంబర్ 2,10,35 గుర్తులు ఎయిర్ కండిషనర్, నల్ల బోర్డు, ఎన్వలప్ కవర్ పై ఓటు వేసి మనతోపాటు మన సహచర ఉద్యోగులకు సైతం తెలిపి ముగ్గురు ఉద్యోగస్తులను అఖండ మెజార్టీతో గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. గెలిచిన వెంటనే ఉద్యోగస్తుల కోసం ఉద్యోగులపై అధిక వడ్డీ భారం పడకుండా వడ్డీ రేటును తగ్గించడానికి కృషి చేస్తానని, సభ్యులకు లోన్ మంజూరు కోసం లెక్క కట్టే 20 సార్లు ఉన్న బేసిక్ పె 30 సార్లు మార్చడానికి కృషి చేస్తానని తెలిపారు. అంతేకాకుండా బ్యాంక్ సభ్యులకు సకాలంలో డివిడెంట్ అందేలా కృషి చేస్తానన్నారు .డివిడెంట్ పై ప్రస్తుతం ఇస్తున్న 15.63 శాతం వడ్డీ రేటును 20% నుండి 25% వరకు పెంచడానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు .సభ్యులకు ఫిక్స్ డిపాజిట్లు పై అత్యధికంగా తొమ్మిది పర్సెంట్ నుండి పది పర్సెంట్ వరకు వడ్డీని ఇచ్చే విధంగా చూస్తానన్నారు. టీటీడీ లో విధులు నిర్వహించి రిటైర్డ్ అయిన ఉద్యోగులకు కూడా టీటీడీ ఎంప్లాయిస్ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీలో సభ్యత్వం ఇచ్చేలా కృషి చేస్తానని తెలిపారు. అంతేకాకుండా టీటీడీ ఉద్యోగులకు పెన్షనర్లకు ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాలు వచ్చేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. టీటీడీ ఉద్యోగులకు ప్రస్తుతం ఇచ్చిన ఇంటి స్థలంలో పూర్తిగా టీటీడీ నిధులతో అభివృద్ధి పనులు జరిగాలా చేస్తానని తెలిపారు. టిటిడిలో ఇప్పటివరకు ఎవరైతే విధులు నిర్వహిస్తున్నారో వారందరికీ ఇంటి స్థలాలు వచ్చే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఎంప్లాయిస్ హెల్త్ స్కీం నందు తిరుపతిలో చిన్న మరిన్ని కార్పొరేట్ హాస్పిటలకు అందుబాటులోకి తీసుకొని వచ్చేలా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

# హెడ్ కానిస్టేబుల్ ఓర్సు శ్రీనివాసరావుని ఘనంగా సత్కరించిన ఎస్సై అర్జున్



**పెనుగంచిప్రోలు అక్టోబర్ 26 (వార్తప్రభ)**మండలం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ బదిలీల్లో భాగంగా నందిగామ వెళ్తున్న హెడ్ కానిస్టేబుల్ ఓర్సు శ్రీనివాసరావుని ఎస్సై అర్జున్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ అర్జున్ మాట్లాడుతూ మంచి మనసున్న వ్యక్తిగా తన డ్యూటీలో ప్రతినిత్యం ఎంతో నీతి నిబద్ధతతో పనిచేసి ఎంతో మంచి పేరు తెచ్చుకున్న ఓర్సు శ్రీనివాసరావు మా స్టేషన్ నుంచి వెళ్తున్న బాధగా ఉన్నా సరే బదిలీలు అనేవి సర్వసాధారణం కాబట్టి తను ఎక్కడున్నా మంచి భవిష్యత్తు ఉండాలని రానున్న రోజుల్లో ఉన్నతమైన పదవులకు వెళ్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ అర్జున్ మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు

# కనీవినీ ఎరుగని రీతిలో ఎన్నో అభివృద్ధి పనులు చేశాము - ఎమ్మెల్యే కె.పి.వివేకానంద..





**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 26 (వార్తాప్రభ) :** కాలనీలను అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే ఏకైక లక్ష్యంగా పని చేస్తున్నామని ఎమ్మెల్యే కేపి వివేకానంద్ అన్నారు. ఈ మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 127 – రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఎ.పి.హెచ్.బి. కాలనీలో రూ.49 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు, ఓపెన్ జిమ్ అభివృద్ధి పనులకు శనివారం ఎమ్మెల్యే కేపి వివేకానంద్, కార్పొరేటర్ విజయ్ శేఖర్ గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బి.ఆర్.ఎస్. ప్రభుత్వ హయాంలో గతంలో ఎన్నడూ లేని విధంగా కనీ విని ఎరుగని రీతిలో కోట్ల రూపాయల నిధులను వెచ్చించి కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రతీ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసామని చెప్పారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో అభివృద్ధికి నోచుకోని అనేక కాలనీలను తమ బి.ఆర్.ఎస్ ప్రభుత్వం గుర్తించి అభివృద్ధి చేసామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు ఎరువ శంకరయ్య, ప్రధాన కార్యదర్శి సుధాకర్ సీనియర్ నాయకులు జల్ద లక్ష్మీనాథ్, ఓంకార్ రెడ్డి, క్రాంతి యాదవ్, యాదిరెడ్డి, కార్తీక్ గౌడ్, మోహన్ లాల్, రహీం, లక్ష్మణ్ గౌడ్, సతీష్ గట్టోజీ, రమ్మీ, బాలు నేత, శ్రీనివాస్, అల్లావుద్దీన్,సాయి, టింకు బాబురావు, గౌస్ మహిళా నాయకులు తారక రాణి, ఈశ్వరి, కరుణ, ఎ.పి.హెచ్.బి కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎరువ సాయి కిరణ్, ప్రధాన కార్యదర్శి సాయిబాబు, కాలనీ వాసులు రామచంద్రరావు, జగన్మోహన్ రావు, భాష, వెంకట్ రెడ్డి, రాము, మధు, దుర్గాప్రసాద్, యశ్వంత్, తదితరులు పాల్గొన్నారు.

# అవినీతిపరులను సంఘంలో ఏరివేస్తాం !!

● ఎన్సీడీసీలో జరిగిన అవినీతిపై ఏసీబి విచారణ చేపట్టాలి ● గొర్రె కాపరుల సంక్షేమ సంఘం రాష్ట ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్




**పెద్దపల్లి: అక్టోబర్ 26 (వార్తాప్రభ ప్రతినిధి)**అవినీతిపరులను సంఘంలో ఏరివేస్తాం అని అన్నారు గొర్రె కాపరుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్. ఈ మేరకు శనివారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో జరిగిన మీడియా సమావేశంలో నాయకులు తిరుపతి యాదవ్ మాట్లాడుతూ.... ఎన్సీడీసీలో జరిగిన అవినీతిపై 2017లో ఫిర్యాదు చేసిన నేపథ్యంలో నాటి కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేర ఏసీబీ విచారణ చేపట్టాలని నివేదిక కోరినప్పటికీ ఇప్పటివరకు సైతం విచారణ జరగడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్సీడీసీలో జరిగినటువంటి అవకతవకలపై ఖచ్చితంగా ఏసీబీ విచారణ డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి సైతం ప్రజాదర్బారులో లేఖ ద్వారా ఎన్సిడిసిలో జరిగిన అవినీతిపై క్లుప్తమైన వివరాలను తెలియజేశామని అన్నారు. మీడియా సమావేశంలో ఆ సంఘం నాయకులు రాములు యాదవ్, మేకల నరసయ్య యాదవ్, బత్తిని లక్ష్మణ్ యాదవ్, దాడి చంద్రమౌళి యాదవ్, వేల్పుల కుమార్ యాదవ్, సమ్మయ్య యాదవ్ పాల్గొన్నారు.

# ఉమ్మడి గ్రామపంచాయతీ ని కార్పొరేషన్ లో విలీనం

## కూనంనేనికి కృతజ్ఞతలు తెలిపిన సిపిఐ మండల నాయకులు

**భద్రాద్రి కొత్తగూడెం అక్టోబర్ 26 (వార్తాప్రభ ప్రతినిధి)** సుజాతనగర్, సుజాతనగర్ ఉమ్మడి గ్రామ పంచా యతీని కార్పొరేషన్ లో విలీనం చేసినందుకు ఆనం దోత్సాహంలో



మునిగితేలున సిపిఐ నాయకులు ఈ సందర్భంగా సుజాతనగర్ మండల అభివృద్ధికి బాటలు వేసిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావుకి మండల పార్టీ తరఫున మండల కార్యదర్శి భూక్యా దస్రు ప్రత్యేక కృతజ్ఞతలు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు జక్కుల రాములు మండల సంయుక్త కార్యదర్శి కుమారి హనుమంతరావు మండల నాయకులు తాళ్ల వెంకటేశ్వర్లు బొడ్డు కేశవరావు మదన్ సింగ్ మూడు గణేష్ రాజేష్ మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని కృతజ్ఞతలు తెలియజేశారు

# కారు చోరీ చేసి ఆపైన యాక్సిడెంట్

**చేజర్ల అక్టోబర్ 26 (వార్తాప్రభ)** మండలంలోని బస్టాండ్ సెంటర్లో



పని నిమిత్తం గొల్లపల్లి నుంచి కారులో వచ్చిన ఒక వ్యక్తి కారు తాళాలు అలాగే ఉంచి కారు దిగడంతో ఆ పక్కనే మద్యం మత్తులో ఉన్న గునపనేని శ్రీకాంత్ అనే వ్యక్తి కారు చోరీ చేసి పొదలకూరు దారిలో వేగంగా పరారయ్యాడు.కారు లేకపోవడంతో గమనించిన కారు యజమాని పొదలకూరు దారిలో వెళ్లిందని సమాచారం తెలియడంతో తన కారును స్నేహితుల బండి మీద వెంబడించాడు.కారు చోరీ చేసిన వ్యక్తి మద్యం మత్తులో కారు వేగంగా నడుపుతుండడంతో చిత్తలూరు సమీపంలో గల రెడ్డిగుంట వాగు వద్ద ఎదురుగా వచ్చిన ట్రాక్టర్ ను ఢీ కొట్టడంతో శ్రీకాంత్ కు గాయాలయ్యా యి.కారు బాగా డ్యామేజీ కావటంతో యజమాని పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

# అమ్రిత సాయి లో క్యాంపస్ ప్లేసెమెంట్స్ : 25 మంది విద్యార్థుల ఎంపిక..



**కంచికచర్ల,అక్టోబరు 26 (వార్తాప్రభ) :** కంచికచర్ల మండలం పరిటాల సమీపం లోని అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు హైదరాబాద్ కు చెందిన ఎలక్ట్రికల్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ లో ఉద్యోగాలు సాధించారని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. శశిధర్ తెలియ చేసారు. కంపెనీ హెచ్ ఆర్ ప్రతినిధులు కళాశాల బీ.టెక్ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు వ్రాత పరీక్ష , గ్రూప్ డిస్కషన్స్, టెక్నికల్ మరియు హెచ్ ఆర్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. వీరిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 25 మంది విద్యార్థులను కంపెనీ తరుపున అసోసియేట్ ఇంజినీర్స్ గా 2.4 లక్షల వార్షిక వేతనం తో ఎంపిక చేసి వారికి నియామక ఉత్తర్వులు అంద చేసారు. ఎంపికైన విద్యార్థులను సెక్రటరీ & కరెస్పాండెంట్ కే రామ మోహన్ రావు , ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. శశిధర్, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ పి. చిరంజీవి అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ డాక్టర్ ఎం.శ్రీదేవి మరియు అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు అభినందించారు.

# బుడమేరు వరద బాధితులకు కమ్మ వారి ఐక్య సేవా సమితి ఆంధ్రప్రదేశ్ ఆర్థిక చేయూత



**హనుమాన్ జంక్షన్,అక్టోబరు 26 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ కు చెందిన కమ్మవారి ఐక్య సేవా సమితి ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం కండ్రిక లో బుడమేరు వరదలలో సర్వస్వం కోల్పోయిన, సూర్యదేవర రాధా, కొడాలి స్వాతి, పెమ్మసాని నాగలక్ష్మి, నెల్లూరి పుష్పావతి, కాట్రగడ్డ కృష్ణ ప్రసాద్, పరుచూరి వనజ తదితర కుటుంబాలకు 80,016 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ సందర్భంగా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పరుచూరి రామకృష్ణ మాట్లాడుతూ బుడమేరు వరద బాధితులకు గత నెలలో 200 కుటుంబాలకు వంట సామాగ్రి, మూడు రోజులు శిబిరాలలో భోజనం ఏర్పాటు, నిత్యవసర వస్తువులు కూరగాయలు, మందులు పంపిణీ చేసినట్లు తెలియజేశారు. సమితి కార్యవర్గ సభ్యులు పరుచూరి ప్రసాద్ మాట్లాడుతూ సమితి ద్వారా గత ఐదు సంవత్సరాలుగా ప్రతిభ కలిగిన నిరుపేద విద్యార్థులకు ఉన్నత విద్యకు ఆర్థిక సహాయం, నిరుపేదలకు వైద్య సహాయం అందజేస్తున్నట్లు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో సూర్యదేవర మురళి, నెల్లూరి వీరయ్య, బోయపాటి మహేశ్వరి, పరుచూరి సాంబశివరావు, గోల్డ్ షాప్ రాజేష్, పరుచూరి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ పోస్టుల భర్తీకి దరఖాస్తు చేసుకోండి

**● సీడీపీవోలు జి. మంగమ్మ, టి. నాగమణి**

**విజయవాడ,అక్టోబరు 26 (వార్తాప్రభ) :** జిల్లాలోని ఐసిడిఎస్ ప్రోజెక్టుల పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ కార్యకర్తలు, మిని అంగన్వాడీ కార్యకర్తలు, అంగన్వాడీ సహాయకురాల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని అర్హులైన అభ్యర్థులు ఉద్యోగ నియామకానికి దరఖాస్తు చేసుకోవాలని విజయవాడ రూరల్ మరియు అర్బన్ ప్రోజెక్టుల సీడీపీవోలు జి. మంగమ్మ, టి. నాగమణి లు ప్రకటనలో కోరారు. జిల్లాలోని విజయవాడ (రూరల్) ప్రాజెక్ట్ పరిధిలో రాయనపాడు 3 నందు ఎస్సీ కేటగిరి, 11వ డివిజన్ జార్జీపేట అంగన్వాడీ కేంద్రాల నందు ఓసి కేటగిరిలో అంగన్వాడీ కార్యకర్త పోస్టులను 5వ డివిజన్ వరలక్ష్మి నగర్ మినీ అంగన్వాడీ కేంద్రం నందు ఓసి కేటగిరిలో మినీ అంగన్వాడీ కార్యకర్త పోస్టును, నున్న-10, రామవరప్పాడు-9 అంగన్వాడీ కేంద్రాలలో ఎస్సీ కేటగిరి నందు, రామవరప్పాడు-5, 16వ డివిజన్ మధుసూధన నగర్, గుణదల -4 అంగన్వాడీ కేంద్రాల నందు ఓసి కేటగిరిలోను, 22వ డివిజన్ బ్రమరాంబపురం అంగన్వాడీ కేంద్రం నందు బీసీ-డి కేటగిరిలో అంగన్వాడీ సహాయకురాలు పోస్టులను భర్తీ చేయనున్నట్లు రూరల్ ప్రాజెక్ట్ సీడీపీవో జి. మంగమ్మ తెలిపారు. విజయవాడ అర్బన్ పరిధిలోని 35వ డివిజన్ పేజొనిపేట-3 నందు ఎస్సీ కేటగిరీలో, 38వ డివిజన్ గుప్తా సెంటర్ నందు బీసీ-బి కేటగిరీలో, 40వ డివిజన్ నులకపేట-2 నందు ఓసీ కేటగిరిలో, 43వ డివిజన్ యు.ఎస్.నగర్-4 నందు ఓసి కేటగిరిలో, 44వ డివిజన్ పేర్రాజు చెరువు-2 నందు ఓసి కేటగిరిలో, 55వ డివిజన్ వించిపేట-6 నందు బీసీ-ఈ కేటగిరిలో, 24వ డివిజన్ కస్తూరిబాయిపేట నందు ఎస్సీ కేటగిరిలో, 25వ డివిజన్ కొత్త వంతెన-2 నందు ఓసి కేటగిరిలో, 32వ డివిజన్ ఆర్. ఎల్ పేట-1 నందు ఓసీ కేటగిరిలో, 32వ డివిజన్ ఆర్. ఎల్ పీట-2 నందు ఎస్సీ కేటగిరిలో, 36వ డివిజన్ వేంకటేశ్వర మన్యం నందు ఓసి కేటగిరిలో, 58వ డివిజన్ సింగ్ నగర్-9 నందు ఓసి కేటగిరిలో, 58వ డివిజన్ అజిత్ సింగ్ నగర్-12 నందు బిసి-బి కేటగిరిలో, 59వ డివిజన్ లూనా సెంటర్- 3 నందు బీసీ-ఎ కేటగిరిలో, 59వ డివిజన్ ఎస్.సీ ఎస్.టి కాలనీ నందు ఎస్టీ కేటగిరిలో, 60వ డివిజన్ వాంబే కాలనీ-1 నందు బిసి-ఏ కేటగిరిలో, 60వ డివిజన్ వాంబే కాలనీ-15 నందు ఓసి కేటగిరిలో, 60వ డివిజన్ వాంబే కాలనీ-16 నందు ఓసి కేటగిరిలో, 60వ డివిజన్ వాంబే కాలనీ-20 నందు ఓసి కేటగిరిలో, 63వ డివిజన్ రాజీవ్ నగర్ 7 నందు ఓసీ ఆర్థికంగా బలహీన వర్గం కేటగిరిలో అంగన్వాడి సహాయకురాలు పోస్టులను భర్తీ చేయనున్నట్లు అర్బన్ ప్రాజెక్ట్ సిడిపివో టి. నాగమణి తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో పైన తెలిపిన అంగన్వాడి సహాయకురాలు పోస్టులకు జులై 1, 2020 నాటికి 21 సంవత్సరములు నిండి 35 సంవత్సరములలోపు వయస్సు కలిగి 10వ తరగతి ఉత్తీర్ణులైన స్థానిక వివాహితరాలు అర్హులన్నారు. అర్హత గల అభ్యర్థినులు అంగన్వాడి ఆయా పోస్టుల కొరకు కుల ధృవీకరణ, నివాస ధృవీకరణ పత్రాలు, ఆధార్, రేషన్ కార్డుల జిరాక్స్ లను దరఖాస్తు ఫారమ్ తో జత చేసి నవంబర్ 5వ తేది సాయంత్రం 5 గంటల లోపు కానూరు నందు గల సి.డి.పి.ఓ. విజయవాడ రూరల్ అర్బన్ కార్యాలయం నందు వ్యక్తిగతముగా అందజేయాలని సి.డి.పి.ఓ లు జి. మంగమ్మ, టి. నాగమణి లు ఆ ప్రకటనలో తెలిపారు.

# క్రీస్తు మార్గంలో ప్రయాణించడమే లక్ష్యం..

**● సింగ్ నగర్ పాస్టర్స్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్**



**విజయవాడ,అక్టోబరు 26 (వార్తాప్రభ) :** వరదల్లో మృతి చెందిన దైవజనుని కుటుంబాలను ఆదుకోవడం జరిగిందని సింగినగర్ పాస్టర్స్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాంబే కాలనీలో దైవజనుడు రాజ్ కుమార్ వరదల్లో మృతి చెందడం జరిగిందని అన్నారు. వారి కుటుంబాన్ని పరామర్శించి నేడు ఆర్థిక సహాయం అందించామని తెలిపారు. సింగినగర్ పరిసర ప్రాంతాల్లో ఉన్న పాస్టర్స్ కి అన్ని విధాలుగా అండగా ఉండేందుకు తమ సంస్థ కృషి చేస్తుందని తెలిపారు. క్రీస్తును ప్రకటించడం క్రీస్తు మార్గాన్ని ప్రజలకు పంచడంతోపాటు ఆయన అనుసరించిన మార్గంలో నడవడమే తమ సంస్థ ముఖ్య ఉద్దేశం అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ జనరల్ సెక్రెటరీ రవి, ఉపాధ్యక్షులు జడ దానియల్, ప్రోగ్రాం కన్వీనర్ రాజారత్నంతో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వాహనదారులు కచ్చితంగా రూల్స్ పాటించాలి - కోడూరు ఎస్సై చాణిక్య



**కోడూరు,అక్టోబరు 26 (వార్తాప్రభ) :** వాహనదారులు తమ వాహనాలు నడిపేట ప్పుడు తప్పనిసరిగా రూల్స్ పాటించాలని, లేనియెడల జరిమానాలను విధించడం జరుగుతుందని కోడూరు ఎస్సై చాణిక్య తెలిపారు. శనివారం సాయంత్రం కోడూరు ప్రధాన సెంటర్లో వాహనాలు తనిఖీలను సిబ్బందితో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాలకు సంబంధించిన పత్రాలు లేని వారికి జరిమానా విధించి, మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా బాధ్యతగా వాహనాలు నడపాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, అతివేగంగా వాహనాలను నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆటో డ్రైవర్లు కూడా పరిమితంగా ప్రయాణికులను ఎక్కించుకోవాలని, ఆటోలు ట్రాక్టర్ నడిపేటప్పుడు లౌడ్ స్పీకర్ లు పెట్టవద్దని ఆయన తెలిపారు. ఎక్కడైనా లౌడ్ స్పీకర్లు పెట్టి ఆటోలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి ఒక్కరు కూడా రహదారి భద్రత సూచనలను పాటించాలని ఆయన కోరారు. వీరి వెంట సిబ్బంది ఉన్నారు.

# కాగితకు వినతి పత్రం అందించిన నాయి బ్రాహ్మణులు



**కృత్తివెన్ను,అక్టోబరు 26 (వార్తాప్రభ) :** బంటుమిల్లి మండలం లో నీ వినాయక నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నాయి బ్రాహ్మణుల పలు సమస్యలపై శనివారం పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ కి వినతి పత్రం ఇచ్చారు నాయి బ్రాహ్మణ మాజీ అధ్యక్షులు పొదిలి వెంకన్న మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులు జీవనోపాధి అయినటువంటి కులవృత్తి పైనే ఆధారపడ్డారని వేరే పని రాదని అటువంటి మా కులవృత్తిపై అధర్ కులాల వారు మాకు సంబంధించిన కుల వృత్తి షాపులు పెట్టటం మా కడుపులు కొట్టడమేనని ఆయన తెలియజేశారు కొమ్మలపాటి రవి మాట్లాడుతూ రాష్ట్రంలో మా కులవృత్తి మేమే చేసుకోవాలని వేరే వారు చేయటానికి వీలులేదని చాలాసార్లు నిరసనలు చేశామని గతంలో పలు రకాల కార్పోరేట్ సంస్థలు నాయి బ్రాహ్మణ వృత్తి సంబంధిత షాపులు పెట్టిందని రాష్ట్రం మొత్తం మీద నిరసనలు చేయటంతో ఆ ఒక నిర్ణయం వెనక్కి తీసుకుని షాపులు తొలగించారని మరల అధర్ కులాల వారు ఈ విధంగా వృత్తిపరమైన షాపులు పెడితే నియోజకవర్గాల వారీగా నిరసనలు కొనసాగిస్తామని ఆయన తెలియజేశారు నాయి బ్రాహ్మణులను కించపరిచిన వారిపై, దూషించిన వారిపై కఠిన చర్యలు తీసుకునే జీవో ఉన్నప్పటికీ దూషించటం మానలేదని, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు బంటుమిల్లి లో వేరే కులానికి చెందిన వ్యక్తి నాయి బ్రాహ్మణ కులవృత్తి షాపు పెట్టుటకు నిర్మాణ పనులు జరుగుతున్నవి ఈ షాపు పెట్టుటకు వీలు లేదని వినాయక నాయి బ్రాహ్మణ సంఘం వారు వ్యతిరేకిస్తున్నారని వెంటనే ఆ పనులు నిలుపుదల చేసి షాపు నిర్మాణము ఆపకపోతే పలు రకాల నిరసనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. విషయం తెలుసుకున్న కాగిత కృష్ణ ప్రసాద్ సానుకూలంగా స్పందించి ఆధార్ కులం వారు నూతనముగా ఏర్పాటు చేసే షాపుని ఏర్పాటు చేయకుండా నిలుపుదల చేపిస్తానని హామీ ఇచ్చారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు ముత్యాలపల్లి దుర్గారావు, మేడూరి సాయి బి. సుబ్బారావు,కె. కోటి మాటూరి శేషు తదితర నాయి బ్రాహ్మణ సంఘ కార్మికులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కార్యకర్త సహాయకురాలు పోస్టులకు దరఖాస్తులు స్వీకరణ

**మైలవరం,అక్టోబరు 26 (వార్తాప్రభ) :** ఐ.సి.డి.యస్ మైలవరం ప్రాజెక్ట్ పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ కార్యకర్తలు , సహాయకు రాళ్ళ పోస్టులకు దరఖాస్తులు స్వీకరి స్తున్నట్లు ప్రాజెక్ట్ సిడిపివో కె.పుష్పలత శనివారం ప్రకటనలో తెలిపారు.ప్రాజెక్టు పరిధిలోని ఇబ్రహీంపట్నం మండలం ప్రేమదార (IBM) కోడ్ నంబర్ 0613130 ఎస్సీ ఏరియాలోని అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ కార్యకర్తగా పనిచేయుటకు ఎస్సీ కేటగిరి కి చెందిన మహిళా అభ్యర్థి,అలాగే ఇబ్రహీంపట్నం ముస్లిం ఏరియా కోడ్ నంబర్ 0613101 అంగన్వాడీ కేంద్రం లో అంగన్వాడీ కార్యకర్తగా పనిచేయు టకు జనరల్ కేటగిరికి చెందిన మహిళ అభ్యర్థి,రెడ్డిగూడెం మండలం బూరుగ గూడెం గ్రామంలోని బిసి ఏరియా కోడ్ నంబర్ 0620140 అంగన్వాడీ కేంద్రం లో అంగన్వాడీ కార్యకర్తగా పనిచేయు టకు జనరల్ కేటగిరికి చెందిన మహిళ అభ్యర్థి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తు న్నట్లు తెలిపారు.అలాగే ఇబ్రహీంపట్నం మండలం పి.మూలపాడు గ్రామంలోని కోడ్ నంబర్ 0613114 అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ సహాయకురాలు గా జనరల్ కేటగిరికి చెందిన మహిళ అభ్యర్థి, ఇబ్రహీంపట్నం మండలం పుట్లమ్మ గుట్ట కోడ్ నంబర్ 0613122 అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ సహా యకురాలుగా బిసి -ఎ కేటగిరీకి చెందిన మహిళ అభ్యర్థి, మైలవరం మండలం గణపవరం-2 కోడ్ నంబర్ 0613020 అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ సహాయకురాలుగా బిసి -ఎ కేటగిరీకి చెందిన మహిళ అభ్యర్థి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని సిడిపిఓ పుష్పలత తెలిపారు. పూర్తి చేసిన దరఖాస్తులను రెండు సెట్స్ లలో ది.05-11-2024 తేదీ సాయంత్రం 5.00 గంటలలోపు స్వయంగా వచ్చి మైలవరంలోని ఐసిడియస్ కార్యాల యంలో అందజేయాలని తెలిపారు. దరఖాస్తు ఫారాలకు 2 పాస్ పోర్ట్ సైజు కలర్ ఫోటోలు కూడా జతపర్చాలని ఆమె తెలియజేశారు. అన్ని అర్హతలు లేనివారు దరఖాస్తు చేసినచో వారి ధరఖాస్తును ఎంపిక కమిటికి పంపబడ వని,దరఖాస్తు దారునికి తిరిగి దరఖాస్తు ను పంపించడం జరగదని,తిరస్కరణ విషయమై ఎటువంటి సమాచారం కూడా ఉండదని పుష్పలత పేర్కొన్నారు.అంగన్వాడీ కార్యకర్త, సహాయకురాళ్ళ పోస్టు కి దరఖాస్తు చేసుకునే మహిళా అభ్యర్థులు 10 వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలన్నారు. స్థానికురాలై, వివాహితు రాలై ఉండాలి. ది.01-07-2024 నాటికి 21 సంవత్సరా లు నిండి 35 సంవత్సరా లలోపు అర్హులు.అట్టి ధరఖాస్తులు మాత్రమే పరిశిలించబడును.ఆధార్, రేషన్ కార్డు, టెన్త్ మార్క్ లిస్టు, నివాస ధృవీకరణ పత్రము నకళ్ళతో పాటు కుల ధృవీకరణ పత్రం సమర్పించాలి.ఇతర అర్హతలు ఉంటే వాటి ధృవీకరణ పత్రములు సమర్పించాలని సిడిపివొ సూచించారు.అలాగే అన్ని జిరాక్స్ కాపీల పైన తప్పనిసరిగా గెజిటెడ్ అధికారిచే అట్టెస్టేషన్ చేయించాలని ఆమె తెలిపారు.దరఖాస్తు ఫారాల కోసం మైలవరం ఐసిడిఎస్ కార్యాలయంలో సంప్రదించవచ్చని తెలిపారు.మరిన్ని వివరాలకై కార్యాలయం పనివేళల్లో సంప్రదించాలని ఆమె కోరారు.

# వైద్య విద్యార్థులకు ర్యాగింగ్ వ్యతిరేక అవగాహన కార్యక్రమం




**తిరుపతి,అక్టోబరు 26 (వార్తాప్రభ) :** ఎస్వీ వైద్య కళాశాల భువన విజయం ఆడిటోరియం నందు వైద్య విద్యార్థులకు ర్యాగింగ్ వ్యతిరేక అవగాహన కార్యక్రమం శనివారము నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తిరుపతి జిల్లా మూడవ అదనపు సివిల్ జడ్జ్ ఎం. గురునాథ్, ప్రిన్సిపల్ సీనియర్ జడ్జ్ టి విజయ సారధి రాజు , అదనపు సీనియర్ జడ్జ్ ఏ సునీత రాణి, రిటైర్డ్ జడ్జ్ రాజీవ్, స్టేట్ మెంటల్ హెల్త్ చైర్మన్, మరియు ఎస్ వి వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖరన్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఎం. గురునాథ్ మాట్లాడుతూ ర్యాగింగ్ కి దూరంగా ఉండండి, వైద్య విద్యను గొప్పగా అభ్యసించండి, అనే నినాదముతో పేద రోగులకు మెరుగైన వైద్యం అందించి, గొప్ప వైద్యులుగా ఎదగాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.సంఘములో వైద్యులకు ప్రత్యేకమైన గుర్తింపు, ఎప్పటికీ ఉంటుంది. కాబట్టి చదువుకొనే రోజుల్లో ర్యాగింగ్ ను ప్రోత్సహించడం, ర్యాగింగ్ చేయడం ఏదైనా తప్పే, కాబట్టి ర్యాగింగ్ పైన న్యాయ శాస్త్రంలో ఉన్న కఠినమైన, కొన్ని ఉత్తర్వులు గురించి కూడా తెలిపారు. ర్యాగింగ్ కు భయపడొద్దండి, మీ పై అధికారులకు వైద్యులకు వెంటనే తెలియపరచండి, మీరు మీ తోటి వైద్య విద్యార్థులను కూడా, ర్యాగింగ్ కు ధైర్యంగా ఉండేలా ప్రోత్సహించండి, ఎస్.వి వైద్య కళాశాలలో జీరో ర్యాగింగ్ అనేది ఎప్పటినుండో కొనసాగుతూ ఉన్నది, అదే పరిణామాలను రాబోవు రోజుల్లో కూడా మీ దగ్గర నుండి చూడాలని సీనియర్, జూనియర్ వైద్య విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఏంటి ర్యాగింగ్ కమిటీలు కూడా నియమించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల అధిపతులు, వైద్యులు డాక్టర్ రామాంజనేయులు, డిప్యూటీ సి ఎస్ ఆర్ ఎం ఓ, వైద్య అధ్యాపకులు, వైద్య విద్యార్థులు, మరియు ఎస్ వి వైద్య కళాశాల పి.ఆర్.ఓ.వీర కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కార్యకర్తలే టిడిపి కి బలం

**● కార్యకర్తల సంక్షేమానికి కృషి చేస్తోన్న ఏకైక పార్టీ తెలుగుదేశం**



**గన్నవరం,అక్టోబరు 26 (వార్తాప్రభ) :** కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి అండ అని గన్నవరం నియోజక వర్గ పరిశీలకులు హరిబాబు , ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ సోదరుడు యార్లగడ్డ సతీష్ లు అన్నారు . ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ అదేశాల మేరకు శనివారం గన్నవరం క్యాంపు కార్యాలయం నందు నాయకులతో కలసి టిడిపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు . రిటైర్డ్ కెమిస్ట్రీ లెక్చరర్ మద్దుకూరి విజయ్ కుమార్ ఆయన సతీమణి రిటైర్డ్ కాలేజ్ ప్రిన్సిపల్ ఉప్పులూరి స్వర్ణకుమారి ఈచెరో లక్ష రూపాలయలను రాష్ట్ర తెలుగుదేశం పార్టీకి చెల్లించి తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వాన్ని స్వీకరించారు. అధికారంలోకి రావడంతో ప్రజాస్వామ్య పరిపాలన పరిడవిల్లుతుందని, పోలవరం ప్రాజెక్టు, అమరావతి రాజధాని నిర్మాణం శరవేగంగా చేపడుతున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు విజయ్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీ సభ్యత్వం వలన ఎన్నో కుటుంబాలకు ఎన్నో లాభాలు సమకూర్చబడుతుందని అన్నారు. కార్యకర్తలే టిడిపికి మహాభలం అన్నారు. సభ్యత్వంతో కుటుంబ సభ్యులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం పొందే కార్యకర్తలకు 5 లక్షలు వరకు భీమా సౌకర్యం వర్తిస్తుందని తెలిపారు. టీడీపీ సభ్యత్వం అత్యధికంగా నమోదు అయ్యేలా కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.టిడిపి పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా ఉంటుందని స్పష్టం చేశారు . ఈ కార్యక్రమంలో నాయకులు చిరుమామిళ్ల సూర్యం , ఆళ్ల గోపాల కృష్ణ , గుజ్జర్లపూడి బాబు రావు , గూడవల్లి నరసయ్య , గొడ్డళ్ల చినరామారావు , దొంతు చిన్నా, జాస్తి వెంకటేశ్వరరావు , ఆరుమిల్లి కృష్ణా రెడ్డి , జాస్తి శ్రీధర్ , బోడపాటి రవికుమార్ , మేడేపల్లి రమ , పలగాని బాలకృష్ణ , జూపల్లి సురేష్ , కూచిపూడి సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు . అనారోగ్యంతో భాధ పడుతున్న బాపులపాడు మండలం కోడురుపాడు కు చెందిన తోట శ్రీలక్ష్మి అనే మహిళ కు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన లక్ష రూపాయల చెక్కును అందజేశారు.

# రీసర్వే భూసమస్యలపై అర్జీలు స్వీకరణ



**మైలవరం,అక్టోబరు 26 (వార్తాప్రభ) :** మండలంలోని చంద్రాల గ్రామంలో శనివారం స్థానిక తహశీల్దార్ జి.బాలకృష్ణ రెడ్డి అధ్యక్షన గ్రామ సభ జరిగింది.గతంలో గ్రామ రెవిన్యూ పరిధి లో జరిగిన రీసర్వే భూసమస్యలు పై రైతుల నుంచి అర్జీలు స్వీకరించారు.ఈ గ్రామ సభలో మొత్తం 56 అర్జీలు వచ్చా యని తహశీల్దార్ తెలిపారు.ఈ కార్యక్ర మంలో డిప్యూటీ తహశీల్దార్ మోతియ, జొన్నలగడ్డ గంగాధరరావు,మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ కిషోర్, మండల సర్వే అధికారి,గ్రామ రెవిన్యూ అధికారి రవి కిషోర్,గ్రామ సర్వేయర్, రైతులు పాల్గొన్నారు.

# ఇరిగేషన్ డి.ఈ.ఈ. పులిగడ్డ ను సత్కరించిన కూటమినేతలు..



**కోడూరు,అక్టోబరు 26 (వార్తాప్రభ) :** అవనిగడ్డ ఇరిగేషన్ డి ఈ ఈ బాధ్యతలు తీసుకున్న పులిగడ్డ వెంకటేశ్వరరావును కోడూరు మండల కూటమినేతలు ఘనంగా సత్కరించారు. పులిగడ్డలోని ఇరిగేషన్ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు. మండల జనసేన పార్టీ అధ్యక్షులు మరే గంగయ్య, టీడీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి పాలడుగు ఆనందరావు,కోడూరు టౌన్ పార్టీ అధ్యక్షులు కోట రాంబాబు,సిద్దినేని అశోక్ నాయుడు, మాజీ డిసి వైస్ చైర్మన్ కాగిత రామారావు, యలవర్తి వెంకన్న, కడవకొల్లు రంగ, సనక సుబ్బారావు , కడవకొల్లు నాగేంద్రబాబు, కడవకొల్లు శివయ్య,తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం కోసమే గ్రామ సభ



**పెడన,అక్టోబరు 26 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం గూడూరు మండలం కప్పలదొడ్డి గ్రామంలో శనివారం రెవెన్యూ గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రి సర్వే డిటి కె సాయి పాల్గొని భూ సమస్యలు ఉన్న రైతుల నుంచి అర్జీలు స్వీకరించారు. గ్రామసభలో వచ్చిన అర్జీలను పరిశీలించి వెంటనే వారి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని సాయి తెలియజేశారు. రిసర్వే లో సమస్యలను గ్రామసభలో పరిష్కరించడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ రాజ్యలక్ష్మి, రీ సర్వే డీటీ సాయి గ్రామ సెక్రెటరీ నాగజ్యోతి వీఆర్వో గణేశ్వరరావు సర్పంచ్ యక్కల మాధవి నాగరాజు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పంట రుణాలు తీసుకున్న వారి లిస్టులు బహిరంగ పర్చండి-పి.జమలయ్య



**మైలవరం,అక్టోబరు 26 (వార్తాప్రభ) :** పంటరుణాలు పొందిన రైతుల,కౌలురైతుల పేర్ల లిస్ట్ లను బ్యాంకు బ్రాంచ్ ఆఫీసులు, గ్రామ పంచాయతీలు మరియు రైతు సేవా కేంద్రాల వద్ద బహిరంగ పర్చాలని ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం ప్రధాన కార్యదర్శి పటాపంచల జమలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ బ్యాంకులలో ఉంది ప్రజల సొమ్ము కాబట్టి వాస్తవాలు బయటకు రావాలనీ, అప్పుడు మాత్రమే పంట రుణాలు ఎవరికి దక్కుతున్నాయో,వడ్డీ వ్యాపారు ల దగ్గర నుంచి ఎవరు అప్పులు తెచ్చి సాగు చేస్తున్నారో ప్రజలకు అర్థమవు తుందని అన్నారు.

# ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన శివ చౌదరి...



**కూకట్‌పల్లి,అక్టోబరు 26 (వార్తాప్రభ) :** తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ టీ జి ఐ డి సి చైర్మన్ మువ్వా విజయబాబుని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గాదె శివ చౌదరి,బచ్చు మల్లిలు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# విస్తృతంగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు

● తెలుగుదేశం పార్టీ సభ్యత్వం రూ, 100 తో రూ,5లక్షల ప్రమాద భీమా : మంత్రి కొలుసు పార్ధసారధి



**నూజివీడు,అక్టోబరు 26 (వార్తాప్రభ) :** నూజివీడు పట్టణంలో ఎమ్, ఆర్, అప్పారావు కాలనీలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి పాల్గొన్నారు. ఈ సదస్సును ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కలిగి ఉండడం అది ప్రతీ ఒక్కరికీ గౌరవము మరియు ఆత్మస్థైర్యం ఒక గుర్తింపు ఉంటుందని అన్నారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కలిగివున్న ప్రతీ కార్యకర్తకు సామాజిక సంక్షేమ పరంగా అనేక ప్రయోజనాలు పొందవచ్చు అన్నారు. అంతే కాక పార్టీ సభ్యత్వంలో సీనియారిటీని బట్టి సామాజిక రిజర్వేషన్ ద్వారా పార్టీలో పదవులు తద్వారా ఎన్నికల్లో ఆయా ప్రాంతాల్లో ఆయా సమాజిక వర్గాలను బట్టి స్థానిక, సాధారణ,సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేయడానికి తద్వారా పదవులు పొంది ప్రజలకు సేవ చేసే అవకాశం ఉంటుందని తెలియజేసారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తకు భీమా సౌకర్యం కూడా వర్తిస్తుందని తెలియజేసారు. దేశంలో అత్యధికంగా సభ్యత్వాలు కలిగిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలియజేసారు. ఇంత పెద్ద పార్టీలో సభ్యత్వం కలిగి ఉండడం గౌరవం మరియు సామాజిక గుర్తింపు అని తెలియజేసారు. తెలుగుదేశం పార్టీలో కుటుంబ సభ్యునిగా చేరడం ద్వారా దేశంలో ఒక గుర్తింపు రావడమే కాకుండా నాయకత్వ లక్షణాలు వచ్చి ఒక గొప్ప నాయకుడిగా ఎదగడానికి తెలుగుదేశం పార్టీ ద్వారానే సాధ్యం అన్నారు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు గారు గొప్ప లక్ష్యంతో ఎన్నో సిద్ధాంతాలు విలువలతో పార్టీ స్థాపించారని మంత్రి అన్నారు. ఆనాడు అన్న పార్టీ స్థాపించి తెలుగు ప్రజల గౌరవం దేశం నలుమూలలా చాటిన గొప్ప నాయకుడు అన్న ఎన్, టి, రామారావు అని తెలియజేసారు అంతే కాకుండా కేంద్రంలో ఒక ఎన్, డి, ఏ, కూటమి ఏర్పాటుకు అన్న తారకరామారావు కృషి మరువలేనిదని అన్నారు. ఆనాడు స్థానిక పార్టీలు స్థానిక ప్రభుత్వాలు కేంద్రంతో పోరాడి తమ హక్కులను తమకు రావాలిసిన నిధులను పొందడానికి కారకులు అన్న ఎన్, టి, ఆర్, అని పేర్కొన్నారు. అంతే కాకుండా బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు తెలుగుదేశం పార్టీ ద్వారానే మొదలైనదని తెలియజేసారు. పేదలకు రూ,2 లకే కిలో బియ్యం అందించిన ఘనత తెలుగుదేశం పార్టీ అని పేర్కొన్నారు. అలాగే గ్రాడ్యుట్ ఎన్నికల్లో డిగ్రీ పట్టా పొందిన ప్రతీ ఒక్కరూ ఓటు నమోదు చేసుకొని ఓటు హక్కును వినియోగించుకొని ఒక గొప్ప విజ్ఞానవంతుణ్ణి అనుభవజ్ఞుడైన ఆలపాటి రాజేంద్రప్రసాద్ ని చట్టసభలోకి పంపి రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. అలాగే నూజివీడు నియోజకవర్గ అభివృద్ధికి పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానని నూజివీడు నగరాన్ని ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దానని అన్నారు రూ, 20 కోట్లతో నియోజకవర్గ ములోని రోడ్లు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసామని అన్నారు. నూజివీడు మామిడికి దేశంలోనే గుర్తింపు ఉన్న మామిడికి ఒక మార్కెట్ యార్డు త్వరలో రూ,200 కోట్లతో అన్ని సదుపాయాలు కలిగిన ఒక మోడల్ మార్కెట్ యార్డును త్వరలో పూర్తి చేస్తామని అన్నారు. మరియు నగరంలో డ్రైనేజీ వ్యవస్థ మరియు రోడ్లు పూర్తి చేసి ఒక మోడల్ నగరంగా తీర్చి దిద్దుతానని అన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఒక మంత్రిగా కాకుండా ఒక పెద్ద పాలేరులా పనిజేస్తానని అన్నారు. అనుభవం కార్యనిర్వహనదక్షుడు దూరదృష్టి కలిగిన గొప్ప నాయకుడు మనకు రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు గారు రావడం ద్వారా రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకెళుతుందని అన్నారు. రాష్ట్ర దేశ అభివృద్ధిలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యం కావాలంటే గుంటూరు, కృష్ణ గ్రాడ్యుట్ ఎన్నికల్లో ప్రతీ ఒక్క గ్రాడ్యుయేట్ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

# టిడిపి సభ్యుడినని గర్వంగా చెప్పుకునే పరిస్థితులు రాష్ట్రంలో నెలకొన్నాయి : మాజీ ఎమ్మెల్యే రావి

● ప్రజా వేదిక టిడిపి కార్యాలయంలో.. టిడిపి సభ్యత్వ నమోదు ప్రారంభించిన రావి..

● లక్ష రూపాయలతో టిడిపి శాశ్వత సభ్యత్వం తీసుకున్న రావి, నిమ్మగడ్డ సత్యసాయి..



**గుడివాడ,అక్టోబరు 26 (వార్తాప్రభ) :** తెలుగుదేశం పార్టీ సభ్యుడినని ప్రతి ఒక్కరూ గర్వంగా చెప్పుకునే పరిస్థితిలు నేడు రాష్ట్రంలో నెలకొన్నాయని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. గుడివాడ నియోజకవర్గ టిడిపి కార్యాలయం (ప్రజా వేదిక)లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పార్టీ నేతలతో కలిసి మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పార్టీ ప్రతినిధులకు చెరో లక్ష రూపాయలు చెల్లించి మాజీ ఎమ్మెల్యే రావి.. టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నిమ్మగడ్డ సత్యసాయి లు టిడిపి శాశ్వత సభ్యత్వాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కార్యాలయంలో జరిగిన సమావేశంలో రావి మరియు పార్టీ నాయకులు మాట్లాడుతూ.. ప్రజలకు దగ్గరయ్యేలా పార్టీ పనిచేస్తుండడంతో.. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకునెందుకు ప్రజలందరూ ఉత్సాహంగా ఉన్నారన్నారు. అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లో అమరావతి అభివృద్ధి.. పోలవరం నిర్మాణం.. రైల్వే జోన్ ఏర్పాటుకు ముందడుగు పడడం.. సూపర్ సిక్స్ పథకాల అమలుతో ప్రజలందరూ టిడిపికి అండగా ఉన్నారని నాయకులు పేర్కొన్నారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము నాయకత్వంలో పార్టీ నాయకత్వమంతా మ-ంమ్మరంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతంగా చేసి.. సభ్యత్వ నమోదులో గుడివాడను జిల్లాలోనే మొదటి స్థానంలో నిలపాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుడివాడ మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాస రావు, సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, డాక్టర్ గొర్జి సత్యనారాయణ, గుడివాడ రూరల్.. నందివాడ మండల టిడిపి అధ్యక్షులు వాసే మురళీ, దానేటి సన్యాసిరావు, గుడివాడ నియోజకవర్గ పరిధిలోని టిడిపి నాయకులు కామేపల్లి తులసిబాబు, షేక్ ఇబ్రహీం, కాకొల్లు బస్మాకరరావు, ఆరేకపూడి రామశాస్త్రిలు, ముల్లపూడి రమేష్ చౌదరి, చాట్రగడ్డ రవి, అడుసుమిల్లి శ్రీనివాస్, అడుసుమిల్లి రామ్మోహన్రావు, కొడాలి రామ రాజు, రామిదేని వేణు బాబు, గుమ్మడి గంగయ్య, చేకూరు జగన్మోహ న్రావు, రెడ్డి షణ్ముఖ, దేవాది నాగేశ్వరరావు, షేక్ సర్కార్ యార్లగడ్డ రవి, షేక్ షౌకత్, పిల్లా సాల్మన్ రాజు, అల్లాడ శ్రీనివాసరావు, యార్లగడ్డ సుధారాణి, కంచర్ల సుధాకర్, మెరుగుమాల బ్రహ్మయ్య, కొడాలి రాజా, సయ్యద్ జబిన్, నేరుసు చింతయ్య, వసంతవాడ దుర్గారావు, మజ్జాడి నాగరాజు, దారపురెడ్డి మణిశ్వర రావు, మెరుగు మోజేశ్ , వడ్డాది నాగరాజు, యార్లగడ్డ రవి, మసిముక్కు వేణు, సమ్మెట బ్రహ్మాజీ, బొం బాయి శ్రీను, మలిరెడ్డి ప్రభాకర రెడ్డి, సొంటి రామకృష్ణ, వసంతవాడ దుర్గారావు, అందుగుల ఏడుపాదం, మిక్కిలినేని రమేష్, గోవాడ శివ, షేక్ మౌలాలి, గుడివాడ టౌన్, రూరల్, నందివాడ, గుడ్లవల్లేరు మండ లాల టిడిపి నాయకులు, అనుబంధ విభాగాల నేతలు పాల్గొన్నారు.

# పట్టణంలోని పలు ప్రాంతాల్లో..మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు ఆకస్మిక తనిఖీలు





**గుడివాడ,అక్టోబరు 26 (వార్తాప్రభ) :** గుడివాడ పురపాలక సంఘ ప్రజారోగ్యశాఖలో శనివారం మున్సిపల్ కమీషనర్ బి. శ్రీనివాసరావు, అసిస్టెంట్ కమీషనర్ పి.శ్రీనివాసరావు ఈ క్రింద పేర్కొన్న ప్రాంతములను తనిఖీచేయుట జరిగినది. నెహ్రూ చౌక్ సెంటర్, రాజేంద్రనగర్,ఏలూరు రోడ్డు, కోతిబొమ్మ సెంటర్, బంటుమిల్లిరోడ్, విజయవాడరోడ్, బైపాస్ రోడ్, ఆర్.టి.సి. బస్టాండ్ రోడ్డు, గౌరీ శంకరపురం, దేవర పేట, సత్యనారాయణపురం, కాకర్లవీధి మరియు గుడ్ మెన్ పేట మొదలగు ఏరియాలలో శానిటేషన్ వెహికల్స్ తో చెత్తచెదారమును తొలగించి సున్నము మరియు బ్లీచింగ్ పౌడర్ చల్లించుట జరిగినది. క్లాప్ వెహికల్స్ పాయింట్ ను సందర్శించడం.. అలాగే 4వ వార్డ్ లోని కతారి సుబ్బయ్య వెజిటబుల్ మార్కెట్ పరిసర ప్రాంతాలను తనిఖీచేయడం జరిగినది. మధ్యాహ్నం 4, 12, 14, 18, 19 ,21 ,27 మరియు 34 వార్డుల నందు జరిగిన గ్యాంగ్ వర్క్ ను సందర్శించి వార్డులో డ్రైన్ క్లీనింగ్ మరియు పిచ్చిమొక్కలు, కాలువపోగులను తొలగించడాన్ని పర్యవేక్షించడం జరిగినది. పట్టణములో అన్ని ప్రధాన రహదారులలో ఉదయం 5-30 నుండి ఉదయం 6-30 వరకు బ్రషింగ్ ఏర్పాటు చేయుట జరుగుచున్నది. ప్రతిరోజు సాయంత్రం 3 వార్డులలో ఫాగింగ్ చేయుట జరుగుచున్నది. పట్టణ ప్రజలు వారి ఇంటి నుంచి వచ్చే చెత్త ను తడి పొడి గా విభజించి మున్సిపల్ వాహనములకు అందించవలసిందిగా గుడివాడ పురపాలక సంఘం కమీషనర్ కోరారు.

# రహదారిని బాగు చేయాలని కోరుతూ రేపు సిపిఎం నేతల పాదయాత్ర



**గుడివాడ,అక్టోబరు 26 (వార్తాప్రభ) :** గుడివాడ -విజయవాడ రహదారిని బాగు చేయాలని కోరుతూ ఈనెల 28వ తారీకు సోమవారం రోజున పాదయాత్రను జయప్రదం చేయవలసిందిగా సిపిఎం నాయకులు విజ్ఞప్తి చేసారు. శనివారం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ.. గుడివాడ నుండి వాయ మానికొండ మీదగా విజయవాడకి వెళ్లే ప్రధాన రహదారి గుంతల మయంగా ఉందన్నారు. ఈ క్రమంలో రద్దీగా విజయవాడకి వెళ్లే వాళ్ళు వేలాది మంది ఆ రోడ్డు మీద రాకపోకలు సాగిస్తున్నారు అన్నారు. ముఖ్యంగా రోడ్డు గుంతలుగా ఉండటం వలన ప్రయాణం చేయడం ఇబ్బందికరంగా ప్రజలకు ఉందన్నారు. ముగ్గురు ఎమ్మెల్యే వల్ల నియోజకవర్గంలో ఉన్నాయి రహదారిని తొందరగా బాగు చేయాల్సిందిగా సిపిఎం పార్టీ విజ్ఞప్తి చేస్తుంది. ఈ కార్యక్రమంలో గుడివాడ మండల కార్యదర్శి ఆర్ సి పి రెడ్డి, సీనియర్ నాయకుడు నీలం మురళీకృష్ణ రెడ్డి, పామర్రు నియోజకవర్గం బాధ్యుడు జి. మా మహేశ్వరరావు, కోటేశ్వరరావు, సురేంద్ర.పి రజిని, మరియు రేపానికొండ తదితరులు పాల్గొన్నారు.

# మైలవరంలో సిమెంట్ రోడ్డు పనులు ఆకస్మిక తనిఖీ

● సిసి రోడ్లు నిర్మాణాలలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి-జె.సునీత






**మైలవరం,అక్టోబరు 26 (వార్తాప్రభ) :** మైలవరం పట్టణంలో కొత్తగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన సిమెంట్ రోడ్లు నిర్మాణ పనులను జాయింట్ కమీషనర్ గ్రామీణాభివృద్ధి శాఖ (కన్వర్జెన్స్) అధికారి జె.సునీత శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు.సిసి రహదారుల నాణ్యత ను పరిశీలించారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 13,326 గ్రామ పంచాయితీలలో 2024 ఆగస్టు 23వ తేదీన గ్రామ సభల ద్వారా ఆమోదం పొందిన సిమెంట్ రోడ్లు నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేయాలని అధికారులకు,గుత్తేదారులకు సూచించారు. సాధ్యమైనంత త్వరగా రహదారుల నిర్మాణం పూర్తి చేయాలని ముఖ్యంగా నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అన్నారు. ప్రస్తుతం నిధుల కొరత లేదని, పూర్తి చేసిన పనులకు సంబంధించి ప్రతి గురువారం పేమెంట్ విడుదల చేయటం జరుగుతుందని సునీత తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీరాజ్ ఇంజనీరు అధికారి సిహెచ్.రమణ, ఉపాధి హామీ పథకం ఏ.పి.డి వి. వెంకటేశ్వరరావు,ఇంజనీర్ కన్సల్టెంట్ ఎస్.వంశీ కృష్ణ, ఉపాధి హామీ పథకం సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నా రు.

# సమాచార హక్కు చట్టం పై రైతులకు అవగాహన సదస్సు

**చంద్రగిరి,అక్టోబరు 26 (వార్తాప్రభ) :** సమాచార హక్కు చట్టం పై రైతులకు అవగాహన కార్యక్రమం చంద్రగిరి మండలం మఠంపల్లి గ్రామం నందు శనివారం వ్యవసాయ శాఖ మండల వ్యవసాయ అధికారి విజయ భాస్కర్ మరియు అన్ని రైతు సేవా కేంద్రాల సిబ్బందితో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి విజయభాస్కర్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం వలన ప్రజలలో పాలదర్శకత మరియు జవాబుదారితనం పెంపొందించబడుతుందన్నారు. ప్రభుత్వం సమర్థవంతంగా పనిచేయుటకు ఈ చట్టం ఉద్దేశించబడినదని తక్కువ వనరులలో ఎక్కువ ఉపయోగం ఈ చట్టం వల్ల కలుగుతుందని ఆయన తెలిపారు. ఈ చట్టం ద్వారా ఎటువంటి సమాచారం అయినా రికార్డులు, పత్రములు, నమూనాలు, వార్తా సమాచారంలు ఎలక్ట్రానిక్ రూపంలో ఉన్న ప్రభుత్వ సంస్థ సమాచారం పబ్లిక్ అథారిటీ పరిధిలో కలదు అని తెలిపారు. కావున రైతులు ఎటువంటి సమాచారం కావాలన్నా నేరుగా సమాచార హక్కు చట్టం ద్వారా సులువుగా పొందవచ్చునని ఆయన రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ ఉద్యానవన సహాయకులు, గ్రామ సెరికల్చర్ సహాయకులు పాల్గొన్నారు.



# మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పారెడ్డిని పరామర్శించిన శేరిసతీష్ రెడ్డి

**కూకట్ పల్లి,అక్టోబరు 26 (వార్తాప్రభ) :** కూకట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి ని మోకాళ్ళ సర్జరీ చేయించుకున్న సందర్భ ంగా వారి ఇంటి వద్దకు వెళ్లి యోగ క్షేమాలు తెలుసుకుని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి



పరామర్శించారు.. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఫణింద్ర రాజేష్ గౌడ్ మొయిజ్ తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో మరో ఉద్దానంగా మారనున్న జగ్గయ్యపేట

**జగ్గయ్యపేట,అక్టోబరు 26 (వార్తాప్రభ) :** జగ్గయ్యపేట ప్రాంతం త్వరలో మరో ఉద్దానంగా మారబోతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోనూ చుట్టుపక్కల అనేక కెమికల్ ప్లాట్లు ఉన్నాయి. కెమికల్ కర్మాగారాల వారు వ్యర్థ రసాయనాలను పారే నీటిలోనూ, భూమిలోను, రహస్యంగా ట్యాంకర్ల ద్వారా నిర్మాణస్య ప్రదేశాలకు తరలించి వదలడం వల్ల ఆ ప్రాంతంలో వాయు కాలుష్యం ఏర్పడి ఆ ప్రాంతాల మీదుగా వెళ్లే ప్రయాణికులకు కళ్ళు తిరగడం వాంతులు అవుతున్నాయి. మరియు రసానాలు భూమిలోకి ఇంకిపోవడం వల్ల భూగర్భ జలాలు కలుషితమైపోతున్నాయి. ఇప్పటికే శాంతినగర్, ఆటోనగర్, విష్ణు ప్రియ నగర్, రావికంపాడు రెవెన్యూ పరిధిలోని షేర్మమ్మద్ పేట, అడ్డరోడ్ లలో బోర్లలో నీళ్లు రసాయనాలతో కలిపి వస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కెమికల్ కర్మాగారాల వాళ్ళు విడుదల చేసే రసాయనాల వల్ల కొన్ని కొన్ని సమయాలలో భరించలేని దుర్వాసన వస్తుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. షేర్ మహమ్మద్ పేట రోడ్ నుండి జగ్గయ్యపేట పట్టణంలోకి వచ్చే రహదారి పై కెమికల్ నీళ్లు పారడం వల్ల ప్రయాణికులకు అసౌకర్యం కలుగుతుందని, పక్కనే స్కూలు ఉండటంవల్ల విద్యార్థులకు ఏమైనా నష్టం కలుగుతుంది అని ప్రయాణికులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నవి చాలవు అన్నట్లు కొంగర మల్లయ్య గట్టు వెనక వందల ఎకరాలలో అనేక రసాయన ఖర్మగారాలు నిర్మాణం ఎటువంటి ప్రజాపాయ సేకరణ లేకుండా జరిగాయి, ఇంకా జరుగుతూనే ఉన్నాయి. దీనివల్ల ఆ ప్రాంతంలో పంట పండే సారవంతమైన భూములు ఎందుకు పనికి రాకుండా పోతాయి.ఇది




ఇలాగే కొనసాగితే వచ్చే ఐదు - పది సంవత్సరాల కాలంలో జగ్గయ్యపేట ప్రాంతంలో సగానికి పైగా కిడ్నీ బాధితులు , డయాలసిస్ పేషెంట్లే ఉంటారని . జగ్గయ్యపేట ప్రాంతాన్ని వదిలి ఇతర ప్రదేశాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్న పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు ఏమి చేస్తున్నారు అనే ప్రశ్న ప్రజలందరిలో మెదులు తుంది. ఇటీవల కాలంలో మండలం లోని ఒక కెమికల్ కర్మాగారం వారు ట్యాంకర్ ద్వారా వ్యర్థ రసాయనాలను వదులుతున్నారని గొడవ చేస్తే. పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వారు మీడియాకు, స్థానికులకు సమాచారం ఇవ్వకుండా తూతూ మంత్రంగా తనిఖీలు చేసి వెళ్లారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు నెలరోజులపాటు షేర్ మహమ్మద్ అడ్డరోడ్డు పరిసర ప్రాంతాల్లో నివాసం ఉండి అక్కడి బోర్లలో నీటిని అవసరాలకు వాడుకొని. పరిసర ప్రాంతాల వాయువులను పీల్చి కెమికల్ ప్లాంట్ల వల్ల ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగవని నిరూపించాలని. లేకపోతే నిబంధనలు తుంగలో తొక్కుతున్న కెమికల్ ప్లాంట్లు మూసివేసేలా ఆదేశాలు ఇవ్వాలని, జగ్గయ్యపేట పట్టణ ప్రాంతాల్లో వాయు కాలుష్యాన్ని తెలిపే రీడింగ్ మీటర్లు ఏర్పాటు చేయాలని. ఇకపై కర్మాగారాల తనిఖీకి వచ్చేటప్పుడు మీడియా, స్థానికులకు వారికి సమాచారం ఇవ్వాలని జగ్గయ్యపేట ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# అవనిగడ్డ ప్రథమ స్థానంలో నిలవాలి



**అవనిగడ్డ,అక్టోబరు 26 (వార్తాప్రభ) :** టీడీపీ సభ్యత్వ నమోదులో అవనిగడ్డ నియోజకవర్గం రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలపాలని టీడీపీ అవనిగడ్డ నియోజకవర్గ అబ్జర్వర్ కనపర్తి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. శనివారం అవనిగడ్డ టీడీపీ కార్యాలయంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ సభ్యత్వ నమోదు పండుగ వాతావరణంలో జరుగుతోంద న్నారు. టీడీపీ సభ్యత్వ నమోదుకు విశేష స్పందన లభిస్తోంద న్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


మహారాజశ్రీ విజయవాడ
2వ అదనపు సివిల్ జడ్జి
(సీనియర్ డివిజన్) గారి కోర్టులో
E.P. No. 153/2022
In
O.S. No. 456/2018
Between :-
Padamata Koti Siva Rama Krishna
... పిటీషనర్/DHR
And
Pattapu Anil Kumar
... రెస్పాండెంట్/JDR

పై దావాలో రెస్పాండెంట్/JDR అయిన మీరు శ్రీ కోర్టు వారు పంపిన నోటీసులను తీసుకొనక అబద్ధపు సంగతులతో త్రిప్పి పంపుచున్నందున, మీరు పై కోర్టు వారి ఎదుట హాజరు అగుటకు గాను ది. 29-10-2024వ తేదీకి వాయిదా అయి యున్నది. కావున ది. 29-10-2024వ తేదీన ఉదయం గం. 10-30 ని.లకు స్వయంగా గానీ, న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనిచో మీ వరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

వాయిదా తేది : 29-10-2024
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)
చిట్టిబాబు కుంటం
ఐత్తుల వెంకట కృష్ణ
న్యాయవాదులు
విజయవాడ. సెల్ : 9703911771.
26-10-2024



మహారాజశ్రీ విజయవాడ
2వ అదనపు సివిల్ జడ్జి
(సీనియర్ డివిజన్) గారి కోర్టులో
E.P. No. 152/2022
In
O.S. No. 498/2018
Between :-
Kadambala Rupa ... పిటీషనర్/DHR
And
Pattapu Anil Kumar
... రెస్పాండెంట్/JDR

పై దావాలో రెస్పాండెంట్/JDR అయిన మీరు శ్రీ కోర్టు వారు పంపిన నోటీసులను తీసుకొనక అబద్ధపు సంగతులతో త్రిప్పి పంపుచున్నందున, మీరు పై కోర్టు వారి ఎదుట హాజరు అగుటకు గాను ది. 29-10-2024వ తేదీకి వాయిదా అయి యున్నది. కావున ది. 29-10-2024వ తేదీన ఉదయం గం. 10-30 ని.లకు స్వయంగా గానీ, న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనిచో మీ వరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

వాయిదా తేది : 29-10-2024
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)
చిట్టిబాబు కుంటం
ఐత్తుల వెంకట కృష్ణ
న్యాయవాదులు
విజయవాడ. సెల్ : 9703911771.
26-10-2024


Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188